జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | అదివారం 16 నవంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 251 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , కార్తిక మాసము , దక్షిణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:17 AM , సూర్యాస్తమయం : 05:51 PM. దిన ఆనందాది యోగము : ఉత్పాత యోగము , ఫలితము: కష్టములు కలుగును, ధననష్టము కలుగును

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## 19న పీఎం కిసాన్ నిధుల విడుదల

న్యూఢిల్లీ, నవంబర్15(ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్) పథకం కింద 21వ విడత నిధులను ఈ నెల 19న

మిగతా1 2లో..

## మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ..

లొంగిపోయిన కీలక నేత ఆజాద్

హైదరాబాద్,నవంబర్15(ప్రజాజ్యోతి): మావోయిస్టు పార్టీకి తెలంగాణలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ కీలక నేత,

మిగతా 2లో..



## రాహుల్ గాంధీని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి బృందం

హైదరాబాద్,నవంబర్15(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన వేళ సీఎం రేవంత్ రెడ్డి సహా ఆ పార్టీ కీలక నేతలు దిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానాన్ని కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని కలిసి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం గురించి వివరించారు. ఇంతటి ఘనవిజయానికి కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరినీ రాహుల్ అభినందించారు.మరోవైపు ముఖ్యమంత్రి బృందంతో పాటు వెళ్లిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్

మిగతా 12లో..

## సీఎం రేవంత్ రెడ్డితో విన్ గ్రూప్ ఆసియా సీఈవో భేటీ

తెలంగాణలో పరిశ్రమ ఏర్పాటుకు విన్ గ్రూప్ ఆసక్తి


హైదరాబాద్,నవంబర్15(ప్రజాజ్యోతి): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో విన్ గ్రూప్ ఆసియా సీఈవో సమావేశమయ్యారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉండగా, దేశ రాజధానిలో ముఖ్యమంత్రితో సీఈవో భేటీ అయ్యారు. తెలంగాణలో పరిశ్రమ ఏర్పాటు చేయడానికి విన్ గ్రూప్

మిగతా 12లో..

## తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్

పోలీసులకు ఫిర్యాదు చేసిన రిజిస్ట్రార్

సీపీ సజ్జనార్ ఫేస్‌బుక్ ఖాతా హ్యాక్



హైదరాబాద్,నవంబర్15(ప్రజాజ్యోతి): తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్‌ను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేశారు. ఆర్డర్ కాపీలు డౌన్‌లోడ్ చేస్తుండగా ఆన్‌లైన్ బెట్టింగ్ సైట్ తెరచుకుంది. వెబ్ సైట్ హ్యాకింగ్‌పై హైకోర్టు రిజిస్ట్రార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పీడీఎఫ్ ఫైల్స్‌కు బదులుగా బీడీజీ స్లాట్ బెట్టింగ్

మిగతా 12లో..



## ఫరీదాబాద్‌లో అర్ధరాత్రి పేలుడు

పేలుడు పదార్థాలు పరిశీలిస్తుండగా ప్రమాదం

మొత్తం 9మంది మృత్యువాత

శ్రీనగర్,నవంబర్15(ప్రజాజ్యోతి): జమ్మూకశ్మీర్ ఫరీదాబాద్‌లో శుక్రవారం అర్ధరాత్రి భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో మొత్తం తొమ్మందుగురు మృతి చెందగా 27 మందికి తీవ్రగాయాలయ్యాయి. పేలుడు దాటికి పోలీస్ స్టేషన్‌లో పలు వాహనాలు ధ్వంసమ్యాయి. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఫరీదాబాద్‌లో ఇటీవల స్వాధీనం చేసుకున్న అమ్మోనియం నైట్రేట్ నిల్వల శాంపిల్స్‌ను పరిశీలిస్తుండగా పేలుడు జరిగినట్లు తెలుస్తోంది. ఢిల్లీ ఉగ్రదాడిపై

మిగతా 2లో..

## నౌగామ్ పోలీస్ స్టేషన్ పేలుడు ఉగ్రకుట్ర కాదు

- అనుకోకుండా జరిగిన ప్రమాదమే
- జమ్మూ కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభావత్ వెల్లడి
- ప్రమాదంపై ఊహాగానాలు వద్దు: కేంద్ర హెూంశాఖ

శ్రీనగర్, నవంబర్15(ప్రజాజ్యోతి): శ్రీనగర్‌లోని నౌగామ్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన భారీ పేలుడు ఉగ్రవాదుల దాడి కాదని.. ఇది పూర్తిగా ప్రమాదవశాత్తూ జరిగిందని జమ్మూ కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభావత్ స్పష్టం చేశారు. ఫోరెన్సిక్ పరీక్షల కోసం పేలుడు పదార్థాల నుంచి నమూనాలు తీస్తుండగా ఈ విస్ఫోటనం సంభవించిందని.. ఈ ఘటనలో తొమ్మిది మంది మరణించగా, 29 మంది గాయపడ్డారని తెలిపారు. మరోవైపు పీపుల్స్-యాంటీ ఫాసిస్ట్ ఫోర్స్ అనే ఉగ్రవాద సంస్థ ఈ దాడికి తామే బాధ్యులమని ప్రకటించింది. కానీ డీజీపీ మాత్రం ఇది

మిగతా 2లో..

## బీహార్ నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి

బీహారీలు మత విషాన్ని తిరస్కరించారు

అభివృద్ధి ఎజెండాను ఆమోదించారు

కుల రాజకీయాలను తిరస్కరించింది



## సూరత్ బహిరంగ సభలో ప్రధాని మోదీ

నర్మదా, నవంబర్15(ప్రజాజ్యోతి): వేల సంవత్సరాలుగా భారతదేశ చైతన్యంలో గిరిజనులు అంతర్భాగంగా ఉన్నారని స్వాతంత్ర్య ఉద్యమంలో ఆదివాసీలు అందించిన సహకారాన్ని దేశం మరచిపోదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆరు దశాబ్దాలుగా కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనవర్గాల్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. గిరిజనుల ఆరాధ్యదైవం బిర్సాముండా పుట్టినరోజు సందర్భంగా గుజరాత్‌లోని నర్మదాలో జన్‌జాతీయ గౌరవ్‌దివస్ వేడుకల్లో ప్రధాని పాల్గొన్నారు. ఈ మేరకు మాట్లాడారు. 'గతంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనులను వదిలేశారు. ఆ కారణంగా విద్య, పోషకాహార లోపం కొనసాగి, ఆ ప్రాంతాలు దురదృష్టానికి గుర్తింపుగా మారాయి. ఆదివాసీ ప్రాంతంలో సికిల్‌సెల్ వ్యాధి ప్రమాదకరంగా మారింది. దీన్ని ఎదుర్కొనేందుకు గిరిజనప్రాంతాల్లో డిస్పెన్సరీలు, మెడికల్ సెంటర్లు, ఆస్పత్రుల సంఖ్యను పెంచాం. దేశంలో 6కోట్ల మంది ఆదివాసీలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాం. కొత్త జాతీయ విద్యావిధానం కింద స్థానిక భాషల్లో చదువుకునే సౌకర్యం కల్పించాం. గిరిజన సమాజానికి చెందిన పిల్లలు కేవలం భాష కారణంగా పేదవారిగా మారేవారు. ఇప్పుడు స్థానిక భాషల్లో చదువుకుని

మిగతా 12లో..

## ఎస్ఐఆర్ పేరుతో ఓట్లు తొలగింపు

కాంగ్రెస్ సంచలన ఆరోపణలు



## బిహార్ ఎన్నికల్లో రిగ్గింగ్

పాట్నా, నవంబర్15(ప్రజాజ్యోతి): బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ ఘన విజయం సాధించిన వేళ కేరళ కాంగ్రెస్ సంచలన వ్యాఖ్యలు చేసింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 128 నియోజకవర్గాల్లో రిగ్గింగ్ జరిగిందని ఆరోపించింది. ఎన్‌డీఏ గెలిచిన 202 అసెంబ్లీ నియోజకవర్గాల్లో, 128 స్థానాల్లో విజయం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) చేపట్టిన సమయంలో తొలగించిన ఓట్లు తర్వాత వచ్చిందని విమర్శించింది. ఓట్ల

మిగతా 2లో..

## విజయం తలకెక్కి రెచ్చిపోతున్నారు

- బీఆర్ఎస్ కార్యకర్తపై కాంగ్రెస్ గూండాల దాడి
- మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం



హైదరాబాద్,నవంబర్15(ప్రజాజ్యోతి): విజయం తలకెక్కి విచ్చలవిడిగా కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోతున్నారు. గెలిచి ఒక రోజు కూడా కాకముందే ప్రత్యర్థి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి

మిగతా 12లో..

## అనుమతి ఉన్న బెట్టింగ్ యాప్ అని ప్రచారం చేశాను

- సినీ నటుడు రానా దగ్గుబాటి వెల్లడి
- బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం కేసులో సిట్ విచారణ
- సీఐడీ విచారణ హాజరైన రానా, యాంకర్ విష్ణుప్రియ..

హైదరాబాద్, నవంబర్15(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లోని సీఐడీ కార్యాలయంలో సినీ నటుడు రానా దగ్గుబాటి సిట్

మిగతా 12లో..

## బీఆర్ఎస్ ఓటమికి హరీష్ రావు కుట్రలు

హరీష్ రావు పార్టీకి మోసం చేస్తున్నాడు

మరో బాంబు పేల్చిన కల్వకుంట్ల కవిత



హైదరాబాద్,నవంబర్15(ప్రజాజ్యోతి): ఇటీవల జూబ్లిహిల్స్ బై పోల్స్ లో బీఆర్ ఓటమి చెందిన విషయం తెలిసిందే.ఈ క్రమంలో దీనిపై కల్వకుంట్ల కవిత మరోసారి రియాక్ట్ అయ్యారు. ఇప్పటికే ఈ ఎన్నికలపై కర్మ ఎవరిని వదలొదు అంటూ.. తన సోషల్ మీడియా అకౌంట్ లో కవిత ట్వీట్ పెట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా.. మరోసారి కల్వకుంట్ల కవిత మెదక్ పర్యటనలో బీఆర్ఎస్ ఓటమికి మాజీ మంత్రి హరీష్ రావు కుట్రలు చేశారని సంచలన వ్యాఖ్యలుచేశారు. జూబ్లిహిల్స్ బై పోల్స్ వేళ.. కొంత మంది ఇండిపెండెంట్ లు

మిగతా 2లో..

## 'ఏరో ఇంజిన్ రాజధాని'గా దిశగా అడుగులు

హైదరాబాద్,నవంబర్15(ప్రజాజ్యోతి): గచ్చిబౌలి ఐఎస్బీ లో సమ్మిట్‌ను కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్, ఐఎస్‌బీ, ముంజాల్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ కలిసి నిర్వహించిన 'ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ సమ్మిట్‌కు తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలలో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న వేగవంతమైన మార్పులను తెలంగాణ తనకు అనుకూలంగా మార్చుకునే దిశగా పనిచేస్తుందన్నారు. ప్రపంచంలో గ్లోబల్ సప్లై చెయిన్

మిగతా 2లో..

### 2030 నాటికి రాష్ట్రాన్ని ఆదిశగా తీర్చిదిద్దుతాం

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




## పొరులకు బలమైన ఈసీ అవసరం

బీహార్ ఎన్నికలపై స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు

చెన్నై, నవంబర్15(ప్రజాజ్యోతి): బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపాయి. ముఖ్యంగా 202 సీట్లతో ఎన్డీఏ ఘన విజయాన్ని దక్కించుకోగా.. మహాగఠ్‌బంధన్ ఘోర పరాభవం పాలైంది. ఈ

మిగతా 12లో..

# సంపాదకీయం

## రాహుల్ రాజకీయ అపరిపక్వత

బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పులో విపక్షం పట్ల విముఖత ప్రతిబింబించింది. అధికార కూటమికి 202 సీట్లు లభించడం అన్నది లాలూ కుటుంబంతో పాటు, రాహుల్ తీరుపై అంటే కాంగ్రెస్‌పై ఉన్న వ్యతిరేకత స్పష్టంగా ప్రతిబింబించింది. ప్రతిపక్ష కూటమి మహాగట్‌బంధన్‌కు కేవలం 35 సీట్లు మాత్రమే లభించం ఇందుకు ఉదాహరణగా చూడాలి. ఈ ప్రజాతీర్పును ప్రజలంతా అంగీకరించినా, రాహుల్ మాత్రం అంగీకరించడం లేదు. ఓట్ చోరీ మాయలో పడ్డ ఆయన మొత్తం ఎన్నికల తీరునే తప్పు పట్టారు. ప్రక్రియ మొత్తం తప్పుగా సాగిందన్నారు. బిహార్ ఎన్నికల వార్తలు, ఎన్నికల పరిణామాల విశ్లేషణలు, కథనాలు నివేదించడంలో మీడియా ఎప్పటికప్పుడు వివరిస్తున్నా రాహుల్ మాత్రం మాయలో న ఉంచి బయటపడడం లేదు. కులాభిమానాల ప్రాతిపదికన ప్రజలు ఓటు వేస్తారనడానికి లేదు. నితీశ్ కుమార్‌కు నష్టదాయకమయ్యేలా ప్రభుత్వ వ్యతిరేకత కనిపించలేదు. జన్ సురాజ్ నాయకుడు ప్రశాంత్ కిశోర్ ప్రయత్నాలు కూడా ఫలించలేదు. అయితే ఓటర్లు ఆయన్ను కొత్తగా రంగంలోకి వచ్చిన నాయకుడు గా మాత్రమే పరిగణించారు. రాహుల్‌గాంధీ ఎంతకూ ఓట్ చోరీ, నిరుద్యోగిత అంశాలకే పరిమితమయ్యారు. అంతే తప్ప సమస్యలు లేదా ప్రజల విషయాలను ప్రస్తావించడంలో కరాహుల్ విఫలం అయ్యారు. ఇరవై సంవత్సరాల నితీశ్ కుమార్ ప్రభుత్వ పాలనను కూడా గుర్తు చేసుకున్నారు. అయితే అనేక రంగాలలో నితీశ్ పాలనా తీరును కూడా ప్రజలు గుర్తు చేసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికలలో బిహారీలు ఓటు వేసిన తీరుతెన్నులకు ఎవరూ సహేతుకమైన వివరణ ఇవ్వలేకపోతున్నారు. బిహార్ ప్రజలను ఒక ప్రత్యామ్నాయ దార్శనికతతో ఉత్తేజితులను చేయడంలోను, మార్పునకై ఒక ప్రగాఢ ఆకాంక్షను వారి మనసుల్లో నెలకొల్పడంలోనూ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు విఫలమయ్యాయి. ఓటర్లను పోలింగ్ బూత్‌కు తీసుకువచ్చేలా కార్యకర్తలను పురిగొల్పకపోతే ప్రయోజనమేముంది. బిహార్‌లో భారతీయ జనతాపార్టీకి, జనతాదళ్ (యునైటెడ్) పార్టీకి అటువంటి సంస్థాగత దన్ను ఉన్నదని అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు తిరుగులేని రీతిలో రుజువు చేశాయి. ఎన్నికలు సమీపించిన తరుణంలో బిహార్‌లో మాత్రమే ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని చేపట్టింది. ఇకపోతే హామీలు కూడా బాగా పనిచేశాయి. రూ.10వేల నగదు బదిలీ ఓటర్లకు లంచంగా ఇవ్వడమే, సందేహం లేదు. అధికార కూటమి అనేక హామీలు ఇచ్చింది. కొత్త ప్రభుత్వం ఆ వాగ్దానాలు అన్నిటినీ నెరవేరుస్తుందా? చూడాలి. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి మహిళలు, అత్యంత వెనుకబడిన వర్గాల ఓట్లు పెద్ద ఎత్తున పడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా చూస్తే ఈ ఎన్నికల్లో పురుషులతో (62.8) పోలిస్తే ఓటేసిన మహిళల శాతం (71.6) దాదాపు 9 శాతం ఎక్కువ. ఏవీటిలో ఎక్కువ శాతం ఎన్డీయే కూటమి అభ్యర్థులకే పడ్డాయి. ముఖ్యంగా.. ఎన్నికలకు ముందు ఆగస్టు 29న నితీశ్ సర్కారు ప్రకటించిన 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన'ను గేమ్ చేంజర్‌గా చెప్పొచ్చు. ఆ పథకం కింద.. ప్రతి కుటుంబంలో ఒక మహిళకు వ్యాపారం చేసుకోవడానికి సీడ్‌మనీ కింద రూ.10 వేలు చొప్పున పంపిణీ చేశారు. 1.4 కోట్ల మంది బిహారీ మహిళలకు ఈ సొమ్ము సరిగ్గా ఎన్నికలకు ముందు అందింది. అలాగే.. బాలికలకు ఉచిత విద్య, సైకిళ్లు, యూనిఫారాల వంటి పథకాలు, వితంతు పింఛన్ల పెంపు వంటి పథకాలతో మహిళల ఓట్లు పెద్ద ఎత్తున ఎన్డీయేకిపడ్డాయి. ముస్లింలు, యాదవుల(ఎంవై) ఓట్లపై కాంగ్రెస్, ఆర్జేడీ కూటమి గట్టిగా నమ్మకం పెట్టుకుంటే.. వారికి దీటుగా ఎన్డీయే కూటమి మహిళలు–ఈబీసీలు మంత్రాన్ని పఠించింది. బీజేపీ ఒకవైపు సంప్రదాయ అగ్రకులాలవారి ఓట్లపై దృష్టి సారించగా.. జేడీయూ కుర్మీలు, ఈబీసీల ఓట్లపై దృష్టి సారించిందిమరోవైపు.. కూటమిలోని లోక్‌జనశక్తి, రాష్ట్రీయ లోక్ మోర్చా, హిందుస్థానీ అవామ్ మోర్చా పార్టీలు దళితులు, వెనుకబడిన వర్గాల ఓట్లను రాబట్టడంలో కీలకపాత్ర పోషించాయి. సీమాంచల్ ప్రాంతంలో ముస్లింల ఓట్లు అత్యధికంగా మజ్లిస్ పార్టీకే పడ్డాయి. ముస్లిం ఓట్లలో చీలిక.. మహాగట్‌బంధన్ కు బలమైన పట్టున్న ప్రాంతాల్లో కూడా ఓటమికి కారణమైంది. ఆర్జేడీకి కోర్ ఓట్ బ్యాంకు అయిన యాదవుల ఓట్లు సైతం ఈసారి చీలి.. కొందరు ఎన్డీయేవైపు మొగ్గుచూపినట్టు సమాచారం. తొలగని జంగిల్‌రాజ్ భయం: బిహార్ ఓటర్లలో చాలామందికి.. ఒకప్పటి జంగిల్ రాజ్ భయం ఇంకా తొలగిపోలేదు. బిహారీలనగానే ఇతరప్రాంతాల్లో ఒకప్పుడు చిన్నచూపు చూసే పరిస్థితి ఉండేదని.. నితీశ్ పాలనతో ఆ మరక పోయి, బిహార్‌ను గౌరవంగా చూస్తున్నారనే భావన చాలా మంది బిహారీల్లో ఉంది. ఎప్పటిలాగానే ఈసారి కూడా బిహార్‌లో మోదీ మ్యాజిక్ కొనసాగింది. ఆయన సభలు, సంక్షేమ పథకాలు.. తటస్థంగా ఉన్న ఓటర్లను ఎన్డీయే వైపు సంఘటితం చేయడంలో కీలకపాత్ర పోషించాయి. బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన 13 బహిరంగ సభల్లో పాల్గొన్నారు. పట్నాలో భారీ రోడ్‌షో నిర్వహించారు. చొరబాటుదారులకు ఆర్జేడీ–కారగ్రెస్ మద్దతు ఉందని.. ఆ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ప్రజాధనాన్ని దోచుకుతిన్నాయని, ఆటవిక పాలన కొనసాగించాయని పదేపదే గుర్తుచేశారు. రాష్ట్రంలోని పెద్దలందరూ ఆర్జేడీ పాలనలో సాగిన అరాచకాల గురించి ఈ తరం యువతకు తెలపాలని పిలుపునిచ్చారు. దీనిపై విస్తృతంగా జరిగిన చర్చ ఓటర్లపై బాగా ప్రభావం చూపింది. ఇవన్నీ విశ్లేషించని రాహుల్ తనదైన ర ఈతిలో విమర్శలు చేయడం ఆయన రాజకీయ అపరిపక్వతను సూచించింది.

# 'ఏరో ఇంజిన్ రాజధాని'గా దిశగా అడుగులు

మొదటిపేజీ తరువాయి..

ఒత్తిడికి గురవుతున్న సందర్భంలో నమ్మకమైన తయారీ కేంద్రాల కోసం ప్రపంచం భారత్ వైపు చూస్తోందని, ఇది తెలంగాణకు పెద్ద అవకాశమని అన్నారు. గతేడాది దేశ రక్షణ ఉత్పత్తుల విలువ రూ.1.5 లక్షల కోట్లను దాటడం, రక్షణ ఎగుమతులు 12 శాతం వృద్ధి నమోదు చేయడం దేశ శక్తిని సూచిస్తోందని వివరించారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంలో ఏరోస్పేస్, డిఫెన్స్ రంగం కీలక భాగం కానుందని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో 25కి పైగా అంతర్జాతీయ, జాతీయ ఏరోస్పేస్ డిఫెన్స్ కంపెనీలు, 1,500కి పైగా ఎంఎస్ఎంఈలు తెలంగాణ బ్రాండ్‌ను ప్రపంచానికి తీసుకెళు తున్నాయని తెలిపారు. రాష్ట్ర ఏరోస్పేస్ ఎగుమతుల విలువ 2023%–%24లో రూ.15,900 కోట్లుగా ఉండగా, 2024%–%25లో తొలి తొమ్మిది నెలల్లోనే రూ.30,742 కోట్లకు పెరగడం ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల విజయాన్ని చూపిస్తోందని మంత్రి చెప్పారు. ఆదిభట్లలో టాటా, సాఫ్రాన్ రూ.425 కోట్ల విలువైన యంత్రాంగం ఇటీవల ప్రారంభమైందని, త్వరలోనే జేఎస్‌డబ్ల్యూ డిఫెన్స్ రూ.800 కోట్లతో యూఏవీ తయారీ కేంద్రం, ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ రూ.500 కోట్లతో డిఫెన్స్ ఫెసిలిటీ కూడా ప్రారంభంకానున్నాయని వెల్లడించారు. ఇంకా పలువురు దిగ్గజ సంస్థలు తెలంగాణలో పెట్టుబడులపై ఆసక్తి చూపుతున్నాయని మంత్రి తెలిపారు.

# ఫరీదాబాద్‌లో అర్ధరాత్రి పేలుడు

మొదటిపేజీ తరువాయి..

దేశవ్యాప్తంగా జరుగుతున్న దర్యాప్తులో నౌగామ్ పోలీసులు అనుమానిత ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో ఫరీదాబాద్‌లోని ఓ ఇంట్లో ఇటీవల సోదాలు నిర్వహించిన పోలీసులు.. 360 కిలోల పేలుడు పదార్థాలను గుర్తించారు. అలాగే పలు ఆయుధాలు కూడా బయటపడడంతో అన్నింటినీ స్వాధీనం చేసుకుని, నౌగామ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే శుక్రవారం అర్ధరాత్రి పేలుడు పదార్థాల నుంచి నమూనాలను సేకరిస్తుండగా.. ప్రమాదవశాత్తు పేలుడు సంభవించింది. పేలుడు దాటికి మృతదేహాల విడిభాగాలు. సుమారు 300 మీటర్ల దూరం వరకూ ఎగిరి పడ్డాయి. చనిపోయిన వారి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు చెబుతున్నారు. ఈ ఘటనలో మొత్తం 24 మంది పోలీసులు, ముగ్గురు స్థానికులు గాయపడినట్లు తెలిపారు. వారంతా ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్లు ఉన్నతాధికారులు చెబుతున్నారు.



## నౌగామ్ పోలీస్ స్టేషన్ పేలుడు ఉగ్రకుట్ర కాదు

మొదటిపేజీ తరువాయి..

అబద్ధం అని వెల్లడించారు. జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్ శివార్లలో ఉన్న నౌగామ్ పోలీస్ స్టేషన్ వద్ద శుక్రవారం రాత్రి జరిగిన భారీ పేలుడుతీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘోర దుర్ఘటనలో ఇప్పటి వరకు తొమ్మిది మంది మరణించగా.. 29 మంది గాయపడ్డారు. భారీ పేలుడు కారణంగా ఈ ఘటన వెనుక ఉగ్ర కుట్ర ఉండవచ్చు అనే ఊహాగానాలు వ్యాపించాయి. అయితే ఈ ఊహాగానాలను జమ్మూ కాశ్మీర్ డీజీపీ (డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్) నలిన్ ప్రభావత్ పూర్తిగా తోసిపుచ్చారు. డీజీపీ నలిన్ ప్రభావత్ మీడియాతో మాట్లాడుతూ.. "ఈ పేలుడు ఉగ్రవాదులు చేసిన దాడి కాదు. ఇది పూర్తిగా ప్రమాదవశాత్తూ జరిగింది" అని స్పష్టం చేశారు. పేలుడుకు సంబంధించిన పరిస్థితులను, దర్యాప్తు వివరాలను ఆయన మీడియాకు వివరించారు. నౌగామ్ పోలీస్ స్టేషన్‌లోని అధికారులు ఇటీవల హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఛేదించిన ఉగ్ర మాడ్యూల్‌కు సంబంధించిన కీలకమైన పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. పెద్ద మొత్తంలో ఉన్న ఈ పేలుడు పదార్థాల నుంచి ఫోరెన్సిక్ పరీక్షల కోసం శాంపిల్స్ (నమూనాలు) తీస్తున్న సమయంలోనే ఊహించని విధంగా భారీ విస్ఫోటనం జరిగింది. ఈ ప్రమాదంలో పోలీస్ స్టేషన్ భవనం దెబ్బతినడమే కాకుండా అక్కడే విధులు నిర్వర్తిస్తున్న పోలీసులు, ఫోరెన్సిక్ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద తీవ్రత ఎంత ఎక్కువగా ఉందంటే.. చుట్టుపక్కల ప్రాంతాల్లో కూడా ప్రకంపనలు అనుభవించినట్లు స్థానికులు తెలిపారు. అంతేకాకుండా పేలుడు ధాటికి శిథిలాలు, శరీర భాగాలు వందల మీటర్ల దూరం వరకు ఎగిరి పడ్డాయి. నౌగామ్ ఘటన ప్రమాదమే అని అధికారులు భావిస్తుండగా.. పీపుల్స్–యాంటీ ఫాసిస్ట్ ఫోర్స్ అనే ఉగ్రవాద సంస్థ ఈ దాడికి తామే బాధ్యులమని ప్రకటించింది. ఈ పీఏఎఫ్‌ఎఫ్ సంస్థ.. పాకిస్థాన్ ఆధారిత ఉగ్ర సంస్థ జైష్–ఎ–మహ్మద్‌కు అనుబంధంగా పని చేస్తుందని భద్రతా సంస్థలు గుర్తించాయి. అయితే డీజీపీ నలిన్ ప్రభావత్ ఈ ఉగ్ర సంస్థ చేసిన ప్రకటనను ఖండించారు. వారు కేవలం గందరగోళం సృష్టించడానికి, భయాందోళనలు రేకెత్తించడానికి మాత్రమే ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. తమ దర్యాప్తులో స్పష్టంగా ఇది సాంకేతిక కారణాల వల్ల జరిగిన ప్రమాదంగా తేలిందని ఆయన బలంగా చెప్పారు. ప్రస్తుతం గాయపడిన వారికి చికిత్స అందిస్తున్నారు. ఉగ్ర కుట్ర కోణంలోనూ దర్యాప్తు చేసినప్పటికీ.. ఈ పేలుడు ప్రమాద వశాత్తే జరిగినట్లు తేలిందని వెల్లడించారు. పేలుడుపై కేంద్ర హోం మంత్రిత్వశాఖ శనివారం స్పందించింది. ఈ పేలుడు ధాటికి 9మంది మరణించగా, 32మంది తీవ్రంగా గాయపడ్డారని తెలిపింది. ఈ ఘటనలో ఉగ్రకోణం ఉందనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఎంహెచ్‌ఏ వివరణ ఇచ్చింది. ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందని, దీనిపై ఊహాగానాలు అనవసరమని కేంద్ర హోం మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీ ప్రశాంత్ లోఖండే స్పష్టం చేశారు. హరియాణాలోని టెర్రర్ మాడ్యూల్‌పై దర్యాప్తు చేస్తున్న సమయంలో భారీ స్థాయిలో పేలుడు పదార్థాలు, రసాయనాల నిల్వలను స్వాధీనం చేసుకున్నాం. వాటిని శ్రీనగర్ శివార్లలో ఉన్న నౌగామ్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలోని బహిరంగ ప్రదేశంలో భద్రంగా ఉంచాం. తరువాత వాటిని ప్రామాణిక, నిర్దేశిత విధానంలో ఫోరెన్సిక్, రసాయన పరీక్షకు పంపాం. భారీ స్థాయిలో పేలుడు పదార్థాలు ఉండడం వల్ల గత రెండు రోజులుగా ఈ ప్రక్రియ నిరంతరంగా జరుగుతూనే ఉంది. అయితే ఆ పేలుడు పదార్థాలు చాలా సున్నితమైనవి కావడం

## మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ..

మొదటిపేజీ తరువాయి..

భద్రాద్రి కొత్తగూడెం ఏరియా కమిటీ కార్యదర్శి ఆజాద్ అలియాస్ సాంబయ్య పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఆయనతో పాటు మరికొంతమంది కేడర్ కూడా జనజీవన స్రవంతిలో కలిసినట్లు సమాచారం. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మావోయిస్టులకు ఓ పిలుపునిచ్చారు. చర్చలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, పౌర సమాజంలో కలిసిపోవాలని ఆయన కోరారు. ఈ నేపథ్యంలోనే ఆజాద్ లొంగుబాటు నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ విషయాన్ని పోలీసులు ఇంకా అధికారికంగా ధ్రువీకరించలేదు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం మొద్దులగూడెం గ్రామానికి చెందిన సాంబయ్య, 1995లో అజ్ఞాతంలోకి వెళ్లారు. గతంలో రాష్ట్ర కమిటీ సభ్యుడిగా కూడా పనిచేశారు. ఆయన తలపై ప్రభుత్వం రూ. 20 లక్షల రివార్డును ప్రకటించింది. ఆజాద్ లొంగుబాటుకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడయ్యే అవకాశం ఉంది.

## 19న పీఎం కిసాన్ నిధుల విడుదల

మొదటిపేజీ తరువాయి..

విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ప్రధాని నరేంద్ర మోదీ ఈ నిధులను రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా బదిలీ చేస్తారని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఓ ప్రకటనలో తెలిపారు. అన్నదాతలకు పెట్టుబడి సాయం అందించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 2019 ఫిబ్రవరి 24న పీఎం–కిసాన్ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి ఏటా మూడు విడతల్లో రూ.6,000 ఆర్థిక సాయం అందుతోంది. ఇప్పటివరకు 20 విడతల్లో దేశవ్యాప్తంగా 11 కోట్లకు పైగా రైతు కుటుంబాలకు రూ.3.70 లక్షల కోట్లకు పైగా నిధులను పంపిణీ చేసినట్లు కేంద్రం వెల్లడించింది. ఈ పథకం ప్రయోజనాలు పొందాలంటే రైతుల భూమి వివరాలు తప్పనిసరిగా పీఎం–కిసాన్ పోర్టల్‌లో నమోదై ఉండాలి.

## బీఆర్ఎస్ ఓటమికి హరీష్ రావు కుట్రలు

మొదటిపేజీ తరువాయి..

తన దగ్గరకు వచ్చి ఎవరికి మద్దతు ఇవ్వాలో అడిగారన్నారు. దీనికి తాను.. మీ ఇష్టమని వారికే వదిలేశానని చెప్పారు. అదే విధంగా.. వారంతా మరల హరీష్ రావును కలిసినా అదే మాట చెప్పారని తనకు తెలిసిందన్నారు. హరీష్ రావు పార్టీలో ఉంటూ.. బీఆర్ఎస్ ను మోసం చేశాడన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించి 12 ఏళ్లు అయినా మెదక్ జిల్లా ప్రజల బతుకులు మారలేదన్నారు మెదక్ జిల్లాలో జరిగే అరాచకాలు కేసీఆర్‌కు ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా.. గ్రూప్ వన్ ఉద్యోగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందని ఫైర్ అయ్యారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు లతో సహా పలువురు బీఆర్ఎస్ (%దీ=ా%) నాయకులపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాను వదిలేసి ప్రజల్లోకి వెళ్లి వారి బాధలను, సమస్యల్ని తెలుసుకోవాలన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రచారంను నమ్ముకుని ఈ రోజు జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో ఓడిపోయిందన్నారు. అదే విధంగా.. బీఆర్ఎస్ నేతలు జగదీశ్‌రెడ్డి, మదన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నిరంజన్ రెడ్డిలు గతంలో ఎలా ఉండేవారని.. ఇప్పుడు వందల కోట్లు ఎలా సంపాదించారని ఏకిపారేశారు. బీఆర్ఎస్ నేతలు ఆస్తులు పెంచుకున్నారే కానీ... కేడర్‌ను మాత్రం పెంచుకోలేదని విమర్శలు గుప్పించారు.

## బిహార్ ఎన్నికల్లో రిగ్గింగ్

మొదటిపేజీ తరువాయి..

తొలగింపు డేటాను విశ్లేషించి, ప్రతి నియోజకవర్గంలోని గెలుపు మార్జిన్‌తో పోల్చిన అనంతరం కాంగ్రెస్ ఈ ఆరోపణలు చేసింది. ఎస్ఐఆర్ నిర్వహించి కేంద్ర ఎన్నికల సంఘం నిజమైన ఓటర్లను ఏకపక్షంగా తొలగించిందని కాంగ్రెస్ ఆరోపించింది. "బిహార్ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగింది. ఎన్ డీఏ గెలిచిన 202 స్థానాల్లో 128 సీట్లు ఎస్ఐఆర్–ఆధారిత ఓట్ల తొలగింపుల ద్వారా గెలిచింది. సుప్రీంకోర్టు ఆదేశించిన తర్వాత కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన ఓటర్ల తొలగింపు డేటాను మేము విశ్లేషించాం. ప్రతి నియోజకవర్గంలోని గెలుపు మార్జిన్ తో పోల్చాం. అప్పుడు తేడా స్పష్టంగా తెలిసింది. నిజమైన, జీవించి ఉన్న ఓటర్లను ఎస్ఐఆర్ కింద ఏకపక్షంగా తొలగించారు." అని కేరళ కాంగ్రెస్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. ఈసీ విడుదల చేసిన డేటా సెట్‌లో ఒక్క అక్రమ వలసదారుడు కూడా కనిపించలేదని హస్తం పార్టీ తెలిపింది. ఎస్ఐఆర్ పేరుతో ఎన్డీఏ పేద, బడుగు, బలహీన వర్గాల ఓటర్లను తొలగించిందని ఆరోపించింది. ఎస్ఐఆర్ చేపట్టి బంగ్లాదేశ్, మయన్మార్, నేపాల్ నుంచి వచ్చిన అక్రమ వలసదారులను గుర్తించి ఓటర్ జాబితా నుంచి తొలగించాల్సి ఉందని పేర్కొంది.


सत्यमेव जयते

సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వం

**సామాజిక న్యాయం మరియు సాధికారత శాఖ**

**పాఠశాల విద్య కొనసాగించడానికి షెడ్యూల్డ్ కులాలు మరియు ఇతర వెనుకబడిన వర్గాల**

**విద్యార్థులకు స్కాలర్‌షిప్స్**

**2025-26 సంవత్సరానికి ఎస్సీలు మరియు ఇతరులకు ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్స్ పథకం**

**భాగం 1: SC విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్**

| అర్హత | పరిధి | ప్రయోజనాలు |
|---|---|---|
| ✔ SC వర్గానికి చెందిన విద్యార్థులు<br>✔ తల్లిదండ్రుల/గార్డియన్ల వార్షిక ఆదాయం రూ. 2.50 లక్షలను మించకూడదు | ✔ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 9వ మరియు 10వ తరగతుల్లో చదువుతున్న వారు<br>✔ రాష్ట్ర ప్రభుత్వం/కేంద్రపాలిత ప్రాంతం ద్వారా దరఖాస్తులు స్వీకరించి ధృవీకరించబడతాయి<br>✔ అత్యంత పేద కుటుంబాల విద్యార్థులను కవర్ చేస్తుంది | ✔ విద్యా భత్యం - డే స్కాలర్‌కి — రూ. 3,500 హాస్టలర్‌కి - రూ. 7,000 వార్షిక<br>✔ దివ్యాంగ (ప్రత్యేక అవసరాలు ఉన్న) విద్యార్థులకు అదనంగా 10% భత్యం |

**భాగం 2: అస్వచ్ఛ మరియు ప్రమాదకర వృత్తుల్లో నిమగ్నమై ఉన్న తల్లిదండ్రులు/గార్డియన్ల పిల్లల కోసం పూర్వ మాధ్యమిక స్కాలర్‌షిప్**

| అర్హత | పరిధి | ప్రయోజనాలు |
|---|---|---|
| ✔ తల్లిదండ్రులు/గార్డియన్లు అస్వచ్ఛ లేదా ప్రమాదకర వృత్తుల్లో ఉన్న విద్యార్థులు<br>✔ ఆదాయ పరిమితి లేదు | ✔ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 1వ నుండి 10వ తరగతి వరకు చదువుతున్న వారు<br>✔ రాష్ట్ర ప్రభుత్వం/కేంద్రపాలిత ప్రాంతం ద్వారా దరఖాస్తులు స్వీకరించి ధృవీకరించబడతాయి<br>✔ అత్యంత పేద కుటుంబాల విద్యార్థులను కవర్ చేస్తుంది | ✔ విద్యా భత్యం - డే స్కాలర్‌కి — రూ. 3,500 హాస్టలర్‌కి - రూ. 8,000 వార్షిక<br>✔ దివ్యాంగ (ప్రత్యేక అవసరాలు ఉన్న) విద్యార్థులకు అదనంగా 10% భత్యం |

✔ విద్యార్థికి చెల్లుబాటు అయ్యే మొబైల్ నంబర్, ఆధార్ నంబర్ (UID), ఆధార్ సీడెడ్ బ్యాంక్ ఖాతా, ఆదాయ ధృవీకరణ పత్రం, మునుపటి సంవత్సరం మార్కుషీట్ మరియు కుల ధృవీకరణ పత్రం ఉండాలి.

✔ స్కీమ్ మార్గదర్శకాలు మరియు వివరణాత్మక అర్హత ప్రమాణాలు క్రింద పేర్కొన్న లింక్‌లో అందుబాటులో ఉన్నాయి; https://socialjustice.gov.in/schemes/23

Scan QR Code for Scheme Guidelines

## బెజ్జూర్ నుండి అహేరికి బస్సు ప్రారంభం...



**బెజ్జూర్ నవంబర్ 16 (ప్రజాజ్యోతి) :** మండలకేంద్రం నుండి మహారాష్ట్రలోని అహేరికి బస్సుప్రారంబించారు ఎమ్మెల్యే హరీష్ రావు కృషి చేసినందుకు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. మంగళహరతులతో స్వాగతం పలికారు దీంతో మండలవాసులకు వ్యాపారస్తులకు. ఎంతోమేలు జరుగుతుంది.

## ఈ నెల 30న శ్రీరాంపూర్ ఉద్యోగ క్రీడాకారుల ఆత్మీ సమ్మేళనం

**- 33 సంవత్సరాల సీనియర్ క్రీడాకారులు, కళాకారుల కలయిక - హాజరు కానున్న సీఎండీ బలరామ్**

**- ఆత్మీయ సమ్మేళనం కో ఆర్డినేటర్ యాదిరెడ్డి**

**మంచిర్యాల, 15, నవంబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ కాలనీ ప్రగతీ స్టేడియంలో ఈ నెల 30న ఆదివారం ఉద్యోగ క్రీడాకారులు, అధికారులు, కళాకారుల ఆత్మీ సమ్మేళనాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆత్మీ సమ్మేళనం కో -ఆర్డినేటర్ గూడూరి యాదిరెడ్డి తెలిపారు పేర్కొన్నారు. శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నిర్వహణ కమిటి కో కన్వీనర్ ఇసంపెల్లి రాంచదర్, ఉపాధ్యక్షులు మల్లెత్తుల రాజేంద్రపాణి, కోశాధికారి ఎద్దు సదయ్య, భానుప్రసాద్, మీడియా ఇంచార్జి భాస్కరి రాజేశంలతో కలిసి సమ్మేనం వాల్ పోస్టర్ లను విడుదల చేసి మాట్లాడారు. సింగరేణిలో మొట్టమొదటి సారిగా ఉద్యోగ క్రీడాకారులు, అధికారులు, కళాకారులచే ఆత్మీ సమ్మేళణం, అలాయ్.. బలాయ్ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందని,ఈ క్రీడాకారుల ఆత్మీయ సమ్మేళన మహోత్సవానికి సింగరేణి సంస్థ సీఎండీ బలరామ్, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డీసీపీ భాస్కర్లు ముఖ్య అతిధిగా హాజరవుతున్నారని తెలిపారు. సమ్మేళన నిర్వాహణ కమిటీ శ్రీరాంపూర్ ఏరియా జీఎం శ్రీనివాస్ చైర్మన్ ఆయన ఆధ్వర్యంలో ఆయన ఆధ్వర్యంలో " శ్రమయే పూజ్యతే " అనే నినాదంతో ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందన్నారు. శ్రీరాంపూర్ కాలనీ బస్టాండ్ నుంచి ఆదే రోజు క్రీడాకారులు,అధికారులు, కళాకారులతో భారీ క్రీడా ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆత్మీ సమ్మేళనం లో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడా విజేతలు, కళాకారులను, సీనియర్ పాత్రికేయులను, జీఎంలను సత్కరించుకోవడం జరుగుతుందన్నారు. శ్రీరాంపూర్ కాలనీ ప్రగతీ స్టేడియం 1992లో




ఏర్పాటు చేసుకున్నామని, అలాగే సీఈఆర్ క్లబ్ ను 1993 లో అప్పటి జీఎం జీఎం సత్యనారాయణచే ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. అడవి లాగా తుమ్మలు, తంగడె చెట్లతో నిండుకున్న ప్రగతీ స్టేడియం మైదానాన్ని క్రీడాకారుల యాజామాన్యం సహకారంతో ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఎన్నో సౌకర్యాలు కల్పించుకోవడం జరిగిందన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు 33 సంవత్సరాలుగా ప్రగతీ స్టేడియం క్రీడాకారులకు ఉద్యోగులకు ఏంతో సౌకర్యవంతంగా మారిందన్నారు. ఈ నెల 30 నిర్వహించే సమ్మేళణానికి క్రీడాకారులు 300 మంది హాజరవుతారని తెలిపారు. 300 మంది వివరాలతో కూడిన సావెనీర్ ను విడుదల చేసుకోవడం జరుగు తుందన్నారు. ఈ సమావేశంలో ఆత్మీ సమ్మేళణం నిర్వాహక కమిటి సభ్యులు రాళ్లబండి రాజన్న, శ్యాంసుందర్ గజ్జెల్లి రాజలింగు, కృష్ణా, పుల్లయ్య, దమ్మాల శ్రీనివాస్, మైసూర్, శేషగిరి, మహేందర్, కాసి సతీష్, కార్తీక్, ఉపేందర్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## ఆదివాసుల ఆత్మగౌరవ పతాకం బిర్సా ముండా,..





**చింతలమానేపల్లి, నవంబర్ 15, (ప్రజాజ్యోతి) :** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాలా మండలంలోని వీర్దండి గ్రామంలో ఆదివాసీ ముద్దుబిడ్డ, ఉద్యమకా రుడు బిర్సా ముండ 150వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టు మని పాతికే ళ్ళయిన రాకముందే ఆంగ్లేయులపై పిడికిలి బిగించిన ఆయన ధైర్య సాహసాలను స్మరించుకుంటూ భారత ప్రభుత్వం నవంబర్ 15న జన్ జాతీయ గౌరవ దివస్‌గా ప్రకటించింది. ఈ సందర్భంగా బిర్సాముండ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సురేష్, రాజ్ గోండ్ సేవా సమితి మండల అధ్యక్షులు పెందోర్ రాజు, మడావి నాగార్జున, మాజీ ఉప సర్పంచ్ పర్చాకే బండు, నాయకులు పర్చాకే రాంచందర్, సిడాం నారాయణ, మడపతి మారుతి, సిడా%ళి% సుధాకర్, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లా ఆఫీసర్ మల్లేష్‌కు సన్మానం



**మంచిర్యాల, 15, నవంబర్ (ప్రజా జ్యోతి) :** సింగరేణి కాలరీస్ బీసీ, ఓబీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్, శ్రీరాంపూర్ బ్రాంచ్ తరఫున, కొత్తగూడెం నుంచి బదిలీపై వచ్చి నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన లా ఆఫీసర్ మల్లేష్, అలాగే ఏజీఎం (ఫైనాన్స్) సుమ లత శ్రీరాంపూర్ జిఎం కార్యాలయంలో సంబంధిత డిపార్ట్మెంట్ల అధికారులు సిబ్బంది ఘన సన్మానం చేశారు ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నతాధికార పదవులు చేపట్టి, బీసీ ఉద్యోగులకు అవసరమైన సహకారం అందించాలని కోరారు. వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ముస్కె సమ్మయ్య గారు, శ్రీరాంపూర్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్, బ్రాంచ్ కార్యదర్శి బద్రి బుచ్చయ్య, ట్రెజరర్ మల్లేష్ , పిట్ కన్వీనర్ మహేష్, అలాగే సందీప్, రామ్ చందర్, ఉప్పు ప్రసాద్,నరేష్, నాగలక్ష్మి, సంధ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కుల దురంకరణ హత్యలపై గ్రామాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలి



**మలన్ గొందిలో చలో కలెక్టరేట్ కరపత్రాలతొ ప్రచారం నిర్వహించిన డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టికనంద్ గోడిసెల కార్తీక్**

**వాంకిడి నవంబర్ 15(ప్రజాజ్యోతి) :**

22 తేదీన జరిగే కలెక్టర్ రేట్ ముట్టడికి ప్రజలు మేధావులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని డివైఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గుడిసెల కార్తీక్ అన్నారు వారు మాట్లాడుతూ గత నెల 18వ తేదీన దహేగాం మండల్ గెర్ర గ్రామంలో కులాంతర వివాహం చేసుకున్న శ్రావణిని నిండు గర్భిణీ అని చూడకుండా శివార్లసత్తయ్య (మామ) హత్య చేయడం చాలా బాధాకరమని అన్నారు గిరిజన మహిళలపై అఘాయిత్యాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయని అన్నారు.

ఇలాంటి హత్యలు జరగకుండా శ్రావణి కుటుంబానికి న్యాయం జరిగేలా ఈనెల 22వ తేదీన కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించి శ్రావణి కుటుంబానికి న్యాయం జరిగే విధంగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మరణించిన శ్రావణి కుటుంటుబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం మరియు ఐదెకరాల సాగు భూమి అలాగే 25 లక్షల ఎక్స్ గ్రే ష ఇవ్వాలని శ్రావణి కుటుంబానికి రక్షణ కల్పించాలని అన్నారు జిల్లాలో అన్ని గ్రామాలలో కులదూరంకార హత్యలపై అవగాహన సదస్సులు నిర్వహించాలని ప్రేమికులకు రక్షణ కల్పించాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వానికి స్పందించి ప్రేమికులకు రక్షణ చట్టాలు తేవాలని అన్నారు గేర్ర గ్రామంలో జిల్లా కలెక్టర్ గారు సందర్శించి బాధ్యత కుటుంబానికి పరామర్శించి భరోసా కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ టేకం భీము అనిల్ టేకం రాజు ఆత్రం గంగారం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మధ్యాహ్న భోజనములో పౌష్టిక ఆహారం అందించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇన్చార్జి జిల్లా విద్యాధికారి దీపక్ తివారి**



**ఆసిఫాబాద్ నవంబర్ 15 ప్రజాజ్యోతి :** ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇన్చార్జి జిల్లా విద్యాధికారి దీపక్ తివారి అన్నారు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని వాంకిడి మండలం ఖమానా గ్రామపంచాయతీ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్నం భోజనం నాణ్యత, నిర్వహణ, బోధనా విధానం, హాజరు పట్టికలు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, శుద్ధమైన తాగునీటిని అందించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, విద్యార్థులు తరగతులకు గైర్హాజరు కాకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను సందర్శించి పనుల పురోగతి, లబ్ధిదారుల వివరాలు, నిర్మాణ నాణ్యతలను పరిశీలించారు. లబ్ధిదారులు నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇల్లు



నిర్మించుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఇసుకను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిర్సా ముండా జయంతి

**- నివాళులర్పించిన బీజేపీ నాయకులు**



**నిర్మల్, నవంబర్ 15 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ కేంద్రంలో ఈరోజు గిరిజన నాయకులు, స్వాతంత్ర్య సమరయోధులు బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీజేపీ నాయకులు వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ గిరిజనుల హక్కుల కోసం, బ్రిటిషర్లను ఎదిరించిన గొప్ప మహనీయుడు బిర్సా ముండా అని కొనియాడారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎందరో నిజమైన స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను బయటికి రాకుండా చేసిందని అన్నారు. నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతి చరిత్రకారునికి, స్వాతంత్ర్య సమరయోధులకు గుర్తు చేసుకుని ఘనంగా నివాళులర్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రా%ళి%నాథ్, మెడిసిమ్మ రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శిలు కరిపే విలాస్, చిన్నా రెడ్డి,జిల్లా కార్యదర్శి, పుస్పూర్ నర్సారెడ్డి, పట్టణాధ్యక్షులు ఆకుల కార్తీక్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఒడిసెల అర్జున్,పట్టణ ప్రధాన కార్యదర్శి కొండాజి,శ్రావణ్, కార్యదర్శి గంజి రాజు, ఉపాధ్యక్షుడు, జాప,ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు

## ఐరన్ మ్యాన్ విజేత డా.నరసింహ రెడ్డికి ఘన సన్మానం



**నిర్మల్, నవంబర్ 15 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు ఇటీవల గోవాలో నిర్వహించిన ఐరన్ మ్యాన్ టైటిల్ విజేతగా నిలిచిన నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ న్యూరో వైద్యులు బి ఎల్ నరసింహ రెడ్డిని వినాయక్ సాగర్ స్విమ్మింగ్ గ్రూప్ సభ్యులు శనివారం శాలువా, పూలమాల లతో ఘనంగా సన్మానించారు. 64 దేశాలకు చెందిన పలువురు ఈ పోటీల్లో పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం ఎనిమిది గంటల వ్యవధిలో 21కి.మీ.రన్నింగ్,90 కి.మీసైక్లింగ్, 1.9.కి.మీ, ఈత పోటీల్లో విజేతగా నిలిచానని అన్నారు. రన్నింగ్, సైక్లింగ్, కష్టం కాలేదుకాని అరేబియా సముద్రంలో అలలు,నిర్దేశించిన రూట్ మ్యాప్ లక్ష్యాన్ని చేరుకోవడం సులభం కాదన్నారు. కఠోర దీక్షతో ఈవిజయాన్ని సాధించానని అన్నారు. సీనియర్ సిటిజన్ వెంకటరమణ మాట్లాడుతూ డా.నరసింహ రెడ్డి ఐరన్ మ్యాన్ విజేతగా గెలుపొందడం చాల అభినందనీయమని,నిర్మల్ జిల్లా కు గర్వకారణం అని కొనియాడారు. నేటి యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకుని క్రీడల్లో, ఈత పోటీల్లో ముందుకెళ్లాలని సూచించారు., నేను 72సం.వయస్సు లోకూడా ప్రతిరోజు వినాయక సాగర్ లో ఈత కొడుతానని అన్నారు.ప్రతి ఒక్కరు ఈత నేర్చుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో స్విమ్మింగ్ సభ్యులు గుమ్ముల అశోక్,బోడ శ్రీనివాస్, ఈదన్నగారి రాజేశ్వర్,ఆర్కారి రాజేందర్,బోజన్న,సల్ల శ్రీనివాస్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

## విధులు సక్రమంగా నిర్వహించాలి

**- మత్తు డాక్టర్ కోసం ప్రయత్నిస్తాం**

**- ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన డిసిహెచ్ఎస్ డాక్టర్ బి సురేష్**



**ఖానాపూర్ నవంబర్ 15 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మత్తు డాక్టర్ లేక ఆపరేషన్లకు ఇబ్బందులు కలుగుతున్న దృశ అనేస్తేషియా మత్తు డాక్టర్ను నియమించడానికి కృషి చేస్తామని డాక్టర్ల సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించాలని నిర్మల్ జిల్లా వైద్యాధికారి డి సి హెచ్ ఎస్ డాక్టర్ బి సురేష్ అన్నారు ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిని శుక్రవారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేశారు ఆసుపత్రిని పూర్తిగా పరిశీలించి డాక్టర్లు సిబ్బందిచే సమస్యలను అడిగి తెలుసుకున్నారు సూపర్డెంట్ డాక్టర్ వంశీ జిల్లా వైద్యాధికారికి వివరిస్తూ అన్ని రకాల డాక్టర్లున్న ఆపరేషన్ల ఇబ్బంది మత్తు డాక్టర్ లేక కలుగుతుందని ఆ డాక్టర్ను నియమించాలని కోరారు ఆస్పత్రిలో ఇప్పటికైతే ఎలాంటి కొరత లేదని అన్నారు ఆస్పత్రి ఫార్మసిస్ట్ శ్రీనివాసచారి డాక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయ విగ్రహ ప్రాణ ప్రతిష్ట



**ఖానాపూర్ నవంబర్ 15 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలోని చౌరస్తాలో గల హనుమాన్ జంక్షన్ లో శ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయ విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ తోపాటు వేద పండితులు నిమ్మగడ్డ సందీప్ శర్మ తెలిపారు శనివారం జంక్షన్ లో తాత్కాలిక హనుమాన్ విగ్రహం వద్ద ప్రతిష్ట కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు ఈనెల 21, 22, 23 శుక్ర శని ఆదివారాలలో త్రయి హాత్మిక దీక్షతో కార్యక్రమాలు రూపొందిస్తున్నట్లు దీనికి జగ్గయ్యపేట వాస్తవ్యులు యజుర్వేద ప్రవీణ స్వార్థ విశిష్ట స్వాధ్యాయ భాష విద్వాంసులు జాగర్లపూడి వీరభద్ర శర్మ సర్వజ్ఞత అధ్యక్షతన నిమ్మగడ్డ సందీప్ శర్మ ఆచార్య బృందం ఆధ్వర్యంలో కార్యక్రమం జరుగుతుందని పంచముఖ హనుమాన్ కమిటీ అల్లాడి వెంకటేశ్వర్లు తోట హనుమంతు జోగు రాజేశ్వర్ తుమ్మనపల్లి లక్ష్మణ్ సింగ్ ప్రవీణ్ కుమార్ ఎడ్ల రాజేశ్వర్ లు గోడ ప్రతుల విడుదల కార్యక్రమంలో పాల్గొని వివరాలను వెల్లడించారు ఈ కార్యక్రమానికి పట్టణంతోపాటు మన ప్రాంతాల్లో గల హనుమాన్ భక్తులు విచ్చేసి విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## డిఫెన్సివ్ డ్రైవింగే రోడ్డు ప్రమాదాల నివారణకు తారక మంత్రం

**నిర్మల్, నవంబర్ 15 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సూచనల ఆధారంగా, రోడ్డు ప్రమాదాల తగ్గింపులో డిఫెన్సివ్ డ్రైవింగ్ అత్యంత కీలకమని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలిపారు. రోడ్డుపై అప్రమత్తంగా ఉండటం, పరిసరాలను గమనించడం, ఇతరుల తప్పిదాలను ముందుగా అంచనా వేయడం ప్రాణాలను రక్షిస్తుందని పేర్కొన్నారు. నిర్మల్ పోలీసులు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, ఎం.టీ డ్రైవర్లు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలకు డిఫెన్సివ్ డ్రైవింగ్ పై శిక్షణ అందించారు. ఇందులో భాగంగా ఈరోజు జిల్లాఎస్పీ ఆదేశాల ప్రకారం ఆర్.ఐ రామ్ నిరంజన్ రావ్ ఆధ్వర్యంలో నిర్మల్ ఎం.టీ పోలీస్ డ్రైవర్ లకు డిఫెన్సివ్ డ్రైవింగ్ గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ లో ఆర్.ఐ.లు, శేఖర్, రామకృష్ణ, ఆర్.ఎస్.ఐ లు, సాయి కృష్ణ, రవి, మహేష్, వినోద్, 31మంది ఎం.టీ డ్రైవర్ లు పాల్గొన్నారు. **డిఫెన్సివ్ డ్రైవింగ్ అంటే ఏమిటి :** ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ, ఇతర వాహనదారుల నిర్లక్ష్యం వల్ల సంభవించే ప్రమాదాల నుండి మనలను కాపాడుకుని జాగ్రత్తగా డ్రైవ్ చేసే విధానమే డిఫెన్సివ్ డ్రైవింగ్. **ప్రధాన డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలు:** తప్పు దారిలో వచ్చే వాహనాలను ముందుగానే గుర్తించాలి. మొబైల్ ఉపయోగించే డ్రైవర్లకు దూరంగా ఉండాలి. రోడ్డు పక్కన పార్క్ చేసిన వాహనాల డోర్లు అకస్మాత్తుగా తెరవొచ్చు సిగ్నల్ జంప్ చేసే వాహనాలను గమనించాలి. అకస్మిక బ్రేకింగ్‌కు దూరంగా ఉండేందుకు అవసరమైన దూరం పాటించాలి. నిర్మల్ పోలీసులు ప్రతి పౌరుడు ఈ డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## కలెక్టరేట్‌లో బిర్సా ముండా జయంతి వేడుకలు





**నిర్మల్, నవంబర్ 15 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కలెక్టరేట్‌లో బిర్సా ముండా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ పాల్గొని, బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనం తరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఆదివాసుల హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి బిర్సా ముండా అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ బిర్సా ముండా ఆశయ సాధనకు కృషి చేయాలని చెప్పారు. ఆదివాసుల హక్కుల నిరంతరం కోసం ఎన్నో ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. బిర్సా ముండా వంటి మహనీయుల జయంతి వేడుకలు అధి కారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని తెలిపారు. ఈ జయంతి వేడుకలలో సిపిఓ జీవరత్నం, బిసి, మైనారిటీ సంక్షేమ అధికారులు శ్రీనివాస్, మోహన్ సింగ్, గిరిజన సంక్షేమ కార్యాలయ అధికా రులు శివాజీ, పలువురు కుల సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవు..!

- మిల్లర్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశాలు
- కొనుగోలు కేంద్రాలలో పూర్తిస్థాయి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి
- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 15 (ప్రజా జ్యోతి):** వరి ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. శనివారం పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలో మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం నుంచి రైతుల ధాన్యాన్ని లారీల లోకి ఎత్తిన తర్వాత రైతులకు ఎలాంటి సంబంధం ఉండదని ఏం సమస్యలున్నా కొనుగోలు కేంద్రంలోనే పరిష్కరించి ధాన్యాన్ని తీసుకోవాలని మిల్లర్లతో రైతులకు ఎలాంటి సంబంధం లేదని ఎమ్మెల్యే చెప్పారు. కొనుగోలు కేంద్రాలలో అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత నిర్వాహకులదేనని ఆయన అన్నారు. మిల్లర్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు కొనసాగించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు రమేష్ గౌడ్, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీ సర్పంచ్ సిద్దయ్య, ఎంపిడిఓ, ఎమ్మార్వో, ఏపిఎం, మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరకు పాల్గొన్నారు.

# ధాన్యంలో తాలు తొలగించి కొనుగోలు చేయాలి

- కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 15 (ప్రజా జ్యోతి):** వరి కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతులు తెచ్చిన ధాన్యంలో తాలు ఉంటే, క్లీనర్ల ద్వారా తొలగించిన తర్వాతే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ వనపర్తి మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు.కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులు రైతుల ధాన్యం రిజిస్ట్రేషన్లకు సంబంధించిన రిజిస్టర్ల నిర్వహణను పరిశీలించారు. రైతులు తెచ్చిన ధాన్యాన్ని తెచ్చినట్లుగా రిజిస్టర్లలో నమోదు చేయాలని, తేమ శాతాన్ని కూడా ప్రతిరోజు చెక్ చేసి రిజిస్టర్లలో నమోదు చేయాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతులు తెచ్చిన ధాన్యంలో తాలు ఉంటే, క్లీనర్ల ద్వారా తొలగించిన తర్వాతే కొనుగోలు చేయాలని ఆదేశించారు. నిర్దేశించిన తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేసి ధాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లుకు తరలించాలని సూచించారు. రైస్ మిల్లుకు తరలించిన అనంతరం అక్కడ వేగంగా అన్లోడ్ చేసి ట్రక్ షీట్లు తెప్పించుకొని రైతులకు వేగంగా నగదు పడే విధంగా చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల అధికారికి సూచించారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. పాక్స్ కొనుగోలు కేంద్రం నిర్వాహకులు కూడా అక్కడికే వచ్చి ధాన్యం కొనుగోలు నిర్వహిస్తుండడంతో ఇబ్బందికరంగా ఉందని ఐకెపి నిర్వాహకులు సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల అధికారికి కలెక్టర్ సూచించారు. జిల్లా పౌర సరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, తహసిల్దార్ రమేష్ రెడ్డి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# అనుమతులను నిర్దేశిత గడువులోగా మంజూరు చేయాలి: జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

- జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక మండలి సమావేశం





**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి నవంబర్15:** నారాయణపేట జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ టి.జి. ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుండి మంజూరు చేయవలసిన అనుమతులను నిబంధనల మేరకు నిర్దేశిత గడువులోగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం కలెక్టర్ చాంబర్లో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశానికి హాజరై ఆమె మాట్లాడారు.ఎస్సీ 12, ఎస్ టి 4, పీహెచ్సీ 1 లకు పెట్టుబడి సబ్సిడీ మంజూరు కు డిఐపిసి కమిటీ లో ఆమోదం తెలిపారు.ఈ కార్యక్రమంలో జిఎం లింగేశ్వర్ గౌడ్, ఐ.పి.ఓ.నర్సింగ్ రావు, ఎల్ .డి ఎం విజయ్ కుమార్ సీటిఓ ప్రవీణ్ కుమార్ , యం . నరేశ్ అసిస్టెంట్ హైడ్రాలాజిస్ట్,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్ విద్యుత్ ఎస్సీ వెంకటరమణ ఎస్ఆర్ఓ కృష్ణ గౌడ్ సాయి తేజ రెడ్డి ఇరిగేషన్ ఈఈ బ్రహ్మానంద,కృష్ణ గౌడ్,డిపిఓ సుధాకర్ రెడ్డి లేబర్ శాఖ తిలక్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# జిల్లాలో చదువుల పండగ కార్యక్రమం కొనసాగించాలి: జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్





**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి నవంబర్15:** నారాయణపేట జిల్లాలో చదువుల పండగ కార్యక్రమం కొనసాగించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.శనివారం ఆమె అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) సంచిత్ గంగ్వార్ తో కలిసి కలెక్టర్ ఛాంబర్ లో విద్యాశాఖ పై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఎస్సి చదువుతున్న విద్యార్థుల మార్కులు తల్లిదండ్రులకు తెలిసేలా చేయడానికి ఎస్ఎంఎస్ ద్వారా ప్రతిభ తెలిసేలా సాఫ్ట్వేర్ డెవలప్ చేయాలన్నారు. ప్రతి విద్యార్థి అపర్ సంఖ్య పెంచాలన్నారు. ఎస్ఎస్సి విద్యార్థులకు ప్రత్యేక పిటిఎం ఏర్పాటు చేయాలన్నారు.ఎస్ఎస్సి తర్వాత విద్యార్థులు ఇంటర్మీడియట్ ఎక్కడ చదువుతారో అధికారులు రికార్డు చేయాలన్నారు. సోలార్ ప్లాంట్ పై ప్రజలకు అవగాహన కల్పించి దాని కొరకే ప్రజలను ఎడ్యుకేట్ చేయాలన్నారు. బాల్యవివాహాలను అరికట్టడానికి ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు.అలాగే ఎస్ఎస్సి చదువుతున్న విద్యార్థుల పరిక్షాలకి సంబంధించిన మార్క్స్ మరియు హాజరు తదితర వివరాలు పేరెంట్స్ ఎప్పటికప్పుడు తెలుసుకునే ఉదంగత్ అప్ ను డెవలప్ చేసి పేరెంట్స్ కి అందుబాటులో తెచ్చి చూసుకునే విదంగా అవగాహన టీచర్స్ మరియు హెడ్మాస్టర్ సంబంధిత అధికారులు చర్యలు తీసుకునే విధంగా చూడాలనీ కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ట్రైని కలెక్టర్ ప్రణయ్, ఆర్డీఓ రాంచందర్, డిప్యూటీ కలెక్టర్ ట్రైని శ్రీరామ్ ప్రణీత్, ఫణిరాజ్ డిప్యూటీ కలెక్టర్ ట్రైని, డిపిఓ సుధాకర్ రెడ్డి, రాజేష్ కుమార్, యాద్దయ్య తదితరులు పాల్గొన్నారు.







# "శంభు - మధు - ప్రవీణ్ ట్రయాంగిల్ ఆటలో కలీం సార్ ఫైల్ బందీ..?"

- "శంభు-మధు-ప్రవీణ్ ముగ్గురి మధ్య చిక్కుకున్న కలీం సార్ ప్రమోషన్..!"



**మహబూబ్‌నగర్, నవంబర్ 15 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖలో ప్రమోషన్ ఫైల్ అంటే ఏమిటో తెలుసా..? అది ఒక భారీ "మహా గ్రంథం"%ౌ%! ఎప్పుడు తెరుచుకుంటుందో, ఎవరి చేతుల్లో తిరుగుతుందో, ఎవరి బంధుప్రీతి బూడిదలో కాలిపోతుందో దేవుడికే తెలుసు. ఇప్పుడు అదే గ్రంథంలో ఒక కొత్త అధ్యాయం - "కలీం సార్ హెడ్మాస్టర్ ప్రమోషన్ ". సానే పట్టు నుంచి ఫైల్ కదిలిందా?%కదిలి ఉండొచ్చు%ౌ% కానీ ఫైల్ కదలిందా, లోపలి పేజీ కదిలిందా, లేక కుర్చీ మీద కాళ్లే కదిలాయా అనేది మాత్రం ఇంకా స్పష్టంగా లేదు.

**బంధుప్రీతి బ్రేకులు - అధికారుల నిర్లక్ష్య గేర్!**

ప్రమోషన్ అంటే అర్హతలు, అనుభవం, సేవ సర్టిఫికేట్లు అనేవి పాత కాలం మాటలు. ఇప్పుడు కొత్త నియమం : "ఎవరు ఎవరికి బంధువు..? ఎవరి దగ్గర ఎంత లాబీయింగ్..?" అనే ప్రశ్నలకు సమాధానం లబిస్తె, ఇది క్లియర్ అయితేనే ఫైల్‌కు లైఫ్ వస్తుంది. లేదంటే, ఫైల్ మీదే అధికారులు టీలు తాగుతారు కానీ సంతకం మాత్రం చేయరు.ఇంత తతంగం జరుగుతున్నా కలెక్టర్ మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుందని సమాజిక కార్యకర్త మహమ్మద్ అబ్బాస్ ఆరోపిస్తున్నారు. తాను ప్రజావాణిలో కలెక్టర్ కు కలిం సార్ ప్రమోషన్ విషయంలో జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి ఫిర్యాదు చేస్తే ఈ విషయం మీకెందుకండీ..అంటూ చావు కబురు చల్లగా చెప్పిందని, ఒక జిల్లా బాస్, ఉన్నత అధికారి తన విధుల పట్ల ఇంత నిర్లక్ష్యంగా సమాధానం చెబుతుండటం ఏమిటని ప్రశ్నిస్తున్నాడు.

**కలీం సార్ ఆశలు - అధికారుల చేతిలో 'వెయిటింగ్ లిస్ట్'!**

కలీం సార్ 33 ఏళ్ల సేవ, అర్హతలు, నిబద్ధత అన్నీ ఉన్నా%ౌ% ఫైల్ మాత్రం "వెయిటింగ్ లైన్" లోనే వుండి పోయింది. విద్యా శాఖ లో ఎడ్యుకేషన్ ఫైల్ కదలడం ఎప్పుడూ సర్పప్రయోగం లాంటిదే, ఎప్పుడెప్పుడు ఎక్కడ మళ్లీ చుట్టుకుంటుందో అంతుచిక్కని రహస్యం.

**కల సాకారం అవుతుందా%ౌ%? లేక నిరాశే శాశ్వతమా?**

కలీం సార్ హెడ్మాస్టర్ అవ్వాలి.విద్యార్థులు కూడా కోరుకుంటున్నారు. శ్రేయోభిలాషులు కూడా అడుగుతున్నారు. కానీ%ౌ %ఫైల్ మాత్రం అధికారుల చుట్టూ తిరుగుతూ "ప్రమోషన్ పాకం" అయ్యే దాకా కాలడం ఆపడం లేదు. "ఫైల్‌కు రెక్కలు ఉండవచ్చు%ౌ % కానీ బంధుప్రీతికి అయితే ఏకంగా ఇంజనులే ఉంటాయి." అని జిల్లా విద్యాశాఖలో ఒక పాత సామెత గుర్తుకు వస్తుంది. అందుకే ప్రజల మనసుల్లో ఇప్పుడొక్కటే ప్రశ్న "కలీం సార్ ప్రమోషన్ ఫైల్ ఎప్పుడెప్పుడు చెరువు నుంచి బయటకొచ్చి, నిజమైన న్యాయపు కడవరకు చేరుతుంది?" కలెక్టర్ చెరువుల పరిరక్షణ మీదే కాకుండా విభాగం లోపల ఉన్న చెరువులలో చిక్కుకుపోయిన ప్రమోషన్ ఫైల్‌లను కూడా క్లీన్ చేయాలి. లేకపోతే%ౌ% కలీం సార్ ఆశలు అలాగే నిలిచిపోతాయి. ప్రమోషన్ ఫైల్ మాత్రం "సానే పట్టు" నుంచి " సానే పట్టు – పార్ట్ 2 " వరకు వెళ్లి తిరిగి అదే డెస్క్‌పై నిద్రపోతూ ఉంటుంది.

**కొత్త రాగం ఎత్తుకున్న ఏపూరి..!**

"సస్పెండ్ చేస్తా%ౌ% కేసులు పెడతా%ౌ%" అంటూ కలీం సార్‌ను గర్జిస్తూ, గొంతు పెంచి బెదిరిస్తున్న డిఈఓ.. ఏపూరి ప్రవీణ్ కుమార్..! మహబూబ్‌నగర్ విద్యాశాఖలో డీఈఓ ఏపూరి ప్రవీణ్ కుమార్ కొత్త రాగం ఎత్తుకున్నారు. అదీ ఏ రాగమో తెలుసా? "సస్పెన్షన్ రాగం - క్రిమినల్ కేసుల శృతి.!" కలీం సార్‌కు 33 ఏండ్ల సర్వీసుకు పొందే హక్కుగా రావాల్సిన ప్రమోషన్ ఫైల్ ముందుకు కదలకపోవడమే కాకుండా, ఇప్పుడు ఫైల్ కదలకపోవడమే కాదు - కలీం సార్‌కే కదలొద్దని బెదిరింపుల కచేరీ మొదలైంది. గురువుకు న్యాయం కావాలంటే ఫైల్ పరిశీలన జరగాలి, కానీ ఇక్కడ మాత్రం న్యాయం అడిగితే "సస్పెండ్ చేస్తా", స్పష్టత కోరితే "కేసులు పెడతా" అన్నదే కొత్త అధికార విధానం. విద్యాశాఖలో నిష్పాక్షికత, న్యాయం, నిజాయితీ అన్నవి పాత గాథలు. ప్రస్తుతం "ప్రమోషన్ అడిగినవారినే క్రిమినల్‌గా చూపించే ప్రయత్నం." జరుగుతుంది మహబూబ్ నగర్ జిల్లా విద్యా శాఖ లో.. కలీం సార్‌కి ఫైల్ కావాలేమో, కానీ ఏపూరికి మాత్రం "పవర్ ఎగ్జిబిషన్" కావాలనిపిస్తోంది. మొత్తానికి - ఫైల్ కదిలించలేని అధికారులు, గురువును మాత్రం కదిలించడానికి బెదిరింపులే ఆయుధంగా మార్చుకున్నారు. కలిం సార్ ప్రమోషన్ పురోగతి కోసం ఇక నైనా రాష్ట్ర స్థాయి అధికారులు జోక్యం చేసుకుని న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# బాదిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**అడ్డాకుల. నవంబర్ 15 ( ప్రజాజ్యోతి )** అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన మాజీ కోఆప్షన్ సభ్యులు ఖాజా గోరీ తల్లి గౌసియా బేగం అనారోగ్యంతో ఇటీవల మరణించింది. దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి శనివారం ఖాజాగోరి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, సింగిల్విండో అధ్యక్షులు జితేందర్ రెడ్డి, నాయకులు శ్రీరాములు, నిరంజన్ గోరి, జాంగీర్ గోరి, చంద్రమోహన్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, రమేష్ గౌడ్, శెట్టి నాయక్, రంగన్న గౌడ్, జయన్న గౌడ్, సూర్య మోహన్ రెడ్డి, జనార్ధన్, రాజు నాయక్, లక్ష్మయ్య, డేవిడ్, మన్యం, కొండన్న, శ్రీశైలం, రామచంద్రయ్య, శ్రీనివాస్ గౌడ్, బాలరాజు, శ్రీనివాసులు, మహేష్ యాదవ్, చంద్రకాంత్, భాస్కర్ గౌడ్, శేఖర్, భాస్కర్, సందీప్, నరేష్ పాల్గొన్నారు.

# పల్లెటూరి కుర్రాళ్లు రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి గెలుచుకున్నరు

- గద్వాల్ జిల్లాకు గర్వకారణం
- అభినందించిన రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి,ఎస్పీ శ్రీనివాసరావు







**గద్వాల (ప్రజా జ్యోతి) నవంబర్ 15:** జోగులాంబ గద్వాల్ జిల్లాకు ఐజా మండలనికి చెందిన పల్లెటూరి కుర్రాళ్ళు రూపొందించిన షార్ట్ ఫిల్మ్, పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా 21అక్టోబర్ 2025న నిర్వహించిన రాష్ట్రస్థాయి షార్ట్ ఫిలిం పోటీలో రెండవ బహుమతిని సాధించింది.హెల్మెట్ లేకుండా త్రిబుల్ రైడింగ్ చేస్తూ వెళ్లే యువకుల నిర్లక్ష్యం కారణంగా జరిగే ప్రమాదాన్ని చూపిస్తూ రెకమండేషన్లు కాదు రోడ్డు భద్రతా నియమాలే మీ ప్రాణాలను కాపాడతాయి అనే సందేశాన్ని అందించిన ఈ లఘు చిత్రం రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు పొందింది. నవంబర్ 14- శుక్రవారం రోజున హైదరాబాద్ ఎల్బీనగర్ స్టేడియంలో జరిగిన అవార్డు కార్యక్రమంలో, తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి చేతుల మీదుగా పల్లెటూరి కుర్రాళ్లు బహుమతిని అందుకున్నారు. ఇట్టి విషయమై గద్వాల జిల్లా ఎస్పీ టీ.శ్రీనివాసరావు ఈ విజయంలో ప్రధాన పాత్ర పోషించిన టీమ్ సభ్యులు ఖదీర్,దేవేందర్, హరిప్రసాద్,రాజు, పరశురా%శీ%లను అభినందించారు. ఈ విజయంతో జోగులాంబ గద్వాల్ జిల్లా రాష్ట్రంలో మరోసారి తన ప్రతిష్టను నిలబెట్టుకుంది.

## నిజాయితీ చాటుకున్న ఉపాధ్యాయురాలు

# ఆఫ్రిన్ అభినందించిన తహసిల్దార్ వరలక్ష్మి

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్** మండల కేంద్రంలోని డాఫ్ఫో డీల్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు ఆఫ్రిన్ కు దొరికిన బంగారు గొలుసును పాఠశాల ప్రిన్సిపల్ బి రాముడు సహకారంతో నిజాయితీగా విద్యార్థుల తల్లిదండ్రులకు అప్పచెప్పిన విషయం తెలుసుకొని మండల తాసిల్దార్ వరలక్ష్మి శుక్రవారం శాలువా కప్పి అభినందించారు. విద్యార్థులకు కూడా నిజాయితీతో కూడిన విలువలను చిన్నప్పుడే అలవాటు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.




# మఖ్తల్ క్లస్టర్ టీఎన్జీవోస్ అధ్యక్షుడిగా శ్రీధర్ కుమార్



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 13 (ప్రజా జ్యోతి):** మఖ్తల్ క్లస్టర్ నాన్ గజిటెడ్ అధ్యక్షుడి శ్రీధర్ కుమార్ ఎన్నికైనట్లు ఉమ్మడి జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ కన్వీనర్ జి. రాజీవ్ రెడ్డి తెలిపారు. నారాయణపేట జిల్లా ఏర్పాటు చేశాక టీఎన్జీవోస్ యూనియన్ బైలాస్ ప్రకారము మఖ్తల్, మగనూరు, కృష్ణ మండలాలను మఖ్తల్ యూనిట్ గా టీఎన్జీవోస్ క్లస్టర్ గా ఏర్పాటు చేశామని టీఎన్జీవోస్ యూనియన్ కేంద్ర సంఘం నిర్ణయం మేరకు మొదటి సారిగా ఎన్నికలను నిర్వహించగా ఉద్యోగుల నాన్ గజిటెడ్ క్లస్టర్ అధ్యక్షుడి మఖ్తల్ మండలంలోని కర్ని హెల్త్ సెంటర్ లో ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్న శ్రీధర్ కుమార్ ఎన్నికయ్యారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టిఎన్జీవోస్ యూనియన్ ఎప్పుడూ కృషి చేస్తుందన్నారు. ఈ నెల చివరిలోనే జిల్లాలోని అన్ని యూనిట్ల ఎన్నికలు నిర్వహించి జిల్లా ఎన్నికలు పూర్తి చేసే పూర్తి స్థాయిలో నూతన కార్యవర్గం ఏర్పాటు చేస్తామని రాజీవ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపీ సెంటర్‌ను ప్రారంభించిన

# సొమనాద్రి పోతురాజు





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) నవంబర్ 15** కొండెరు గ్రామ%శీ%లో ఐకేపీ సెంటర్ ను ప్రారంభించిన ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సొమనాద్రి పోతురాజు,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రుక్మధర్ రెడ్డి మరియు మండల ప్రెసిడెంట్ జి.వెంకటేశ్వరులు,గ్రంథాలయ ఛైర్మెన్ నీలి శ్రీను అనంతరం వారు ఐకేపీ సెంటర్లో వసతులను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ జి.వెంకటేశ్వరులు,కొండెరు గ్రామ కాంగ్రెస్ లీడర్స్ మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అధైర్య పడవద్దు.. కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది



**ఏటూర్ నాగారం నవంబర్ 15 (ప్రజాజ్యోతి) :** ఏటూరు నాగారం మండలం, ఆకులవారిగణపురం (మానస పల్లి) చెందిన ఎంపెల్లి మురళి అనారోగ్యం తో మృతి చెందగా. శనివారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, మండల అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో ఎంపెల్లి మురళి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి కాంగ్రెస్ పార్టీ తరుపున అండగా ఉంటామని తెలిపారు .మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్సవడ్ల వెంకన్న మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు ఖలీల్ ఖాన్, మాజీ జడ్పీటీసీ నామా కరమ్ చందు గాంధీ, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, టౌన్ అధ్యక్షుడు ఎండీ సులేమాన్,టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, మండల నాయకులు ఉమ్మనేని రమేష్,గంపల శివ కుమార్, పడిదల హనుమంత్, పోలబోయిన గోపాల్, నెగరికంటి ముకేష్, మామిడి రాంబాబు, పెద్ద ఎల్లయ్య, వావిలాల సాంబశివరావు, రాజబాబు, సంతోష్ పాల్గొన్నారు.



# సహకార సంఘాలు బలంగా ఉంటేనే రైతులు ఆనందంగా ఉంటారు

**– సహకార సంఘాలు బలోపేతం చేసుకోవాలి – పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**





**ఆత్మకూరు, నవంబర్ 15, (ప్రజాజ్యోతి) :** ఆత్మకూరు మండలం పెంచికలపేట పిఏసిఎస్ ఆధ్వర్యంలో నీరుకుల్ల గ్రామంలోని కందిబండ వద్ద ధాన్యం సేకరణ డ్రై షెడ్ కు భూమి పూజ, ఫర్టిలైజర్ గోదాం డ్రై షెడ్ కార్యాలయమునకు భూమి పూజ చేశారు. అలాగే పిఏసిఎస్ చైర్మన్ కంది శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పెంచికలపేట గ్రామంలో మరియు 72వ అఖిలభారత సహకార వారోత్సవాల సందర్భంగా పిఏసిఎస్ పెంచికల పేట నూతన భవనం ప్రారంభోత్సవం (నీరుకుళ్ళ లో) టీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావుతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు.అనంతరం ఏర్పాటుచేసిన 72వ అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా జెండాను ఆవిష్కరించి, ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనకు మనం అభివృద్ధి చేసుకునే వ్యవస్థ సహకార వ్యవస్థ అని, వ్యవసాయ రంగానికి సహకార వ్యవస్థ చాలా అవసరం అన్నారు. దేశ ఆర్థిక పరిస్థితి వ్యవసాయంపై ఆధారపడి ఉందని, సహకార వ్యవస్థ ద్వారానే అభివృద్ధి సాధ్యం అని అన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, బ్యాంకింగ్, తదితర సేవలు అందిస్తున్నారన్నారు. ఇదే పూర్తిగా తీసుకొని డ్వాక్రా గ్రూపులను చేయించి ప్రోత్సహించి, మహిళా బ్యాంకులు, మహిళా సాధికార లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. మహిళల ఆర్థిక వ్యవస్థ పరకాల మహిళా డైరీ ఏర్పాటుకు కృషి చేస్తుందని, రైతు కుటుంబాలు గౌరవంగా ఉండాలంటే, సహకార సంఘాలు బలోపేతం కావలసి ఉందన్నారు. ఆధునిక వ్యవసాయ యంత్రాలను అందించడం, రైతులకు సాగు విధానం, ఆధునిక వ్యవసాయం, తదితరా అంశాలకు సహకార సంఘాలు తోడ్పడతాయన్నారు. రైతులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకోవాలని, సకాలంలో పెంచికలపేట పిఏసిఎస్ భవనాన్ని పూర్తిచేసి, రైతులకు ఉపయోగపడేలా కృషి చేసినందుకు పాలకవర్గాన్ని అభినందించారు. అభివృద్ధిలో రాజకీయాల్లో వద్దు అని, పనిచేసే వారికి రాజకీయాలకతీతంగా ప్రోత్సహిస్తాను అన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. చేస్తున్న ప్రతి పనికి అధికారుల సహకారం ఉండడం వలనే ముందుకు పోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డి సి ఓ సంజీవరెడ్డి, నాబార్డ్ డిడిఎం చంద్రశేఖర్, డీసీసీబీ సీఈవో వజీర్ సుల్తాన్, తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి విలువైన సమాచారం అందించాలి

**– జానపద గిరిజన విజ్ఞానపీఠాన్ని అభివృద్ధి చేస్తా**
**– సురవరం ప్రతాపరెడ్డి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ – ఆచార్య వెలుదండ నిత్యానందరావు**





**హనుమకొండ 15 నవంబర్ (ప్రజాజ్యోతి) :** జానపద గిరిజన విజ్ఞాన పీఠాన్ని సందర్శించిన వీసీ వెలుదండ నిత్యానందరావు జానపదులు గిరిజనులపై చేసిన పరిశోధన అమూల్య మైనదని, సమాజానికి, విద్యార్థులకు విలువైన సమాచారం అందించేలా జానపద గిరిజన విజ్ఞానపీఠం చేస్తున్న కృషి అభినంద నీయమని అన్నారు. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య వెలుదండ నిత్యానందరావు. ఈ మేరకు వరంగల్ హంటర్ రోడ్లోని తెలుగు విశ్వవిద్యాలయం జానపదగిరిజన విజ్ఞానపీఠాన్ని శనివారం వైస్ చాన్స్లర్ ఆచార్య వెలుదండ నిత్యానందరావు సందర్శించారు. ఈ సందర్భంగా జానపద గిరిజన విజ్ఞానపీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న, సిబ్బంది ఆయనను ఘనంగా స్వాగతించారు.

ఈ సందర్భంగా గత అక్టోబర్లో వచ్చిన వరదలలో నీటిలో మునిగిపోయిన విశ్వ విద్యాలయ భవనంలోని మ్యూజియమ్ సందర్శించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆచార్య నిత్యానందరావు మాట్లాడుతూ విలువైన పురాతనవస్తువులు, కళారూపాలు పాడైపోవ డం బాధకరమని, ప్రత్యా మ్నంగా మ్యూజియమ్ ప్రత్యేకనిర్మాణం ఏర్పాటు చేస్తానని అన్నారు. జానపద గిరిజన విజ్ఞాన పీఠాన్ని అభివృద్ధి చేయడంలో సహకరిస్తానని ఆ దిశగా పరిశోధనలకు, పుస్తకాల ప్రచురణకు, కొత్తకోర్సుల ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో పీఠం అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా. శ్రీమంతుల దామోదర్, బాసాని సురేష్, డా.చూరేపల్లి రవి కుమార్, అబ్బు గోపాల్ రెడ్డి డాక్టర్ నోముల రాజు, డాక్టర్ సునీత, టెక్నికల్ అసిస్టెంట్ డాక్టర్ గంపా సతీష్, బుక్బైరర్ సిద్దోజు సునంద, సిబ్బంది ఆంజనేయులు, అశోక్, సులోచన, కస్తూరిబాయి, పరిశోధకులు సోనబోయిన సతీష్, శాంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ కార్యక్రమానికి బయలుదేరిన ఎమ్మార్పీఎస్ బృందం




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ఈ నెల 17న ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో చలో ఢిల్లీ దళితుల ఆత్మగౌరవ నిరసన మహా ప్రదర్శన బహిరంగ సభకు శనివారం చలో ఢిల్లీ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ ములుగు జిల్లా కార్యదర్శి కాడపాక శ్యామ్ మాదిగ ఆధ్వర్యంలో ట్రైన్ లో బయలుదేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గత నెల 7న దేశ రాజధానిలోని ఢిల్లీ సుప్రీం కోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై జరిగిన దాడి ముమ్మాటికీ భారత రాజ్యాంగంపై జరిగిన దాడిగా అణగారిన వర్గాల ప్రజలు ప్రజాస్వామిక మేధావులు అంబేద్కరిస్టులు ఆలోచనచేయాలని అన్నారు. అలాగే ఈనెల 17న ఢిల్లీ నగరంలో జరుగు అణగారిన ప్రజల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన ర్యాలీ దళిత ఆత్మ గౌరవ మహాసభను విజయ వంతంచేయడం కోసం,భారత దేశంలో ప్రస్తుత పరిస్థితులలో ధర్మం పేరుమీద నేటి రోజులలో మనుధర్మాన్ని రాజ్యంలోకి చొప్పించే కుట్ర జరుగుతుందని తెలిపారుఆకుట్రలతోఉన్నటు వంటి అరాచక శక్తులను ఈ దేశానికి ప్రమాదం ఉందని గ్రహించి,దేశాన్ని,భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే టువంటి కార్యచరణలో ప్రతి భారతీయుడు పాలు పంచు కొని దళితుల ఆత్మగౌరవ మహాసభ బహిరంగ సభను విజయ వంతం చేస్తూ రాజ్యాంగాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు.ఈ చలో ఢిల్లీకి బయలుదేరిన వారు ఎంఎస్పీ ములుగు జిల్లా కార్యదర్శి కాడపాక శ్యామ్ మాదిగ,ఎంఎస్పీ ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు మరాటి రవీందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ వెంకటాపూర్ మండల అధ్యక్షుడు మోరే లింగస్వామి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కేయూ బీసీ ధర్మ దీక్ష ముగింపు

**– బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీని ముట్టడిస్తాం – జాజుల శ్రీనివాస్ గౌడ్**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి,నవంబర్ 15, (ప్రజా జ్యోతి) :** కాకతీయ యూనివర్సిటీలో ఆరు రోజుల బీసీ ధర్మ పోరాట దీక్ష ముగింపు సమావేశంలో బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ డిసెంబర్ 1 నుండి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధత కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి ప్రధానిపై ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు. స్పందన లేకపోతే పార్లమెంట్ను వేలాదిమందితో దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్లపై స్పష్టమైన నిర్ణయం కాకుండానే స్థానిక ఎన్నికలకు వెళ్లితే కాంగ్రెస్కు బీసీల నుంచి తీవ్ర ప్రతిఘటన తప్పదన్నారు. జూబ్లీహిల్స్ ఫలితాలు బీజేపీ బీసీ వ్యతిరేకతకు సంకేతమని, ఇదే ధోరణి కొనసాగితే భవిష్యత్ ఎన్నికల్లో కూడా ఇదే పరిస్థితి ఎదురవుతుందని తెలిపారు. 42% బీసీ రిజర్వేషన్లు అమలు అయ్యే వరకు ఉద్యమం కొనసాగుతుందని, డిసెంబర్లో గల్లి నుండి ఢిల్లీ వరకు బీసీ చైతన్యం ఉధృతమవుతుందని గౌడ్ ప్రకటించారు. కేయూ బీసీల ధర్మ పోరాట దీక్ష ముగింపు సందర్భంగా బీసీ విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ నాగరాజ్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ దీక్షలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ, బీసీ జేఏసీ నాయకులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, డా.సంగాని మల్లేశ్వర్, డా.చిర్ర రాజు గౌడ్, బోనగాని యాదగిరి గౌడ్, వరంగల్ శ్రీనివాస్, భీమగాని యాదగిరి, మాదం పద్మజ దేవి, తమ్మెలా శోభరాణి, వేముల మహేందర్, డ్యాగాల శ్రీనివాస్, అజయ్ సింగ్, అన్వేష్, రాజశేఖర్,కాగితపు నాగరాజు,అనిల్, సుమన్ రాజ్, నితిన్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## రావూరులో తాటి చెట్లు నరికిన వర్ధన్నపేట ఎక్సైజ్ పోలీసుల విచారణ..



**పర్వతగిరి, నవంబర్ 15 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండలం రావూరు గ్రామంలో తాటి చెట్లు నరికిన ఘటనపై వర్ధన్నపేట ఎక్సైజ్ పోలీసులు ఎంక్వయిరీ నిర్వహించారు. గౌడ కులస్తుల స్థలంలో సుమారు 18 తాటి చెట్లు స్థానికులు నరికారని ఎక్సైజ్ సీఐ స్వరూపకు, పర్వతగిరి పోలీస్ స్టేషన్లో ఇటీవల రావూరు గౌడ సంఘం కులస్తులు ఫిర్యాదు చేశారు. ఎక్సైజ్ ఎస్సై గంగాధర్ ఆధ్వర్యంలో నరికి వేసిన చెట్లను పరిశీలించారు. ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించి బాదులపై చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం కులస్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భగవాన్ బిర్సా ముండా పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం

**తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు చందా మహేష్**




**ఏటూర్ నాగారం నవంబర్ 15 ప్రజాజ్యోతి :** ఏటూరు నాగారం మండల కేంద్రంలోని కొమరం భీమ్ జంక్షన్లో శనివారం ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన ప్రతిమకు ఘనంగా నివాళులు అర్పించారు. తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు చందా మహేష్ మాట్లాడుతూ, "పాతికేళ్ల వయస్సులోనే బిర్సా ముండా ఆంగ్లేయులపై పిడికిలి బిగించి ధైర్య–సాహసాలతో పోరాటం చేసిన గొప్ప వీరుడు. గిరిజనుల భూమి, నీరు, అటవీ హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన త్యాగాలు నేటికీ ఆదర్శప్రాయాలు" అని పేర్కొన్నారు. ఆయనతో పాటు అనేక గిరిజన వీరుల గాథలను వెలుగులోకి తేవడం, వారి సేవలను స్మరించుకోవడం సమాజం ప్రతి తరానికి అవసరమని అన్నారు. అలాగే, శతాబ్దాలుగా ఆదివాసీలు న్యాయం, స్వేచ్ఛ కోసం చేసిన పోరాటాల గురించి మాట్లాడుతూ, తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా గిరిజన వీరులు స్వాతంత్ర్యం కోసం, సంప్రదాయాల పరిరక్షణ కోసం విశేషంగా పోరాడారని గుర్తుచేశారు. ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొటె రవి మాట్లాడుతూ 1875 నవంబర్ 15న జన్మించిన బిర్సా ముండా జర్మన్ మిషన్ స్కూలులో విద్యనభ్యసించి పాశ్చాత్య చరిత్ర ద్వారా బ్రిటిష్ పాలకుల అణచివేత గురించి అవగాహన పొందారని తెలిపారు. 1894లో ఆంగ్లేయుల దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించిన ఆయన, 1899లో సాయుధ పోరాటం చేపట్టి అనేక ఠాణాలు, భూస్వాముల ఇళ్లు, ఆస్తులను ధ్వంసం చేసి బ్రిటిష్ పాలకులకు సింహస్వప్నమయ్యారని అన్నారు. 1900 జూన్ 9న జైలులో తుదిశ్వాస విడిచిన బిర్సా ముండా పేరు ఆదివాసీ సమాజాల్లో నేటికీ పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. అదే సమయంలో, విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక వసతులు, భూ హక్కుల విషయంలో ఆదివాసీలు నేటికీ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బిర్సా ముండా గాథలు పాఠ్యాంశాల్లో భాగం కావాలని, ఆదివాసీ ప్రాంతాల్లో స్వయం నిర్ణయాధికారాన్ని ప్రభుత్వం కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమరం లక్ష్మీకాంత, ఆదివాసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు చేరుకుల ధర్మయ్య, ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు అన్నవరం వెంకటేశ్వర్లు, తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి కాపుల సమ్మయ్య, మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు పొడిశెట్టి అనసూయ, తుడుందెబ్బ నాయకులు మడప వెంకటేష్, చందా గణేష్,కోటేశ్వర రావు, మల్లెల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాట్రపెల్లి అంగన్వాడి కేంద్రంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**గాయపర్తి నవంబర్ 15 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలో శుక్రవారం మాజీ ప్రధాని స్వర్గీయ జవహార్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి విద్యార్థులకు మిఠాయిలను వినిపించి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జవహర్లాల్ నెహ్రూ కు పిల్లలంటే ఇష్టమని కాబట్టి ఆయన జన్మదిన ము రోజున బాలల దినోత్సవంగా జరుపుకుంటామని అన్నారు. కార్యక్రమంలో సిడిపిఓ డెబోర, సూపర్వైజర్ మాధవి లత, అంగనవాడి టీచర్ యాకూబ్, రమా దేవి, పద్మ, తల్లులు భవాని ,శ్వేత, స్రవంతి ,మమత స్వాతి, సాత్విక ఆశా వర్కర్లు దేవకమ్మ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## నవభారత నిర్మాణం కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్

**– యూనిటీ మార్చ్ పాదయాత్రను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా**




**జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 15 (ప్రజాజ్యోతి) :** నవభారత నిర్మాణం కోసం నిరంతరం కృషి చేసిన మహా వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని, ఆయన అడుగుజాడలలో ప్రతి ఒక్కరు పయనించాలని జిల్లా కలెక్టర్ రిజ్వన్ బాషా షేక్ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని శనివారం జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్క్ ఆవరణంలో కేంద్ర యువజన సర్వీసులు, క్రీడ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, మేరా యువ భారత్ వరంగల్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వన్ బాషా షేక్ హాజరై సర్దార్ వల్లభాయ్ పటేల్, భరతమాత చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి, ఐక్యత పాదయాత్ర ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశంలో స్వేచ్ఛ కోసం తపించేవారని, ఎన్ని భాషలు మాట్లాడిన ఎన్ని ప్రాంతాలు ఉన్న మనమందరం ఒకటేనని చాటి చెప్పేవారని వివరించారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా సంస్థానాలుగా విడివిడిగా ఉన్న దేశాన్ని ఒక్కటి చేయడంలో సర్దార్ పటేల్ కృషి చేశారన్నారు. భారత దేశ ప్రజల్ని చైతన్యపరిచి ఏకతాటిపై నడిపించిన మహనీయుడని కొనియాడారు. ప్రజలు ఆయన ఆశయ సాధన కోసం పని చేయాలన్నారు. భారతదేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చడానికి ప్రతి పౌరుడు దేశీయ ఉత్పత్తులను ఉపయోగించుకోవాలని, దేశానికి సహకరించాలని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిచే ఐక్యత (ఆత్మ నిర్భర్భారత్) ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా మేరా యువభారత్ వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ మాట్లాడుతూ యువజన వ్యవహారాల, క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం మేరా యువ భారత్ ఆధ్వర్యంలో యూనిటీ మార్చ్ 2025" అనేది సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని నిర్వహించబడే ఒక కార్యక్రమం అని అన్నారు. ఈ మార్చ్, ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ స్ఫూర్తిని జరుపుకుంటూ దేశ ఐక్యతను చాటి చెబుతుందని అన్నారు. ప్రతీ జిల్లా వ్యాప్తంగా యూనిటీ మార్చ్ నిర్వ హించడం జరుగుతుందనీ దీనిలో భాగంగా శనివారం జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించు కోవడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్, మేరా యువభారత్ వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, జనగామ ఆర్డీవో గోపీరామ్, ఎమ్మార్వో హుస్సేన్, మేర భారత్ జనగామ వాలంటీర్ హరీష్, నామినేటెడ్ సభ్యులు రమేష్ అంజిరెడ్డి, శశిదర్ రెడ్డి, సూపరిండెంట్ బానోతు దేవిలాల్ మై భారత్ వాలంటీర్లు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, ఎన్ఎస్–ఎస్ వాలంటీర్లు, ఎన్సిసి వాలంటీర్లు, మహిళా సంఘ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సుమారు 1000 మందికి పైగా విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీహార్ ప్రజలు కాంగ్రెస్కు తగిన బుద్ధిచెప్పారు..

**– బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు చీమల బిక్షపతి**



**పర్వతగిరి, నవంబర్ 15 (ప్రజాజ్యోతి) :** బీహార్ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్కు తగిన బుద్ధిచెప్పారని పర్వతగిరి బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు చీమల బిక్షపతి అన్నారు. శనివారం రోజు మండల బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్లో విజయోత్సవ సంబరాలు జరిపారు. బానాసంచా పేల్చి, స్వీట్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా చీమల భిక్షపతి మాట్లాడుతూ బీహార్ విజయం ప్రధాన మోదీ మార్క్ విజయమని పేర్కొన్నారు. ఆయన పనితీరుకు ఇదే ప్రత్యేక నిదర్శనమన్నారు. దేశ ప్రజలు మోదీతోనే ఉన్నారనే సంకేతాన్ని అందించారన్నారు. ఆ రాష్ట్రంలో కేంద్రం చేసిన అభివృద్ధే గెలుపునకు పునాది అన్నారు. ఎన్నికల పోల్స్ను పూర్తి విరుద్ధంగా బీజేపీ గెలిచిందంటే కేవలం మోదీ చర్యలే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బత్తిని దేవేందర్, బీజేపీ యువమోర్చ మండల అధ్యక్షులు గొల్లపెల్లి సంతోష్ కుమార్, మండల నాయకులు పాయిలి యాకన్న, వీరాస్వామీ, సంపత్, సుధాకర్, వెంకటేష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 25న చలో కరీంనగర్ టిఎంకెఎంకెఎస్ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

**– టిఎంకెఎంకెఎస్ రాష్ట్ర కార్యదర్శి : మునిగెల రమేష్**



**జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 15 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం జనగామ జిల్లా కమిటీ సమావేశం శనివారం జిల్లా కేంద్రంలో జిల్లా ఉపాధ్యక్షుడు వడపల్లి రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి మునిగెల రమేష్ హాజరై మాట్లాడుతూ ఈనెల 25 నుండి 27వ తేదీ వరకు కరీంనగర్ పట్టణ కేంద్రంలో తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర నాలుగో మహాసభలు జరుగుతాయని మొదటి రోజు మత్స్యకారులతో భారీ ప్రదర్శన బహిరంగ సభ ఉంటుందని ఈ బహిరంగ సభకు జిల్లాలో ఉన్న మత్స్యకారులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఒక లక్ష సభ్యత్వంతో మత్స్యకారుల సమస్యల పరిష్కారానికై నిరంతరం పోరాటం చేస్తున్న సంఘం టిఎంకెఎంకెఎస్ అని అన్నారు. మహాసభల్లో గత మూడు సంవత్సరాల పోరాట అనుభవాలను భవిష్యత్తు ఉద్యమ కర్తవ్యాలను తీసుకొని ముందుకెళ్తామని తెలిపారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా గలిగిన మత్స్యకారులు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. మత్స్యకారుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మత్స్యకారులను చిన్నచూపు చూస్తుందని దేశానికి సంపద సృష్టించడంలో మత్స్యకార శ్రామికులు కృషి చేస్తున్నారని వారి శ్రమకు తగ్గట్టుగా ప్రభుత్వాలు వాళ్ల సంక్షేమాన్ని బడ్జెట్లో ఖర్చు చేయడం లేదని అన్నారు. మత్స్యకారులు అట్టడుగునా ఉంటూ తినడానికి తిండి లేక ఉండటానికి ఇండ్లు లేక జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. వైద్యానికి డబ్బులు అందక అనేక మంది మత్స్యకారులు చనిపోతున్నారని సరియైన విద్య లేక చదువుకోవడంలో వెనుకబాటుగానే ఉన్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక మత్స్య సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్సి డిసి, ఎన్ ఎఫ్ డిబి ద్వారా ప్రత్యేక రుణ సౌకర్యం సొసైటీలకు కల్పించాలని డిమాండ్ చేశారు. మత్స్య పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత చేప పిల్లల పథకం మత్స్యకారులకు నిరుపయోగంగానే మారుతుందని, ఈ నవంబర్ నెలలో చేప పిల్లలు పోస్తే ఎలా పెరుగుతాయో ప్రభుత్వ పెద్దలు అధికారులే చెప్పాలని ప్రశ్నించారు. ఈ చలిలో పిల్లలు పోస్తే పెరగడానికి అవకాశాలు లేవని మార్చి వరకు చెరువులలో నీరు తగ్గుతుందని పోసిన చేప పిల్లలు పావు కిలో కంటే ఎక్కువ అయ్యే అవకాశం లేదని అన్నారు. అందుకోసమే మత్స్య కార్మిక సంఘంగా గత పది సంవత్సరలుగా ఉచిత చేప పిల్లలు వద్దు సొసైటీలకు నగదు బదిలీ చేయాలని పోరాటం నిర్వహిస్తుందని, కానీ ప్రభుత్వం పెడనచెవిన పెడుతుందని మండిపడ్డారు. ఇప్పటికైనా ఆ పథకాన్ని మార్చి సొసైటీలకు నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు దాటిన మత్స్యకారులకు పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని మహిళా సొసైటీలకు ఒక సొసైటీకి 20 లక్షల చొప్పున రుణ సౌకర్యం కల్పించాలని మండల జిల్లా కేంద్రంలో అధునాతన చేపల మార్కెట్లు ఏర్పాటు చేయాలని చేపలకు మద్దతు ధర కల్పించాలని కోరారు. సమావేశ అనంతరం మహాసభల పోస్టర్ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు దుసరి నాగరాజు, నాయిని రామస్వామి, దండు కుమార్, ఉపాధ్యక్షుడు కాటా కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు, నాయకులు పిట్టల శంకర్, మెరుగు వెంకటేష్, దుసరి భాస్కర్, గంగరబోయిన మల్లేష్, దుసరి శివకృష్ణ, చొప్పరి రాజు, ఉప్పరు రాజు, పండుగ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముంపుకు గురౌతున్న ఎస్సీ కాలనీని సమస్యను పరిష్కరించాలి

## స్థానిక ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ ఎస్సీ కాలనీ సందర్శించాలి

## గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్, వెటర్నరీ సెంటర్ ఏర్పాటు చెయ్యాలి

మోత్కూర్ నవంబర్ 15 (ప్రజాజ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ ముంపునకు గురౌతున్న పాలడుగు ఎస్సీ కాలనీని స్థానిక ఎమ్మెల్యే, మరియు జిల్లా కలెక్టర్, సందర్శించి వారి సమస్యలను పరిష్కరించాలని, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జాహంగీర్ డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక కుటుంబ సర్వే సందర్భంగా మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలో ఆయన పాల్గొని ఎస్సీ కాలనీని సందర్శించారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ. పాలడుగు గ్రామంలోని పెద్ద చెరువు నిండి అలుగు పోస్తే, ఎస్సీ కాలనిలోకి నీరు వస్తుందని, ఇండ్లలో జాలు నిమ్ము ఉండటంతో క్రిమికీటాకాలు ఇండ్లలోకి వచ్చే అవకాశం ఉందని అన్నారు. దాంతో ప్రజలు అనారోగ్యం పాలయ్యే ప్రమాదం కూడ ఉందని, వెంటనే స్థానిక ఎమ్మెల్యే మరియు జిల్లా కలెక్టర్ ఎస్సీ కాలనీని సందర్శించి వారికి తగిన న్యాయం చెయ్యాలని కోరారు. గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్, మరియు వెటర్నరీ సెంటర్ ను ఏర్పాటు చెయ్యాలని, దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్న గ్రామాలలో పాలక వర్గాలు లేక పారిశుధ్యం, మంచినీరు, వీదిలైట్లు, లాంటి అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి, వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు, బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి, గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు, కొంపల్లి ముత్తమ్మ, ఆత్మకూర్ మండల కార్యదర్శి, వేముల బిక్షం, బోడ హన్మంతు, గ్రామ శాఖ కార్యదర్శి, పిట్టల చంద్రయ్య, కొంపల్లి గంగయ్య, చింతకింది సోమరాజు, వద్దేపల్లి లక్ష్మణ్, నాయకులు కొంపల్లి నర్సయ్య, కొంపల్లి బిక్షమయ్య, కొంపల్లి ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ గెలుపు బిఆర్ఎస్ అహంకారానికి చెంపపెట్టు

## ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు సొంతింటి కల సాధ్యం

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సామెల్

తుంగతుర్తి, నవంబర్ 15,(ప్రజా జ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వానికి మద్దతుగా ప్రజలు చక్కని తీర్పు ఇచ్చారని జూబ్లీహిల్స్ గెలుపు బిఆర్ఎస్ పార్టీకి చెంప పెట్టని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. శనివారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి ఆశీర్వదించారు. అనంతరం మండల కేంద్రంలో నిర్మిస్తున్న గ్రామపం చాయతీ నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించి మీడియాతో మాట్లాడారు.ఫామ్ హౌస్ కు పరిమిత మైన కేసీఆర్ ను నమ్ముకుంటే ఏం జరుగుతుందో జూబ్లీహిల్స్ ప్రజలు నిరూపించారని, ఈ గెలుపు కల్వకుంట్ల కుటుంబానికి, బిఆర్ఎస్ పార్టీకి చెంప పెట్టని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారనీ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ నాయకులు, కల్వకుంట్ల కుటుంబ సభ్యులు చేసిన దౌర్జన్యాలను దృష్టిలో పెట్టుకుని ప్రజలు సరైన తీర్పు ఇచ్చారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం ఇదే తీర్పుల పునరావృత్తవ అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను జీర్ణించుకోలేక బిఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీదే విజయం అని ఎమ్మెల్యే అన్నారు. నిన్న కంటోన్మెంట్లో, నేడు జూబ్లీహిల్స్ లో, రేపు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వరుస ఘన విజయాల్ని సాధిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సందు వినోద్ మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన నివాసానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించి రూ .5000 ల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, ఎంపీడీవో శేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు, సంవిధాన్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, రేగటి రవి, పెద్ద బోయిన అజయ్,దాయం ఝాన్సీ రాజిరెడ్డి, రేగటి వెంకటేష్,దాసరి శ్రీను, కలకోట్ల మల్లేష్, రాములు, శంకర్, సుమన్, రామ్ సింగ్, గంగరాజు బొంకూరి రంజిత్, భాష బోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





# మీ వేగం మీ కుటుంబానికే కాదు.. మరో కుటుంబానికి దుఃఖాన్ని మిగులుస్తుంది

## రోడ్డు ప్రమాదాల నివారణపై యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ర్యాలీ.... వేగం వద్దు... ప్రాణం ముద్దు అంటూ నినాదాలు చేస్తూ విద్యార్థులచే ర్యాలీ...

తుంగతుర్తి, నవంబర్ 15,(ప్రజా జ్యోతి): ప్రయాణాల సమయంలో మీరు నడిపే వాహనాల అతి వేగం మీ కుటుంబానికే కాదు.. మరో కుటుంబానికి దుఃఖాన్ని మిగులుస్తుందని యూత్ కాంగ్రెస్ సూర్యపేట జిల్లా అధ్యక్షుడు అభినయ్ అన్నారు.శనివారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కోరుకుప్పల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన ర్యాలీలో పాల్గొని




మాట్లాడారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయ న్నారు. తల్లిదండ్రులు ఎట్టి పరిస్థితుల్లోను పిల్లలకు బైకులు ఇవ్వొద్దన్నారు. వేగం వద్దు... ప్రాణం ముద్దు అంటూ నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజమోహన్, అధ్యాపకులు పుల్లయ్య, గణేష్, సంవిధాన్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్ క్యాస్ట్రో, వివిధ మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శిగ నసీర్ గౌడ్, పసుల అశోక్ యాదవ్, షేక్. వలీ, చింతకుంట్ల హరీష్, మరికంటి వెంకటేష్, బొంకూరి రంజిత్, లకావత్ ప్రకాష్, అక్బర్, పవన్, జటంగి మహేందర్, అబ్దుల్, శ్రీకాంత్, మహేష్, నరేష్, వరుణ్, రామలింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కనకదుర్గమ్మ పాలకమండలి సభ్యుడు హరికృష్ణకు కోదాడలో ఘన స్వాగతం

## కనకదుర్గమ్మ ఆశీస్సులు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలపై ఉండాలి

కోదాడ టౌన్, నవంబర్ 15 (ప్రజా జ్యోతి): విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానం పాలకమండలి సభ్యులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాళికోట హరికృష్ణ కోదాడకు విచ్చేసిన సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తాళికోట హరికృష్ణ మాట్లాడుతూ కనకదుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులతో రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధిలో అగ్రభాగాన నిలిచి



ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీ బలంగా ఉందని నాయకులు, కార్యకర్తలు కష్టపడి పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు ముత్తినేని సైదేశ్వర రావు, ఓరుగంటి ప్రభాకర్ లు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురవయ్య, నరసయ్య, కృష్ణకాంత్, శ్రీనివాస్, వివేకానంద, శ్రీ వాస్తవ, గోపి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో తీరనున్న పట్టణ ప్రజల ఇక్కట్లు.. మొదలైన ఫ్లైఓవర్ నిర్మాణం పనులు

మిర్యాలగూడ, నవంబర్ 15,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ పట్టణ ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న బైపాస్ రోడ్ లో ఫ్లైఓవర్ నిర్మాణాలకు పనులు శనివారంమొదలయ్యాయి. తరచుగా అనేక ప్రమాదాలకు కారణం అవుతూ, ట్రాఫిక్ ఇక్కట్లను కలిపిస్తు పట్టణ ప్రజలకు ఇబ్బందికరంగా మారిన నార్కట్పల్లి-





అద్దంకి రహదారి బైపాస్ రోడ్ లో అనేక పర్యాయాలు ప్రమాదాలు జరిగి కొందరు చనిపోగా, ఎంతోమంది క్షతగాత్రులుగా మిగిలిపో యారు. ఈ క్రమంలో కొత్తగా ఎమ్మెల్యేగా ఎన్నికైన బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) బైపాస్ రోడ్ లో నాలుగు చోట్ల ఫ్లైఓవర్ నిర్మాణాలు చేపడతామంటూ హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం మంత్రి కోమటిరెడ్డి సహకారంతో గత సంవత్సరమే నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసినప్పటికీ, పలు సాంకేతిక కారణాలతో పనులు ఆలస్యం అయ్యాయి. దీంతో ప్రతిపక్ష పార్టీల నాయకులతో పాటు పట్టణ ప్రజల నుండి కూడా విమర్శలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రత్యేక చొరవ తీసుకొని సంబంధిత మంత్రి కోమటిరెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు పరిస్థితి వివరించి, నిధులు కేటాయించడం తోపాటు, పనులకు అన్ని రకాల క్లియరెన్స్ తీసుకురావడంతో పనులు ప్రారంభించినట్లు నేషనల్ హైవే అథారిటీ అధికారులు తెలిపారు. శనివారం నంది పహాడ్ రోడ్ లో ఫ్లైఓవర్ ఏర్పాటు చేయనున్న ప్రదేశం వద్ద అధికారులు మార్కింగ్ చేసి రోడ్డు పరిసరాలను పరిశుభ్రం చేశారు.ఎట్టకేలకు పట్టణంలో ట్రాఫిక్ టిక్కెట్లు తొలగ ఉండడంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మిర్యాలగూడను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుదామంటూ

## కార్మికుడిగా మారి, కార్మికులతో కలిసి పనిచేసిన సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

మిర్యాలగూడ,నవంబర్ 15,( ప్రజాజ్యోతి ): నల్గొండ జిల్లా మిర్యాలగూడను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చి దిద్దేందుకు ప్రతి కార్మికుడు బాధ్యతగా పనిచేయాలని సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కోరారు.శని వారం మిర్యాలగూడలో పట్టణ పరిశుభ్రతపై స్పెషల్ డ్రైవ్ ను నిర్వహించారు. ఈ డ్రైవ్ లో సబ్ కలెక్టర్ కార్మికుడి యూనిఫామ్ ధరించి కార్మికులతో కలిసి ఆయన పారిశుధ్య పనుల ను చేపట్టారు.ఈసందర్భం గా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడమున్సిపాలిటీ పరిధిలో గల్లడ్రైనేజీల పూడికలనుతీయించడం తోపాటు పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కు సూచించారు. పట్టణ ప్రజలు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఇంటిలోని చెత్తను మున్సిపాలిటీ వారికి అందించి, పరిసరాల పరిశుభ్రత పై మన భాగస్వామ్యాన్ని అందించాలని కోరారు. మున్సిపాలిటీలో పనిచేసే ప్రతి కార్మికుడునిబ ద్ధతతో పనిచేయాలని అందుకు అధికారులు సైతం కార్మికు లతో స్నేహపూర్వకంగా మెలుగుతూ వారి విధుల పట్ల గౌరవాన్ని కలిగిం చాలని కోరారు.పారిశుధ్య కార్మికులు చేస్తున్న పనులతోనే తామందరం ఆరోగ్యంగా ప్రతినెల రెండు శనివారంలు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టి పారిశుధ్యం పనులు చేపట్టి పట్టణాన్ని శోభాయ మానంగా తీర్చిది ద్దాల్సిన అవసరం ఉందన్నారు.ఈకార్యక్ర




ఉంటున్నామని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలనిఅధికారులకు సూచించారు. స్వచ్ఛ మిర్యాలగూడ కోసం మంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ,అధికారులు శ్వేత తదితరులు ఉన్నారు.

# నేడు జరిగే పి.డి.ఎస్.యు డివిజన్ మహాసభను జయప్రదం చేయండి.

## పుల్లూరి సింహాద్రి పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు


కోదాడ టౌన్,నవంబర్ 15 (ప్రజా జ్యోతి): కోదాడ పట్టణంలో నేడు జరిగే పి.డి.ఎస్.యు కోదాడ డివిజన్ 23వ మహాసభలను విజయవంతం చేయలని కోదాడ పట్టణంలోని ఎమ్మెస్ జూనియర్ కళాశాలలో పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి మాట్లాడుతూ ఉస్మానియా అరుణ తార జార్జిరెడ్డి, జంపాల అందించిన స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై, స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్, ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై, సమస్యలపై నిరంతరం అలుపెరుగని ఉద్యమాలు నిర్వహిస్తున్నటువంటి పిడిఎస్యు కోదాడ డివిజన్ 23వ మహాసభను కోదాడ పట్టణంలో నిర్వహించుకో బోతుందని తెలిపారు. ఈ డివిజన్ మహాసభకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభలో గత ఉద్యమాల సమీక్షించుకొని భవిష్యత్తు ఉద్యమాలను రూపొందించుకోబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఖీ, రాకేష్, కుమార్, ఉమేష్, సురేష్, రిషి, వివేక్, సైదులు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.




# ఆర్థిక సహాయం అందజేసిన

## మాజీ కౌన్సిలర్ అనిల్


భువనగిరి,నవంబర్ 15 (ప్రజాజ్యోతి) భువనగిరి పట్టణం లోని అర్బన్ కాలనీ.1వవార్డ్ కి చెందిన మనిషి కీ"శే "బాషపల్లి ఆగమయ చారి,గత కొద్ది రోజుల,నుండి అనారోగ్యం తో బాధపడుతూ చనిపోవడం జరిగింది.విషయం తెలిసిన వెంటనే,మాజీ కౌన్సిలర్ జిల్లా గ్రంధాలయం డైరెక్టర్ పోలిశెట్టి అనిల్ కుమార్ వెళ్లి మృత దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు పోలిశెట్టి ఫౌండేషన్ ద్వారా 5000/- ₹ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ భవిష్యత్ లో వారి కుటుంబనికి అన్ని విధాలుగా అండగా ఉంటా మని తెలియ జయడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో నర్సింహా చారి నరేష్. అభినేయ.రమేష్ బాలు తదితరులు పాల్గొన్నారు.

# పటేల్ గూడెం లో గ్రామసభ.

ఆలేరు ,నవంబర్ 15 (ప్రజా జ్యోతి); యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం పటేల్ గూడ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2026_ 2027 సంవత్సరంలో చేపట్టిన పనులకు గాను శనివారం గ్రామసభ నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి మండల ఏపీఓ అరుణకుమారి హాజరై మాట్లాడుతూ గ్రామ సభలో గుర్తించిన పనులకు ప్రతి ఒక్కరూ ఆమోదం తెలిపి పనులు ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రామచంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి మీనా, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు

# దడిపల్లి నర్సమ్మ మృతికి సంతాపం తెలిపిన


## సిపిఎం జిల్లా కార్యదర్శి - ఎండీ జాహంగీర్

మోత్కూర్ నవంబర్ 15 (ప్రజా జ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు, మండల, కమిటీ సభ్యులు, దడిపల్లి ప్రభాకర్, మాతృమూర్తి దడిపల్లి నర్సమ్మ, (78) శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఆమె మృతికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జాహంగీర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు, బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, ఆత్మకూర్ మండల కార్యదర్శి, వేముల బిక్షం, శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, చింతకింది సోమరాజు, కొంపల్లి గంగయ్య వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపాన్ని, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# నూతన వధూవరులకు ఎమ్మెల్యే సామెల్ ఆశీర్వచనం

తుంగతుర్తి, నవంబర్ 15,(ప్రజా జ్యోతి): తుంగతుర్తి మండల పరిధిలోని బండ రామారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పోడేటి యాదగిరి-నర్సమ్మ కుమారుడు విజయ్ కుమార్ వివాహ మహోత్సవం మండల కేంద్రంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో శనివారం జరిగింది. ఈ వివాహ వేడుకకు ఎమ్మెల్యే మందుల సామెల్ స్థానిక నాయకులతో కలిసి హాజరై నూతన వధూవరులు విజయ్ కుమార్ -మానస లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.



ఎమ్మెల్యే వెంట డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్,జిల్లా నాయకులు రేగటి రవి, వెంకటేష్, మాచర్ల అని,దాసరి శ్రీను, కలకోట్ల మల్లేష్, ఆకారపు ఎల్లయ్య, తదితరులు ఉన్నారు.

## కోనాపూర్ పాఠశాలలో బాలిక సాధికారత, యువజన సంరక్షణ క్లబ్ ఏర్పాటు




**కమ్మర్‌పల్లి నవంబర్ 15,ప్రజా జ్యోతి.** సమగ్ర శిక్షణ అధికారుల ఉత్తర్వుల మేరకు కమ్మర్ పల్లి మండలం కోనాపూర్ పాఠశాలలో బాలికా సాధికారత మరియు యువజన సంరక్షణ క్లబ్ ఏర్పాటు చేసినట్లు ప్రధానోపాధ్యాయులు చౌడరపు రాంప్రసాద్ తెలిపారు. క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలలో కౌమారదశ లో విద్యార్థులలో వచ్చే మార్పులు, ఆరోగ్యం పరిశుభ్రత, ఆర్థిక అక్షరాస్యత, న్యాయ అక్షరాస్యత, డ్రగ్స్ వ్యతిరేక పోరాటం, మానసిక ఆరోగ్యం, స్వీయ రక్షణ, జీవన నైపుణ్యాలు, కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు నిర్వహిస్తారని, సైబర్ సేఫ్టీ,బాల్య వివాహాలు నిరోధం మొదలైన కార్యక్రమాలు స్థానిక కమ్మర్పల్లి పోలీస్ స్టేషన్ సహకారంతో ఏర్పాటు చేస్తారని తెలిపారు. అలాగే పాఠశాలలో వివిధ సమస్యలు తెలియజేయడానికి విద్యార్థులకు కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేస్తారని, ప్రతి శుక్రవారం అందులోని సమస్యలకు పరిష్కారాలను సూచిస్తారని , జిల్లా అధికారులు, వివిధ రంగాల్లో ప్రావీణ్యం పొందిన వారు గెస్ట్ లెక్చర్లు ఏర్పాటు చేస్తారని తెలిపారు. క్లబ్ కన్వీనర్ గా రామకృష్ణ, మహిళా మెంబర్ గా గీత, సభ్యులుగా హర్షిత్, మోక్ష, గౌతం, రశ్మిత, శ్రీశాంత్, అక్షిత, హీరా రామ్ , వర్షిని, రీశ్వంత్, రిత్విక సంవత్సరం పాటు సేవలందిస్తారని తెలిపారు.

## కొనసముందర్‌లో ఉచిత క్షయ వ్యాధి క్యాంపు



**కమ్మర్ పల్లి నవంబర్ 15, (ప్రజా జ్యోతి).** జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం లో భాగంగా ఉచిత ఆరోగ్య నిర్ధారణ శిబిరం నిర్వహించారు. శనివారం కోనసముందర్ గ్రామ పంచాయతీ ఆవరణలో చౌట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. తేమడ, బీపీ, దగ్గు, దమ్ము వంటి ప్రాథమిక పరీక్షలతో పాటు ఎక్స్‌రే పరీక్షలను కూడా వైద్య బృందం చేపట్టింది.క్షయ వ్యాధి నిర్మూలన కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హెల్త్ క్యాంపులను నిర్వహిస్తున్నదని రక్త పరీక్షలు చేసి రోగులకు ఉచిత మందులు పంపిణీ చేశామని టీబీ సూపర్వైజర్ గౌసుద్దీన్ తెలిపారు.రెండు వారాలకుపైగా దగ్గు ఉన్నవారు వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అమృత,ఎం.ఎల్.హెచ్.పి దుర్గారాణి,గ్రామ పంచాయతీ కార్యదర్శి బట్టు శ్రీనివాస్,ఆశా వర్కర్లు సత్యగంగు, సుజాత,సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి








**నిజామాబాద్ రూరల్: నవంబర్, 15 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలంలోని తూంపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను శనివారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే యూకేజీ పిల్లలను గ్రామస్తులు కట్టుబడి చేసి గవర్నమెంట్ పాఠశాలకు పంపాలని నిర్ణయించడం జరిగింది. ప్రధాన ఉపాధ్యాయుడు పూసల శంకర్ ను తరగతి గదులు విద్యార్థుల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక పాఠశాలలో సరైన గదులు లేకపోవడంతో విద్యార్థులు నెలపైన కూర్చుంటున్నారని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తో ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఫోన్ లో మాట్లాడారు. వెంటనే తగు చర్యలు తీసుకొని విద్యార్థులకు తరగతి గదిని కేటాయించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట సిరికొండ మండల అధ్యక్షుడు బాకారం రవి, డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి, గొల్ల ఎర్రన్న, నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంపల్లి మహేందర్, ప్రధాన ఉపాధ్యాయుడు శంకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు లక్ష్మణ్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## భైరవపూర్‌లో సైబీరియన్ కొంగలు




**నిజామాబాద్ రూరల్: నవంబర్, 15 (ప్రజాజ్యోతి)** నిజామాబాద్ జిల్లాలో సైబీరియన్ కొంగలు సందడి చేశాయి. మోపాల్ మండలం భైరవపూర్ లోని కుంటల్లో శుక్రవారం కొండలు అటూ ఇటూ తిరుగుతూ కనిపించాయి. కొంగలు వాతావరణానికి తగినట్లు వలస వెళుతుంటాయి. అలాగే ఇక్కడికి వచ్చినట్లు స్థానికులు తెలిపారు. అవి కొత్తగా కనిపించడంతో అక్కడున్నవారు వాటిని తమ ఫోన్లలో బంధించారు ఇలాంటి కొంగలను చూడడం ఇదే మొదటిసారి అంటున్నారు.

# మాలవత్ పూర్ణ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి





**నిజామాబాదు రూరల్: నవంబర్, 15 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలంలోని పాకాల గ్రామానికి చెందిన ఎవరెస్ట్ అధిరోహించి తెలంగాణకు పేరు ప్రఖ్యాతలు నిలిచిన పాకాల గ్రామానికి చెందిన మాలవత్ పూర్ణ కుటుంబంలో దుఃఖ సంచారం నెలకొంది. పూర్ణ తండ్రి మాలవత్ దేవదాస్ నాయక్ ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన సంగతి తెలిసిందే. పూర్ణ విజయం వెనుక ఉన్న ప్రధాన బలం ధైర్యం నింపిన వ్యక్తి అయిన తండ్రి శనివారం ఆయన దశదిన కార్యక్రమం నిర్వహించారు. ఈ విషయం తెలిసిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి శనివారం పూర్ణ కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. మాలవత్ దేవదాస్ నాయక్ చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పూర్ణతో పాటు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, పూర్ణ కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం వచ్చేలా కృషి చేస్తానని, అలాగే దేవదాస్ నాయక్ ఆసుపత్రి చికిత్సకు సంబంధించిన ఖర్చులు ప్రభుత్వం ద్వారా పొందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాకారం రవి, జిల్లా డిసిసి కార్యదర్శులు వెల్మ భాస్కర్ రెడ్డి, గొల్ల ఎర్రన్న, రూరల్ యూత్ అధ్యక్షుడు తూంపల్లి మహేందర్, జిల్లా యువ నాయకుడు ఉమ్మాజీ నరేష్, డిచ్పల్లి ఇందల్వాయి అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్, నవీన్ గౌడ్, మండల బంజర సేవా సంఘం అధ్యక్షుడు రూప్సింగ్ నాయక్, శివాజీ నాయక్, బాల్రాజ్ నాయక్, ప్రవీణ్, సీనియర్ నాయకుడు దేగాం సాయిలు, మహేందర్, ప్రధాన కార్యదర్శి బాకారం సంతోష్, యూత్ ఉపాధ్యక్షుడు జీవన్, మొట్టల రామ్, నల్ల బుచ్చన్న, శ్రీధర్, కిషోర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో మహిళల కథలు - వికాసం విస్తృతి వైవిధ్యంపై సదస్సు






**నిజామాబాద్ రూరల్: నవంబర్, 15 (ప్రజా జ్యోతి)** తెలంగాణ విశ్వవిద్యాలయంలో సాహిత్య అకాదెమీ, తెలుగు అధ్యయన శాఖ ఆధ్వర్యంలో "తెలంగాణ మహిళల కథలు – వికాసం, విస్తృతి, వైవిధ్యం" అనే అంశంపై శనివారం తెలంగాణ విశ్వవిద్యాలయంలో సింపోసియం నిర్వహించడం జరిగింది.ఈ సదస్సుకు సాహిత్య అకాదెమీ బెంగుళూరు శాఖ కార్యక్రమ నిర్వాహకులు చంద్రశేఖర రాజు.టి.ఎస్. స్వాగతోపన్యాసం పలికారు. తెలంగాణ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల డీన్, సదస్సు నిర్వాహకులు ఆచార్య కరిమిండ్ల లావణ్య ప్రారంభోపన్యాసంలో అందరిని ఉత్సాహపరుస్తూ ఉపన్యాసించారు. మొత్తం ప్రపంచంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ఎంతో ప్రభావం చూపించిందని, రైతాంగ పోరాటమే తెలంగాణ మహిళలు కథలు రచించడానికి ప్రేరణ ఇచ్చిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆచార్య కరిమిండ్ల లావణ్య రచించిన సాహితీ కిరణాలు అనే సాహితీ కిరణాలు (విమర్శన వ్యాసా లు అనే సంపుటిని ఎస్వీ సత్యనారాయణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ప్రారంభ సమావేశంలో సాహిత్య అకాదెమీ జనరల్ కౌన్సిల్ సభ్యులు ఆచార్య ఎస్వీ. సత్యనారాయణ అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ తెలంగాణ మూలాలు తెలంగి, తెలుగు నుండి వచ్చాయన్నారు. తెలంగాణ తొలితరం కథకులుగా వట్టికోట ఆళ్వారుస్వామి నిలుస్తారని తెలిపారు.మొదటి సమావేశానికి తెలుగు అధ్యయన శాఖ ఆచార్యులు పి. కనకయ్య అధ్యక్షత వహిస్తూ తెలంగాణలో మాత్రమే కాదు తెలుగు సాహిత్యంలోనే ఎంతో మంది స్త్రీలు చరిత్రలో నిలిచిపోయారని, వారి జీవితాలను ఆధారంగా చేసుకుని వారిపై కథలు, నవలలు వెలువడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఆచార్య వంగరి. త్రివేణి తొలి తరం కథలు (1956 వరకు) అనే అంశం పైన పత్ర సమర్పణలో తొలితరం తెలంగాణ కథల గురించి ప్రారంభం నుండి 1956 వరకు వెలువడిన కథలను గురించి పేర్కొన్నారు. తెలుగు సాహిత్యంలోనే తొలి కవయిత్రిగా మొల్ల కనిపిస్తుంది అని చెప్పారు. కానీ ఆమె కంటే ముందే కుప్పాంబిక రచనలు చేసిందని పేర్కొన్నారు. కథా సాహిత్యానికి గురజాడను ఆద్యుడుగా పేర్కొంటారు కానీ ఆయనకంటే ముందే తెలంగాణ ప్రాంతం నుండి కథలు వెలువడ్డాయని పేర్కొన్నారు. తెలుగులోనే తొలి కథా రచయిత బండారు అచ్చమాంబ నిలుస్తారని పేర్కొన్నారు. ఆంధ్రుల పరిపాలన మూలంగా తెలంగాణ సాహిత్యం వెలుగులోకి రాలేకపోయిందని వివరించారు. ఎన్. సంధ్యారాణి 1956 నుండి 1970 మధ్య సంధి యుగంలో నిలబడిన కథ సాహిత్యాన్ని గురించి పాత్ర సమర్పణ చేశారు. యశోద రెడ్డి అచ్చమైన తెలంగాణ భాషలో తెలంగాణ చరిత్రను సంస్థిని తెలిపేలా కథలు రాశారని చెప్పారు ఆనాటి కథలు స్త్రీ పురుష సంబంధాల గురించి కథలను ఎక్కువగా వచ్చాయని రూపుమాటి కుటుంబాలకు సంబంధించిన కథలను కూడా సంధి యుగంలో వెలువడ్డాయని పేర్కొన్నారు. ఎన్. రజిని తన పత్ర సమర్పణలో 1971 నుండి 1995 మధ్యకాలంలో విలువడిన కథల గురించి పాత్ర సమర్పణ చేశారు. రచయితలు పుట్టిన కాలాన్నే కాదు వారు చైతన్యం పొంది రచనలు చేసిన కాలాన్ని ప్రామాణికంగా చూడాలని వారి జీవితం కంటే కూడా వారి సాహిత్య జీవితం ఎలా ప్రారంభమైందనే విషయాలని ప్రామాణికంగా తీసుకొని వారి రచనకు ప్రోత్సాహం ఎక్కడ నుంచి లభించిందో దానినే మన సాహిత్యానికి పునాదిగా స్వీకరించాలని పేర్కొన్నారు. స్త్రీలు రచయితలుగా ప్రాచీర్యం పొందకపోవచ్చు కానీ వారి కథలలో వస్తువు మాత్రం ఎంతో వైవిధ్యంతో కూడుకొని ఉందని రాసిన కథా రచయితలు అందరూ కూడా అద్భుతమైన కథల వివరించాలని అందులో విప్లవకథలను కూడా విలువరించిన వారు ఉన్నారని పేర్కొన్నారు. వెల్దండి శ్రీధర్ తన పత్ర సమర్పణలో సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులను కేంద్రంగా చేసుకుని కథలు వెలువడ్డాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం భాష , సాహిత్యం కూడా విస్తృతంగా అభివృద్ధి చెందిందని, సామాజిక, సాంస్కృతికపరమైన మార్పును మనమంతా ఉద్యమం ద్వారా సాధించామని తెలిపారు. 2014 నుండి 2025 మధ్య కాలంలో సుమారు 56 మంది రచయిత్రులు ఆక్టివ్ గా కథలు రాస్తున్నారని ఈ సదస్సుకోసం వారు 108 కథలను పరిశీలించానని అందరూ అద్భుతమైన కథలు రాస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ కథా రచయిత్రులు అటు ఆనాడు తెలంగాణలో ఉన్న ఆధిపత్యాన్ని, ఇటు కుటుంబంలో స్త్రీలపై ఉన్న ఆధిపత్యాన్ని ఏక కాలంలో చిత్రిస్తూ కథలు రచించిన ఉద్యమకారులన్నారు. ఆంధ్ర ప్రాంత కథా సంపుటాలను వెలువరించిన కాలంలో ఆంధ్రులు తెలంగాణ ప్రాంతం నుండి వచ్చిన కథలను ఎక్కువగా స్వీకరించకుండా తెలంగాణ ప్రాంతం నుండి అనుకున్నంత స్థాయిలో సాహిత్యం వెలువడడం లేదనే విమర్శలు చేశారని పేర్కొన్నారు. అందుకు సమాధానంగానే 2013 నుండి సంగిశెట్టి శ్రీనివాస్, వెల్దండి శ్రీధర్ గార్లు కలిసి తెలంగాణ ప్రాంతం నుండి వెలువడుతున్న కథలలో ఉత్తమ కథలను స్వీకరించి కథా సంపుటాలను ప్రతి సంవత్సరం వెలువరిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ కోసం అమరులైన అమరవీరులమీద, నోట్ల మార్పిడి మీద, ఆర్టీసీ కార్మికుల ఆత్మహత్యలమీద కథలు, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహాలక్ష్మి పథకం క్రింద స్త్రీల ఉచిత బస్సు ప్రయాణాల మీద కథలు రావడం లేదని, ఇలాంటి ఇతివృత్తలను ఎన్నుకుని స్త్రీలే కథలు రాయాల్సిన ఆవశ్యకత ఉందని సందేశం ఇచ్చారు. రెండవ సమావేశంలో ఎం. దేవేంద్ర 1995 నుండి 2014 వరకు రెండు దశాబ్దాల కథానికలం గురించి పత్ర సమర్పణ చేశారు. 1995 తర్వాత తెలంగాణ కథాసాహిత్యంలో ఒక ప్రత్యేక అస్తిత్వ ఉద్యమాల ఉనికి కనిపిస్తుందని ప్రాంతీయ అస్తిత్వ చైతన్యం, మన భాష, మన యాస, మన సంస్కృతి వంటి వాటిని తెలంగాణ కథా రచయిత్రులు వస్తువులుగా స్వీకరించి తమ కథా రచన చేశారని వివరించారు. ముగింపు సమావేశానికి ప్రముఖ రచయిత్రి, విమర్శకులు ఆచార్య ముదిగంటి సుజాత రెడ్డి విచ్చేసి తెలంగాణ కథ ప్రారంభ దశ నుండి వికాస దశకు చేరుకున్న సందర్భాన్ని, స్త్రీల కథా రచనకు బీజాలుగా నిలిచిన సందర్భాలను పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ విశ్వవిద్యాలయ విద్యార్థినీ, విద్యార్థులు నిజామాబాద్ జిల్లాలోని వివిధ పాఠశాలలు, కళాశాలల నుండి తెలుగు భాషోపాధ్యాయులు, సాహిత్యాభిమానులు హాజరయ్యారు.

## బ్రేక్‌ఫాస్ట్ ప్రారంభించిన సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్



**ప్రజా జ్యోతి నవంబర్ 15 నిజామాబాద్ జిల్లా** జక్రాన్ పల్లిమండలం తొర్లికొండ గ్రామంలో సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో పౌష్టికాహార కార్యక్రమాన్ని శనివారం నాడు ప్రారంభించారు. గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రతిరోజూ ఉదయాన్నే ఉచితంగా బ్రేక్‌ఫాస్ట్ అందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. గ్రామ పాఠశాల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో పెద్దఎత్తున విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు. పిల్లల్లో పోషకాహార లోపాన్ని తగ్గించడం, ఆరోగ్యాన్ని మెరుగుపరచడం తమ ప్రధాన ధ్యేయమని సత్య సాయిఅన్నపూర్ణ ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు. పిల్లలకు రోజూ ఇడ్లి, ఉప్మా, ఖిచిడీ, దళియా వంటి పౌష్టికాహారంతో కూడిన అల్పాహారం అందించేందుకు ప్రత్యేక మెనూ రూపొందించినట్లు ట్రస్ట్ వర్గాలు వివరించాయి. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామాల్లోని విద్యార్థుల ఆరోగ్యం, చదువుపై మంచి ప్రభావం చూపుతాయని అభినందించారు. స్థానిక ఉపాధ్యాయులు కూడా ఈ సేవా కార్యక్రమాన్ని స్వాగతిస్తూ, పిల్లలు ఆరోగ్యంగా ఉంటే హాజరు శాతం, చదువు ఫలితాలు మరింత మెరుగుపడతాయని అభిప్రాయపడ్డారు. గ్రామంలో ప్రారంభమైన ఈ బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం పట్ల విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. "ఉదయాన్నే రుచి కాగా, ఆరోగ్యంగా ఉండే అల్పాహారం అందుతున్నందుకు చాలా ఆనందంగా ఉంది" అని పలువురు విద్యార్థులు తెలిపారు. తొర్లికొండ గ్రామంలో ప్రారంభమైన ఈ పౌష్టికాహార సేవ స్థానికంగా మంచి ఆదరణ పొందుతోంది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి అశోక్ ఎంఈఓ శ్రీనివాస్ పి ఆర్ టి యు జిల్లా మాజీ అధ్యక్షులు లక్ష్మణ్ పటేల్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు గంట అశోక్ మండల అధ్యక్షులు కార్యదర్శులు మామిడి గోపి రవీందర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లింగన్న సురేందర్ రెడ్డి హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి వీడిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# హక్కుల కోసం పోరాడిన మహానాయకుడు

– ఆదివాసీ సమాజానికి మార్గదర్శి బిర్సా ముండా – జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ (ప్రజాజ్యోతి) నవంబర్ 15:** భగవాన్ బిర్సా ముండా 150వ జయంతిని స్థానిక కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ,అదనపు కలెక్టర్ నగేష్ లు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు.బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలు వేసి, జ్యోతి వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ భారత దేశాలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా గిరిజన హక్కుల కోసం పోరాడిన మహానాయకుడు బిర్సా ముండా త్యాగాలను, ఆదర్శాలను గుర్తుచేశారు. ఆయన జీవితమే ఆదివాసీ హక్కుల సాధనకు, స్వాతంత్ర్య పోరాటానికి స్ఫూర్తి దాయకం అన్నారు. బిర్సా ముండా పోరాటం భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుల్లో ఒక వినూత్న ఘట్టంగా చరిత్రలో నిలిచిపోతరన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిసిఓ ఎల్లయ్య ట్రైబల్ వెల్ఫేర్ అధికారి నీలిమ, విద్యార్థులు, సిబ్బంది దళితులు పాల్గొన్నారు.

## నేడే శ్రీ లలితా పరమేశ్వరీ దేవీ ఆలయంలో లక్ష దీపోత్సవం

– ఆలయ వ్యవస్థాపకులు, దేవీ ఉపాసకులు బ్రహ్మశ్రీ సోమయాజుల రవీంద్ర శర్మ



**తూప్రాన్ ప్రజాజ్యోతి నవంబర్ 15** తూప్రాన్ పురపాలిక పరిధిలోని వెంకటాపురంలోని శ్రీ లలితా పరమేశ్వరీ దేవీ ఆలయంలో ఆదివారం రోజున లక్షదీపోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు, దేవీ ఉపాసకులు బ్రహ్మశ్రీ సోమయాజుల రవీంద్ర శర్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం అమ్మవారి మహాపూజ, చండీయాగం మహాన్యాస పూర్వక శత రుద్రాభిషేకం, సహస్ర లింగార్చన లక్ష బిల్వార్చన అనంతరం సాయం సంధ్యా వేళలో లక్ష దీపోత్సవం,అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.అమ్మవారి ఆశీస్సులతో జన్మించిన చిన్నారులకు తులాభారం,సహస్ర లింగార్చన, అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించబడుతుంది. పవిత్ర కార్తీక మాసం లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన ఆకాంక్షించారు.

## బీహార్ ఫలితాలతో కాంగ్రెస్ పగటి కలలు పటాపంచలయ్యాయి

– అందోల్ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి సురేష్



**అందోలు, నవంబర్15, (ప్రజా జ్యోతి):** బిహార్‌లో పట్టు తప్పితే, ఢిల్లీ పీఠం కూలిపోతుంది అని కాంగ్రెస్, దేశ వ్యతిరేక శక్తులు వేసిన లెక్కలు కన్న కలలు.. ఈ రోజు బిహార్ ఓటరు ముందు పటాపంచలయ్యాయని అందోలు మండల బిజెపి ప్రధాన కార్యదర్శి సురేష్ అన్నారు. బీహార్లో భారతీయ జనతా పార్టీ 243 స్థానాలకు గాను 202 స్థానాల్లో గెలుపొందిందని, మహాగట్ బంధన్ కేవలం 35 స్థానాలకు పరిమితం అయిందన్నారు. బిహార్ లో బిజెపి ప్రభుత్వ ఏర్పాటు ఖాయమన్నారు. ఈ సందర్భంగా బిజెపి శ్రేణులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని అస్థిర పరచాలని చూసిన శక్తుల ఆశలు అడియాశలయ్యాయని, రాహుల్ గాంధీ దేశమంతా తిరుగుతూ నిరాధార ఆరోపణలు చేసినా దేశ ప్రజలు ఆయన మాటలను నమ్మలేదన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన విషయంలో నరేంద్ర మోడీ ప్రజల హృదయాలను గెలిచారన్నారు. ఇవే ఈ రోజు బిహార్‌లో బీజేపీ ప్రభంజనం సృష్టించడానికి కారణం అన్నారు. బిహార్‌లో బీజేపీకి దక్కిన ఈ విజయం కేవలం ఆరంభం మాత్రమే. బిహార్ లో బిజెపి గెలుపు ప్రభంజనం త్వరలో తెలంగాణ రాష్ట్రానికీ విస్తరించబోతోందని ధీమా వ్యక్తం చేశారు.

## జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే, డయాబెటిస్ డే కార్యక్రమాలు





**అందోలు, నవంబర్15, (ప్రజాజ్యోతి):** చిల్డ్రన్స్ డే, డయాబెటిస్ డే కార్యక్రమాలు జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. అందోలు అంగన్వాడి కేంద్రంలో 20 మంది విద్యార్థులకు ఫ్రూట్ జ్యూస్, స్లేట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. అనంతరం డయాబెటిస్ డే కార్యక్రమంలో భాగంగా స్థానిక విశ్రాంత భవనంలో రిటైర్డ్ ఉద్యోగులు 51 మందికి షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు బి. రవి శేఖర్ రెడ్డి, జిల్లా డయాబెటిస్ చైర్మన్ రామకృష్ణ, క్లబ్ మాజీ అధ్యక్షులు ఆర్. ప్రదీప్ గౌడ్, జి. ఆర్. మధుసూదన్ రెడ్డి, కార్యదర్శి జీ. సంతోష్, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ప్రేమ్ కుమార్, సభ్యులు నవీన్, రవీందర్, ప్రభాకర్ రెడ్డి, రాధాకృష్ణ గౌడ్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## గడువు దాటిన పదార్థాలు అమ్మరాదు

**సిద్ధిపేట రూరల్ , నవంబర్ 15 , (ప్రజాజ్యోతి) :** పట్టణంలోని ఏ వ్యాపారవేత్త అయినా గడువు ముగిసిన ఆహార పదార్థాలు, పాడైపోయిన పండ్లు , కూరగాయలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత కుమార్ హెచ్చరించారు .శనివారం మెదక్ రోడ్ వద్ద ఉన్న రిలయన్స్ స్మార్ట్‌లో గడువు ముగిసిన సరుకులు, కుళ్లిన పండ్లు ,కూరగాయలను విక్రయిస్తున్నారనే ఫిర్యాదు నేపథ్యంలో, కమిషనర్ అశ్రిత్ కుమార్ నేరుగా అక్కడికి వెళ్లి తనిఖీ చేపట్టారు.పరిశీలనలో లోపాలు గుర్తించడంతో స్టోర్‌పై ఐదు వేల రూపాయల జరిమానా విధించారు.అంతకుముందు సిద్ధిపేట పట్టణంలోని ఆరవ వార్డ్ లింగారెడ్డి పల్లిలో పనిచేస్తున్న సేంద్రీయ ఎరువు తయారీ కేంద్రాలను అధికారులు ఆకస్మికంగా పరిశీలించారు.ఇంటి నుంచి ప్రతిరోజూ వెలువడే తడి చెత్తను ఆధారంగా చేసుకుని తయారవుతున్న సేంద్రియ ఎరువును స్థానిక రైతులకు, మొక్కలను పెంచుకునే గృహాలకు నిరంతరం విక్రయించాలని సిబ్బందిని ఆదేశించారు.సిద్ధిపేట పరిసర ప్రాంతాల రైతులు తక్కువ ధరకు అందుబాటులో ఉన్న ఈ సేంద్రియ ఎరువును వినియోగించుకోవాలని సూచించారు. కేంద్రాల్లోని ఎరువు విక్రయాల రిజిస్టర్‌ను కూడా అధికారులు పరిశీలించారు.



# ధాన్యం డబ్బులు చెల్లింపులో మరింత వేగం పెంచాలి

– జిల్లాలో ఇప్పటివరకు 1,14,077.960 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు

– 102.84 కోట్ల చెల్లింపులు – కొనుగోళ్లల్లో ఇంకా వేగం పెరగాలి

– ట్యాగ్ చేసిన మిల్లులకే ధాన్యం తరలించాలి – కొనుగోళ్ల పర్యవేక్షణకై పటిష్ట చర్యలు – జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ (ప్రజాజ్యోతి ) నవంబర్ 15 :** ధాన్యం డబ్బులు చెల్లింపులలో మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.పాపన్నపేట మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాసిల్దార్ తో కలిసి పరిశీలించారు.ముందుగా కేంద్రానికి ఇప్పటివరకు వచ్చిన ధాన్యం ఎంత, అందులో ఎంత మేరకు కొనుగోలు చేసారు. ఇంకా తేమ శాతం రావాల్సిన ధాన్యం ఎంత ఉంది, కొనుగోలు పూర్తి అయిన ధాన్యం వివరాలు ఆన్లైన్ లో నమోదు చేసారా లేదా, అలాగే కొనుగోలు అయిన ధాన్యం ట్యాగ్ చేసిన మిల్లులకి తరలిస్తున్నారా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ ఖరీఫ్ సీజన్ కి సంబందించి...ధాన్యం డబ్బుల చెల్లింపులలో మరింత వేగం పెంచి ముందుకు పోవాలని తెలిపారు. గత సంవత్సరం ఇదే నెలలో 10,185 మంది రైతుల నుంచి 61,231.960 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 4.71 కోట్ల రూపాయలను చెల్లించగా.ప్రస్తుత సీజన్ కి ఇప్పటివరకు 27,252 మంది రైతుల నుండి 1,14,077.960 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 102.84 కోట్ల చెల్లింపులు జరిగాయన్నారు.తేమ శాతం వచ్చి కొనుగోలు కి సిద్ధంగా ఉన్న ధాన్యం కొనుగోలు వేగవంతం గా జరగాలన్నారు.అదే విధంగా కొనుగోలు కి సంబందించిన రిజిస్టర్ లన్ని పక్కాగా నిర్వహించాలన్నా రు.ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా..స్పెషల్ ఇన్స్పెక్షన్ టీం ను నియమించి పర్యవేక్షణ చేసేలా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్ర నిర్వాహకు లు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 17న జోగిపేటలో 'నషా ముక్త్ భారత్ అభియాన్'

– బజరంగ్ దళ్ సేవా సమితి ఆధ్వర్యంలో జరగనున్న కార్యక్రమం



**అందోలు, నవంబర్15, (ప్రజాజ్యోతి):** దేశంలో డ్రగ్స్ వల్ల జరిగే ప్రమాదాల గురించి యువతకు, విద్యార్థులకు అవగాహన కల్పించాలని విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ దేశంలోని ప్రతీ గ్రామాల్లో అవగాహన సదస్సు నిర్వహిస్తుంది. అందులో భాగంగా ప్రాంత సూచన మేరకు 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమం జోగిపేట ప్రఖండ లోని ఎస్ఆర్ఎం జూనియర్ కళాశాలలో ఈ నెల 17న సోమవారం ఉదయం నిర్వహించనున్నట్లు బజరంగ్ దళ్ నాయకులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా బజరంగ్ దళ్ అందోల్ మండల సంయోజక్ ఆంజనేయులు, సహ సంయోజక్ దత్తు, సురక్ష ప్రముఖ్ ప్రవీణ్, జోగిపేట్ ప్రఖండ ప్రముఖ్ శ్రీకాంత్, హిందూ సంఘాల నాయకులు ప్రభు గౌడ్, రాకేష్ గౌడ్, గిరి ప్రసాద్, నవీన్, సంగమేష్ లు పట్టణంలోని కళాశాలల యాజమాన్యాలకు, అందోలు-జోగిపేట రక్షణ శాఖ బృందానికి ఆహ్వానం అందజేసారు. ఈనెల 17న జోగిపేట స్థానిక ఎస్ఆర్ఎం కళాశాలలో జరిగే 'నషాముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జోగిపేట సీఐ అనిల్ కుమార్, ఎస్సై పాండు గౌడ్, లతో పాటు ముఖ్య వక్తగా విశ్వహిందూ పరిషత్ ప్రాంత ధర్మ ప్రసార సహ ప్రాముఖ్ సుభాష్ చందర్ పాల్గొననున్నారని, యువకులు, విద్యార్థులు, పట్టణ పరిసర ప్రాంత ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నార్వాహకులు కోరారు.

## పశు వైద్యశాల ద్వారా సమర్థవంతమైన సేవలు అందించాలి

– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్( ప్రజాజ్యోతి )15 నవంబర్ :** పాపన్నపేట మండలం ఎల్లాపూర్ గ్రామంలోని పశువైద్యశాలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు.వైద్య సేవలు, మందుల రికార్డులను పరిశీలించారు. పశు వైద్యశాలకు క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని ఆదేశించారు. హాస్పిటల్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని , ఎప్పుడు పాడి రైతులకు అందుబాటు లో ఉండి పాడి పశువుల సంరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు వివరించి వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట పశు వైద్య అధికారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ నిజమైన ఉద్యమ యోధుడు

– 16వ వర్ధంతి పోస్టర్ ఆవిష్కరణ – డిసెంబర్ 1న బైక్ ర్యాలీ



**సిద్ధిపేట అర్బన్, నవంబర్ 15(ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన కుటుంబాన్ని సైతం పక్కనపెట్టి, ప్రజలపై జరుగుతున్న ఉద్యోగ, విద్యా అన్యాయాలను తట్టుకోలేక డిసెంబర్ 1న కామారెడ్డి జిల్లా సెల్ టవర్ పై నుంచి తన సర్వీస్ తుపాకీతో ఆత్మ బలిదానం చేసిన కృష్ణయ్య ముదిరాజ్ నిజమైన ఉద్యమ యోధుడు అని రాష్ట్ర పోలీస్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి శ్రీశైలం ముదిరాజ్ అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మలిదశ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 16వ వర్ధంతి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిష్టన్న చేసిన త్యాగాన్ని నేటి తరాలు స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. కృష్ణయ్య ముదిరాజ్ వర్ధంతి సందర్భంగా సిద్ధిపేట జిల్లా పోలీస్ ఫోరం ఆధ్వర్యంలో డిసెంబర్ 1న ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రంగధాంపల్లి అమరవీరుల స్తూపం నుండి రూరల్ పోలీస్ స్టేషన్ వరకు బైక్ ర్యాలీ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పోలీస్ రిటైర్డ్ ఉన్నతాధికారులు, విధుల్లో ఉన్న పోలీసులు, సామాజిక ఉద్యమకారులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, యువత పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కిసాన్ సెల్ వైస్ ప్రెసిడెంట్ కొండం శ్రీనివాస్, జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు పల్లె రాజు, న్యాయ సేవ ప్రజా పరిరక్షణ సమితి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు చల్లా రవీందర్ రెడ్డి, చిన్నకోడూరు మండల్ %చీఎ=జ% అధ్యక్షుడు దానబోయిన శంకర్, ఆర్. సంతోష్ కుమార్, రవి, శ్రీకాంత్, కలీం, స్వామి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి ట్యాంకర్ వాహనాన్ని ఢీ కొట్టిన లారీ

ఒకరికి తీవ్ర గాయాలు



**కొండపాక నవంబరు 15 (ప్రజా జ్యోతి):–** రాజీవ్ రహదారిపై చెట్లకు నీరు పోస్తున్న నీటి ట్యాంకర్ వాహనాన్ని కోళ్ల ఫీడ్ లోడుతో వెళ్తున్న లారీ ఢీ కొట్టడంతో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన కొండపాక శివారులో గౌరాయపల్లి స్టేజి వద్ద రాజీవ్ రహదారిపై శనివారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. రాజీవ్ రహదారి పక్కన ఉన్న చెట్లకు నీళ్లు పోస్తున్న ట్యాంకర్ వాహనాన్ని హైదరాబాద్ నుంచి కరీంనగర్ వైపు అతివేగంగా వెళ్తున్న లారీ ఢీ కొట్టి రోడ్డుకు కిందకు దూసుకెళ్లి చెట్టుకు ఢీ కొట్టింది. దాంతో లారీ డ్రైవర్ ప్రవీణ్ అందులోనే ఇరుక్కుపోయి తీవ్ర గాయాలకు గురయ్యాడు. సమాచారం తెలుసుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది మహేందర్, రమేష్ చేరుకొని లారి నుంచి డ్రైవర్ ను బయటకు తీసి ప్రథమ చికిత్స చేసి అంబులెన్స్ లో సిద్దిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆయన పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.

## విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం

– ప్రతిఒకరు చదువుపై దృష్టి సారించాలి



**సిద్దిపేట అర్బన్, నవంబర్ 15( ప్రజాజ్యోతి)** విద్యార్థి దశ చాలా కీలకం అని కష్టపడే తత్వం ,కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని, విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం అని సిద్దిపేట త్రీ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ నర్సింలు అన్నారు. శనివారం సిద్దిపేట కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థిని విద్యార్థులకు, మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధులు, నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందని, మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని అన్నారు. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అని ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని అన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని అన్నారు. మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేసినా, అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని. సమాచార%శీ% అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట షీటీమ్ ఏఎస్ఐ కిషన్, మహిళ కానిస్టేబుళ్లు రజని, మమత, కానిస్టేబుళ్లు ప్రవీణ్ %డ% లక్ష్మీనారాయణ, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఏఎస్ఐ ఓదేలు. స్కూల్ ప్రిన్సిపల్ సూర్య ప్రకాష్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బస్సు ఢీకొని ఒకరు మృతి



**కొండపాక నవంబర్ 15: (ప్రజాజ్యోతి):–** బస్సు బైక్ ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన కుకునూర్ పల్లి లో రాజీవ్ రహదారి పై చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కుకునూర్ పల్లి మండల కేంద్రానికి చెందిన న్యాలపోగుల నాగరాజు (30 ) బైక్ పై రోడ్డు దాటుతుండగా సిద్దిపేట నుండి సికింద్రాబాద్ కు వెళ్తున్న సిద్దిపేట డిపో ఆర్టీసి బస్సు బైక్ ను ఢీకోట్టడంతో బైక్ పైన ఉన్న న్యాలపోగుల నాగరాజు తలకు తీవ్ర గాయాలయ్యాయి . 108 అంబులెన్స్ లో గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా నాగరాజు మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతునికి భార్య. పాప. బాబు ఉన్నారు అందరితో కలివిడిగా ఉండే నాగరాజ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కుకునూర్ పల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ప్రజలందరిపై గోవిందుడి అనుగ్రహం ఉండాలి

- శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు తీసుకున్న
- మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి





మహేశ్వరం, నవంబర్ 15,(ప్రజా జ్యోతి) : మహేశ్వరం మండలం అమీర్ పేట గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి 17వ బ్రహ్మోత్సవాల్లో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీకమాస శనివారం ఏడుకొండ లవాడిని దర్శించుకోవటం అదృష్టమన్నారు. స్వామివారి అనుగ్రహం మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సహా కాంగ్రెస్ నాయకులు కెఎల్ఆర్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ కమిటీలు, ఇందిరమ్మ కమిటీలు, ఆలయ కమిటీలు, మహిళా నాయకురాళ్లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కొడంగల్ ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకలు





కొడంగల్ నవంబర్ 15 ప్రజాజ్యోతి : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కొడంగల్ శాఖ ఆధ్వర్యంలో గవర్నమెంట్ బాయ్స్ హైస్కూల్‌లో భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించార. %జుఔజఅ% కొడంగల్ పట్టణ కార్యదర్శి మెక్కం నిఖిల్ కుమార్ మాట్లాడుతూ. భగవాన్ బిర్సా ముండా – బ్రిటీష్, మతమార్పిడులపై అగ్నిజ్వాలగా వెలిగిన వీరుడు జల–జంగిల్–జమీన్ తత్వానికి పునాది వేసిన ఆదివాసీ వీరుడు భారత స్వాతంత్ర్య చరిత్రలో గాంధీ, సుభాష్‌చంద్రబోస్, అల్లూరి, భగత్‌సింగ్ వంటి వీరుల పేర్లు మనకు సుపరిచితం. కానీ ఈ వీరులందరికంటే ముందే అరణ్యాల్లో అగ్నిజ్వాలగా లేచిన గిరిజన మహావీరుడు ఉన్నాడు. ఆయన భగవాన్ బిర్సా ముండా. బ్రిటీష్ పాలకులు గిరిజన ప్రాంతాల్లో రెండు ఆయుధాలను వాడారు – ఒకటి తుపాకీ, ఇంకొకటి మతం. సైన్యం ఒకవైపు, మిషనరీల మాయమాటలు మరోవైపు. గిరిజనులను క్రైస్తవ మతంలోకి మార్చి, వారి భూములు, సంస్కృతిని దోచుకున్నారు. అలాంటి సమయంలో యువ బిర్సా ముండా తన ప్రజల్లో ఆత్మవిశ్వాసం నింపాడు. అతని నినాదం నేటికీ ప్రతి గిరిజన హృదయంలో మార్మోగుతుంది. బిర్సా ముండా తన ప్రజలకు మూడు ముఖ్య పాఠాలు నేర్పాడ 1. భూమిని అమ్మవద్దు 2. సంస్కృతిని మరచిపోవద్దు 3. మతాన్ని కోల్పోవద్దు అంటూ ఆయన త్యాగం ఫలితంగా 1908లో బ్రిటీష్ ప్రభుత్వం "చోటా నాగ్‌పూర్ టెనెన్సీ చట్టం" అమలు చేసింది. దీని వల్ల గిరిజన భూములు ఇతరుల చేతికి వెళ్లకుండా రక్షించబడ్డాయని అతని 25 ఏళ్ల జీవితం భారత చరిత్రలో 250 ఏళ్ల ప్రభావం చూపిందని . ప్రకృతికి పూజ, మతమార్పిడికి ప్రతిఘటన, బ్రిటీష్ పాలనకు సవాలు ఇవే ఆయన జీవన మంత్రాలని తెలుపుతూ.. "స్వాతంత్ర్యం అంటే కేవలం విదేశీ పాలన ముగింపు కాదు, మన సంస్కృతి, మన భూమి, మన గౌరవం కాపాడుకోవడమే నిజమైన స్వాతంత్ర్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ పట్టణ సంయుక్త కార్యదర్శి ఆదిత్య, ప్రభుత్వ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జగ్గ వెంకటేశం, ఇన్‌చార్జ్ శ్రీ వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయ, ఉపాధ్యాని బృందం, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు."

## ఇందిరమ్మ ఇంటికి స్లాప్ పనుల ప్రారంభం



మేడ్చల్, నవంబర్ 15 (ప్రజా జ్యోతి): పేద ప్రజల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు రాజముల్లారం పాష అన్నారు. శనివారం ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు అస్మా బేగంకు మంజూరైన నిధుల ద్వారా ఇంటి స్లాబ్ పనులను లబ్ధిదారులతో కలిసి రాజబోల్లారం పాషా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎండీ ఆరిఫ్, ఎండీ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## భవిత భవనాల నిర్మాణ పనులు వెంటనే మొదలు పెట్టాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 15 (ప్రజాజ్యోతి) : నూతనంగా మంజూరు అయిన భవిత భవనాల పనులను వెంటనే మొదలుపెట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ నుండి పాఠశాల భవనాల మరమ్మత్తులు, యూనిఫాం, డ్రాప్ బాక్స్, విద్యుత్తు, టాయిలెట్స్ తదితర అంశాలపై ఎంపిడిఓ, పంచాయతీ రాజ్, ఇడబ్ల్యుఐడిసి ఏఇలు, ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపాల్ లు, కేజీబీవి ప్రత్యేక అధికారులు, ప్రధానోపాధ్యాయులతో జూమ్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా మంజూరు అయిన పెద్దేముల్, తాండూర్, చౌడాపూర్ మండలాల్లో భవిత కేంద్రాలకు వెంటనే పనులు మొదలు పెట్టీ పూర్తి చేయాలన్నారు. పాఠశాల భవనాలపై నీరు నిలవకుండా, చెత్త చెదారం లేకుండా చూడాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు అనుగుణంగా టాయిలెట్లు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో పదవ తరగతి లో మంచి ఫలితాలు వచ్చే విధంగా విద్యార్థులను సన్నద్ధం చేయాలని అధికారులకు సూచించారు. పాఠశాలల్లో ముఖ హాజరు తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. మండల విద్యాధికారులు పాఠశాలలను ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వసతి గృహాలకు, పాఠశాలకు నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని పౌరస అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలు వసతి గృహాల్లో ఎప్పటికప్పుడు విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఇఓ రేణుకా దేవి, పంచాయతీ రాజ్ ఇ.ఇ.ఉమేష్, ఎంఇఓ లు పాల్గొన్నారు.

## మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన షీ టీమ్




సైబర్ నేరాలపై అప్రమత్తంగా వుండాలి: పరిగి సబ్ డివిజన్ షీ టీమ్ ఇంచార్జ్ నర్సిములు



పరిగి, నవంబర్ 15 (ప్రజాజ్యోతి) : మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలపై, ఆంటీ డ్రగ్స్ పై పాఠశాల విద్యార్థులకు పరిగి సబ్ డివిజన్ షీ టీమ్ ఇంచార్జ్ నర్సిములు అవగాహన కల్పించారు. పరిగి పోలిస్ స్టేషన్ పరిధిలోని నస్కల్ గ్రామం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, పరిగి డిఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పరిగి సబ్ డివిజన్ షీ టీమ్ ఇంచార్జ్ నర్సింహులు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిగి సబ్ డివిజన్ షీ టీమ్ ఇంచార్జ్ నర్సింహులు మాట్లాడుతూ షీ టీమ్ మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీమ్ నిరంతరంగా పని చేస్తుందని అన్నారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 181,100 నంబర్లకు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు, లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని అన్నారు. మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. మహిళలు బాలికలకు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్లు 100, 181 ను సంప్రదించాలని అన్నారు. మొబైల్ వాడకం దారులు అనుకొని పరిస్థితులలో సైబర్ క్రైమ్‌లో మోసపోయినట్లు గుర్తించిన వెంబడి టోల్ ఫ్రీ నెంబర్ 1930కు తగిన సమాచారాన్ని ఇవ్వాలన్నారు. అదేవిధంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం గురించి, సీసీ కెమెరాలు, బాల్య వివాహాలు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్ మానవ అక్రమ రవాణా తోపాటు మద్యపాన నిషేధం అంతే కాకుండా మహిళలు బాలికలు టి–సేఫ్ యాప్ ను ప్లే స్టోర్ ద్వారా యాక్టివేట్ చేసుకోవాలని తెలిపారు. షీ టీమ్ బృందం పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలు, బస్టాండ్, రైల్వేస్టేషన్, హాస్పిటల్ , చౌరస్తా, దేవాలయాలు, సూపర్ మార్కెట్, కూరగాయల మార్కెట్ వంటి ప్రాంతాలలో నిఘా పెడతారని చెప్పారు. ఎవరైనా భద్రతపరంగా ఇబ్బందులకు గురైన షీ టీమ్ కు ఫిర్యాదు చేసినట్లు ప్రకటించకుండానే మీ సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. ముఖ్యంగా యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్ యాక్ట్, రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ సేఫ్టీ, తదితర అంశాలను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ అంజయ్య, ఉపాధ్యాయులు తో పాటు షీ టీమ్ సభ్యులు సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో తీవ్రవాదం కొత్తదారుల్లో ప్రారంభం కావడం దురదృష్టకరం

- సామాజిక భద్రత మనందరి ప్రథమ కర్తవ్యం
- మహేశ్వరం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్



మహేశ్వరం, నవంబర్ 15,(ప్రజాజ్యోతి) : ఢిల్లీ మరియు శ్రీనగర్‌లో జరిగిన బాంబు పేలుళ్ల నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు స్పందించారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో శ్రీరాములు మాట్లాడుతూ దేశ భద్రత మన అందరి సామాజిక బాధ్యత అని దేశంలో తీవ్రవాదం కొత్త దారుల్లో ఆరంభం కావడం దురదృష్టకరమని, ఉన్నతమైన వృత్తిలో ఉన్నవారు కూడా ప్రజల ప్రాణాలను హరించడానికి ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు నియోజకవర్గంలో ఉన్న ప్రజలందరూ తగు ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కోరుతూ మన పరిసరాల్లో, కాలనీలలో, గ్రామాల్లో అపరిచిత వస్తువులు, అనుమానాస్పద వ్యక్తులపై అప్రమత్తంగా ఉండటం ప్రతి పౌరుడి కర్తవ్యం అన్నారు. మన మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో అనాధికారికంగా విదేశీ వలసదారులు అక్రమంగా నివసిస్తున్నారు అనే అనుమానాలు ఉన్నాయని ఈ నేపథ్యంలో, మహేశ్వరం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని కాలనీ అధ్యక్షులు, సంఘ ప్రతినిధులు, మరియు ప్రజలంతా కలిసి అవగాహన సదస్సులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## ఘనంగా విరాట్ హాస్పిటల్ ప్రారంభోత్సవం



ఎల్బీనగర్ ప్రజాజ్యోతి ప్రతినిధి : వనస్థలిపురం డివిజన్ లో నాగార్జున కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన విరాట్ హాస్పిటల్‌ను టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్ రోడ్లు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి , వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి కలిసి ప్రారంభించారు. ఆస్పత్రిలోని ఏర్పాటు చేసిన అధునాతన పరికరాలను, ఆపరేషన్ థియేటర్, ఐసీయూ వార్డులను పరిశీలించారు. రోగులకు అందించనున్న సేవలు వివరాలను తెలుసుకున్నారు. సాధారణ చార్జీలతో మెరుగైన వైద్యం అందించి రోగుల ఆదరణ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ పాశం అశోక్ గౌడ్ రామారావు . జైపాల్ రెడ్డి మరియు క్రిస్టియన్ కాలనీ ప్రెసిడెంట్ హరేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జై భారత్ సేవాసమితికి ఎకరా భూమి విరాళం

- ట్రస్ట్ నిర్వాహకుడు నిరగుడి హవా మల్లి నాథ్ మహారాజ్ పేరుపై రిజిస్ట్రేషన్
- డాక్యుమెంట్లు అందజేసిన తహసీల్దార్ తారసింగ్
- భారీగా తరలివచ్చిన అభిమానులు భక్తులు






తాండూరు నవంబర్ 15 ప్రజాజ్యోతి : వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కరన్ కోట్ గ్రామానికి చెందిన ఇద్దరు భక్తులు దరిమీది రవిశంకర్, దరిమీది బస్వరాజ్ లకు చెందిన భూమిని జై భారత్ సేవా సమితి(రి) న్యూ ఢిల్లీ వారి పేరిట ఒక ఎకరా సొంత పట్టా భూమిని విరాళంగా అందజేయడమే కాకుండా తాండూరు తహసిల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని కూడా పూర్తి చేశారు. వివరాల్లో తెలిస్తే కర్ణాటక రాష్ట్రానికి చెందిన శ్రీ శ్రీశ్రీ నిరగుడి హవా మల్లి నాథ్ మహారాజ్ నడుపుతున్న జై భారత్ మాత సేవా సమితి ట్రస్టు నిర్వాహకుడు అయిన అయన పేరుపై అధికారికంగా సర్వేనెంబర్ 303 లోని ఒక ఎకరా భూమిని ట్రస్టు నిర్వహణ కోసం అట్టి స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించారని ట్రస్ట్ ప్రతినిధులు చెప్పారు. రిజిస్ట్రేషన్ అనంతరం దరిమీ ది రవిశంకర్ దరిమీది బస్వరాజ్ లు స్వయంగా ట్రస్టు ప్రతినిధులకు రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు. రిజిస్ట్రేషన్ అనంతరం తాసిల్దార్ తారా సింగ్, కంప్యూటర్ ఆపరేటర్ ప్రతాప్ ను స్వామి మల్లీనాథ్ శాలువా సన్మానించి స్వయంగా మల్లీ నాథ్ స్వామి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు. కరన్ కోట్ గ్రామంలో ఆశ్రమాన్ని నిర్మించి అనేకమందికి జై భారత్ మాత సేవ సమితి పేరిట శివ కార్యక్రమాలు చేస్తామని చెప్పారు. ఇట్టి కార్యక్రమాన్ని ప్రత్యేక పూజలు నిర్వహించి జెండా కార్యక్రమాన్ని ఆవిష్కరిస్తామని చెప్పారు. తదుపరి ఇక్కడి భక్తులకు అందుబాటులో ఉండి అవసరాన్ని అవసరమైన మేరకు సేవలు అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సామాజిక సేవ ప్రతినిధి దర్మీది రవిశంకర్,దర్మీది బస్వరాజ్, పూజారి పాండు, మాజీ సర్పంచ్ కేశవరావు, ప్రభాకర్ రెడ్డి, రాకేష్ గౌడ్, వెంకటేష్, తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్షలాది పేద కుటుంబాలకు ఆత్మవిశ్వాసం

- కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్



మేడ్చల్, నవంబర్ 15 (ప్రజాజ్యోతి) : రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. శనివారం మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలలోని పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా లబ్ధి దారులు నిర్మించుకున్నటువంటి ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాలలో తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద కుటుంబాల గృహకలను నిజం చేస్తూ ఇందిరమ్మ ఇళ్ళ పతకం ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. ఈ పథకం లక్షలాది కుటుంబాలకు ఆశ, ఆత్మవిశ్వాసం,భద్రత ఇచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ.. రూ. ఐదు లక్షల ఆర్థిక సాయంతో సొంత ఇల్లు కలగజేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డి, గుండ్ల పోచంపల్లి పోచంపల్లి మున్సిపాలిటీ కమిషనర్ వెంకట గోపాల్, మేడ్చల్ మున్సిపాలిటీ,గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ, ఎల్లంపేట మున్సిపాలిటీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సాయి పేట శ్రీనివాస్, విగ్నేశ్వర్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్స్ ఒత్తిళ్లకు లొంగి పనిచేస్తున్న బడంగ్ పేట మున్సిపల్ కమిషనర్



- బడంగ్ పేట బీజేపీ నాయకుల ఆరోపణలు
- మోదీ చిత్రపటం తొలగింపు బడంగ్‌పేట్‌లో అలజడి
- కమిషనర్ వ్యవహారం పూర్తిగా వివక్షపూరితం బీజేపీ గగ్గోలు
- కమిషనర్ వ్యవహారశైలికి నిరసనగా మోదీ చిత్ర పటం మళ్లీ ఏర్పాటు



మహేశ్వరం, నవంబర్ 15,(ప్రజా జ్యోతి) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్యాలయంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి చిత్రపటాన్ని కమిషనర్ తొలగించడం, అలాగే ఆయన జన్మదిన శుభాకాంక్షల కోసం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను 24 గంటలు పూర్తికాకముందే తొలగించడం స్థానిక ప్రజల్లో తీవ్ర అసంతృప్తి, ఆగ్రహానికి దారితీసింది. బీజేపీ శ్రేణులు స్థానిక ప్రజలు కలిసి కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి ఏర్పాటు చేసిన మోదీ చిత్రపటాన్ని అకస్మాత్తుగా తొలగించడం పూర్తిస్థాయి రాజకీయ వివాదానికి కారణమైంది.కమిషనర్ వ్యవహారశైలికి నిరసనగా మోదీ గారి చిత్రపటం మళ్లీ ఏర్పాటు చేయడం జరిగిందని బీజేపీ బడంగ్‌పేట్ అధ్యక్షులు రాళ్లగూడం రామకృష్ణారెడ్డి మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమిషనర్ వివక్షాత్మక వైఖరికి తీవ్ర నిరసనగా, స్థానిక ప్రజలు బీజేపీ నాయకులు కలిసి బడంగ్‌పేట్ మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో మోదీ చిత్రపటాన్ని మళ్లీ ఏర్పాటు చేశారు.దేశ ప్రధానమంత్రిపై ప్రజల్లో ఉన్న గౌరవాన్ని దెబ్బతీసేలా నిర్ణయాలు తీసుకోవడం సహనం చెరిపేసే చర్య అని వారు అన్నారు. కాంగ్రెస్స్ ఒత్తిళ్లకు లొంగి కమిషనర్" పనిచేస్తుందని బిజెపి నాయకులు ఆరోపించారు. మోదీ గారి ఫ్లెక్సీలు 24 గంటలు పూర్తికాకముందే తొలగించగా, ఇతర నాయకుల ఫ్లెక్సీలు రోజుల తరబడి అలాగే ఉంచడం పరిపాలనలో పాక్షికతకు బహిరంగ నిదర్శనం అని బీజేపీ మండిపడింది. బీజేపీ బడంగ్‌పేట్ అధ్యక్షులు రాలగూడం రామకృష్ణారెడ్డి,మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ సంయుక్తంగా పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ నిష్పాక్షిక అధికారిలా కాకుండా కాంగ్రెస్ నాయకుల ఒత్తిడులకు లోనై నిర్ణయాలు తీసుకుంటున్నారు. మోదీ చిత్రపటం తొలగించడం, ఫ్లెక్సీలను వేగంగా తొలగించడం దేశ ప్రధానమంత్రికి చేసిన అవమానం ఇలాంటి చర్యలను ప్రజలు సహించరు" అని పేర్కొన్నారు.ఎవరి ఆదేశాలపై మోదీ గారి చిత్రపటం తొలగించబడింది?ఫ్లెక్సీలపై సమాన నిబంధనలు ఎందుకు అమలు చేయలేదు?కమిషనర్ నిష్పాక్షికత ఎక్కడ? అని వారు ప్రశ్నించారు. దేశ ప్రధాన మంత్రిపై ప్రజల గౌరవానికి భంగం కలిగించే నిర్ణయాలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని బీజేపీ తీవ్రంగా పేర్కొన్నారు.భవిష్యత్తులో ఇలాంటి వివక్షాత్మక చర్యలు పునరావృతం కాకుండా అధికారులు నిష్పక్షికంగా పనిచేయాలని బీజేపీ స్పష్టం చేసింది.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు నిమ్మల శ్రీకాంత్ గౌడ్,ప్రధాన కార్యదర్శులు భాస్కర్ రెడ్డి, ముళ్లిధర్ రెడ్డి,సీనియర్ నాయకులు రేసు నరసింహారెడ్డి,ఉపాధ్యక్షులు క్యారాగారి అరవింద్, అగ్రిసెట్టి సైదులు, యాది రెడ్డి,రామాచారి, మురళీధర్ రెడ్డి, సతీష్ నంద, కిరణ్ రాజ్, మధుతేజ,అఖిల్, కృష్ణ యాదవ్, మల్లేష్, సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కట్టమైసమ్మ కృష్ణనగర్ కమిటీ హాల్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్

- కమిటీ హాల్‌ను సందర్శించిన టి.ఎన్ శ్రీనివాస్



బోయిన్‌పల్లి, నవంబర్ 15 (ప్రజాజ్యోతి) : కట్టమైసమ్మ కృష్ణనగర్ రసూల్‌పురా వార్డు–2 ప్రాంత ప్రజల డిమాండ్ మేరకు శనివారం కమిటీ హాల్‌ను పరిశీలించడం జరిగింది. రెండు సంవత్సరాల క్రితం అప్పటి ఎమ్మెల్యే సాయన్న కమిటీ హాల్ నిర్మాణం కోసం ?50 లక్షలు నిధులు విడుదల చేశారు. అనంతరం ఆయన మరణం తరువాత ఎమ్మెల్యే లస్యా నందిత ?18 లక్షలు మంజూరు చేసిన విషయం తెలిసిందే.అయితే కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు అనంతరం ఈ కమిటీ హాల్ మరమ్మతులు, పూర్తి పనుల కోసం ఇప్పటివరకు ఏ నిధులు కూడా మంజూరు కాలేదు. ఈ ప్రాంతంలో దాదాపు 600 ఇళ్ల ప్రజలు నివసిస్తుండగా కమిటీ హాల్ అందుబాటులో లేక తీవ్ర అసౌకర్యం ఎదుర్కొంటున్నారు. బై ఎలక్షన్ సమయంలో ప్రస్తుత ఎమ్మెల్యే శ్రీ గణేష్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఒకటిన్నర సంవత్సరాల్లో ?6000 కోట్ల అభివృద్ధి చేసాం అని చెప్పిన హామీలు ఇప్పటికీ అమలు కాలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పేరుతో చెప్పిన ఈ హామీలు అబద్ధాలు గా మారాయని స్థానికులు పేర్కొన్నారు.అందువల్ల కట్టమైసమ్మ కృష్ణనగర్ కమిటీ హాల్ పనులను తక్షణమే పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తేవాలని ప్రాంత ప్రజలు డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను ప్రాధాన్యతగా తీసుకోవాలని ఎమ్మెల్యే గణేష్‌కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుమార్ ముదిరాజ్, సీనియర్ నాయకులు దేవాల్లపల్లి శ్రీనివాస్, శామ్‌రెడ్డి, కుమార్ గౌడ్, పోచమ్మ, ఎల్లమ్మ, శారదా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టీ.ఎన్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సమస్యలు లేకుండా కొనుగోల్లు వేగవంతం చేయాలి

**- కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎల్లల జలపతి రెడ్డి**

మల్లాపూర్ నవంబర్ 15,ప్రజాజ్యోతి: రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా కొనుగోల్లు వేగవంతం చేయాలని జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి అన్నారు.శనివారం మల్లాపూర్ మండలకేంద్రంలోని మార్కెట్ యాడ్ లో ఏర్పాటుచేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు.కొనుగోలు





కేంద్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు.కేంద్రంలో ఇప్పటికే 800 క్వింటాళ్ల మక్క జోకినట్లు నిర్వాహకులు వివరించారు. అయితే లారీలు అందుబాటులో లేక కొనుగోలు నిలిచిపోయినట్లు రైతులు జలపతి రెడ్డికి తెలిపారు. దీనిపై వెంటనే స్పందించిన ఆయన సంబంధిత అధికారులకు ఫోన్ చేసి రవాణా వాహనాలు తక్షణమే పంపించాలని కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మరిపెల్లి మల్లయ్య, బండారి రమేష్, సిరిపురం రవీందర్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, సోమయ్య,పెరుమాండ్ల రాజేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జగిత్యాల అర్బన్ , నవంబర్15,ప్రజాజ్యోతి జగిత్యాల లోని అర్బన్ గ్రామంల్లో2025 నవంబర్16 ఆదివారం రోజున ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు 11 కేవీ సోమనపల్లి ఫీడర్ లో 11 కెవి లైనుకి దగ్గర ఉన్న




చెట్టుకొమ్మలు తొలగించడం ఉన్నందువలన హబ్సీపూర్, సంగంపల్లి, సోమనపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడును, కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరు అని బి.సుందర్ ఏ ఏ ఈ పొలాస వారు తెలిపారు కావున విద్యుత్ వినియోగ దారుల మాతో సహకరించ గలరు అని కోరారు.

# జీరో టిల్లేజ్ తో మొక్కజొన్న సాగు మేలు

**ఏవో యోగిత**

కథలాపూర్, నవంబర్ 12(ప్రజాజ్యోతి): జీరో టిల్లేజ్తో మొక్కజొన్న సాగు చేపట్టడం వల్ల అధిక లాభాలు పొందవచ్చునని మండల వ్యవసాయాధికారి యోగిత సూచిస్తున్నారు. శనివారం తకళ్ళపెల్లి గ్రామంలో జీరో టిల్లేజ్ పద్ధతిలో సాగు చేసిన మొక్కజొన్న పంటలను క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీరో టిల్లేజ్ పద్ధతిలో మొక్కజొన్న సాగు వల్ల నేలను తయారు చేయడం, భూమిని దున్నుకోవడం వంటి సమస్యలు ఉండవని సమయం వృథా



కాదన్నారు. ఈ పద్ధతిలో కొయ్యకాలు మొలకెత్తకుండా ఎకరానికి పారక్వాట్ మందును 200 లీ.నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. కలుపు నివారణకు విత్తిన రెండు రోజుల లోపు అట్రాజిన్ 50% 1కేజీ మందును ఎకరాకు 200లీ.నీటిలో పిచికారి చేయాలని, 20-25 రోజులకు వెడల్పాటి కలుపు మొక్కలు నివారణకు 500 గ్రా. 2, 4-డి సోడియం సాల్ట్ 200 లీ. నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. కత్తెర పురుగు ఉధృతి గుర్తించినట్లయితే నివారణకు ఇమామెట్టిన్ బెంజోయేట్ 80 గ్రా,( లేదా )స్పెనోసాడ్ 60మీ.లీ ఎకరాకు 200 లీ. నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవో మౌనిక, రైతులు మల్లారెడ్డి, దమ్మ సంజీవరెడ్డి, దమ్మ మల్లయ్య, బల్లం తిరుపతి, మేడిపల్లి సుజాత, బల్లం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తి శిఖరం.. భగవాన్ బిర్సా ముండా...

జగిత్యాల ప్రతినిధి,నవంబర్15,ప్రజాజ్యోతి జిల్లా కలెక్టరేట్ లో బిర్సా ముండా 150 జయంతి సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ )బి.ఎస్ లత ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు 25 ఏళ్ల వయసులోనే బ్రిటిష్ సామ్రాజ్యవాదుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోధుడు బిర్సా ముండా అని,బ్రిటిష్ పాలకులు, స్థానిక భూస్వాములు గిరిజనుల భూములు ఆక్రమించి అనేక దురాగతాలకు పాల్పడుతున్న రోజుల్లో- భగవాన్ బిర్సా నాటి సామాజిక ఆర్థిక అన్యాయాన్ని ఎదిరించి నిలిచారని పేర్కొన్నారు. ధర్తీ ఆబా'(భూమికి తండ్రి)గా ప్రసిద్ధుడైన భగవాన్ బిర్సా 1890 దశకం చివరిలో 'ఉల్గులన్' పేరిట బ్రిటిష్ అరాచక శక్తులపై జరిగిన ఒక గొప్ప తిరుగుబాటుకు నాయకత్వం వహించారని స్మరించారు. భగవాన్ బిర్సా అడవిబిడ్డలు తమ భూమిని తామే సాగుచేసుకునే హక్కు కోసం, గిరిజన జాతుల ఆచారాలు, సాంఘిక విలువల గౌరవం తీసుకురావడం కోసం పోరాడినందుకు కేంద్ర ప్రభుత్వం అయన స్మారకంగా 2021 నవంబర్ 15 తారీఖు ను 'జన జాతీయ గౌరవ దివస్' భారత ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కోరుట్లలో పనిచేయని ట్రాఫిక్ సిగ్నల్... ప్రయాణికులకి నరకయాతన

కోరుట్ల నవంబర్ 15 ప్రజాజ్యోతి కోరుట్ల పట్టణంలో కొన్ని నెలలుగా పనిచేయని ట్రాఫిక్ సిగ్నళ్ల వల్ల ప్రయాణికులు, విద్యార్థులు, కాలినడకన వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా ఈ పరిస్థితిని వరుసగా ఫిర్యాదులు చేసినా మున్సిపల్ కమిషనర్ మాత్రం పట్టించుకోకపోవడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. రక్తికట్టే రద్దీ, మధ్య రోడ్డులోనే నిలిచిపోయే వాహనాలు,పిల్లలు ముసలివాళ్ల ప్రాణాలు పణంగా పెట్టి దారి దాటాల్సిన పరిస్తితి ఏర్పడినా, మున్సిపాలిటీ కనీస స్పందన ఇవ్వకపోవడం స్థానికులను తీవ్రంగా మండిపడేలా చేస్తోంది.

- నామమాత్రపు ఏర్పాట్లు... నిజానికి విఫలం

కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నళ్లు రోజంతా పనిచేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సిగ్నల్ లేకపోవడంతో వాహనాలు ఎవరికి పడితే వారికి ముందుకు దూసుకెళ్తుండటంతో రోడ్లపై గందరగోళం నెలకొంటోంది.ప్రత్యేకంగా కాలినడకన వెళ్లేవారు పిల్లలు, మహిళలు, పెద్దవారు రద్దీ మధ్య ప్రాణాలు పణంగా పెట్టి దారి దాటాల్సి వస్తోంది. సిగ్నల్ పనిచేయకపోవడంతో తరుచూ చిన్నపాటి ప్రమాదాలు, బైక్ స్లిప్పులు, వాహనాల ఢీకొనివేళ్లు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. సమస్యను పలుమార్లు తెలియజేసినా మున్సిపాలిటీ నుంచి మాత్రం స్పందన లేకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది.

- ట్రాఫిక్ సిగ్నల్ లను పనిచేసేలా మరమ్మత్తులు



చేపడతాం

"ట్రాఫిక్ సిగ్నళ్ల సమస్యపై ప్రజలు వ్యక్తం చేస్తున్న ఆందోళనలను తీవ్రంగా పరిగణించాం. సిగ్నల్ పనిచేయకపోవడానికి కారణాలు గుర్తించి వెంటనే మరమ్మతులు చేయాలని సంబంధిత శాఖలకు ఆదేశించాం.ప్రజలకు సురక్షితమైన ప్రయాణ వాతావరణం కల్పించడం మున్సిపాలిటీ బాధ్యత... దీనిపై తక్షణ చర్యలు తీసుకుంటాం."

- మున్సిపల్ కమిషనర్ రవీందర్

కోరుట్లలో ట్రాఫిక్ సిగ్నల్ స్తంభనం... ప్రజలు ప్రమాదంలో!

పట్టణం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నా, ట్రాఫిక్ నియంత్రణ పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.





సిగ్నల్స్ పనిచేయకపోవడంతో ప్రమాదాల ముప్పు పెరిగిపోగా, రద్దీ సమయంలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పునరుద్ధరించి ప్రజల భద్రతను కాపాడాలని కోరుట్ల పట్టణంలో పలువురు ప్రభుత్వాన్నికి మరియు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

ఎండి. ఇర్ఫాన్ ముస్తఫా, సామాజిక కార్యకర్త కోరుట్ల

# పాఠశాలల అభివృద్ధి పనులను జిల్లా అధికారులు పర్యవేక్షించాలి

**...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ప్రతి జిల్లా అధికారికి రెండు ప్రభుత్వ పాఠశాలలు కేటాయింపు**

**నవంబర్ 22 నాటికి నిరుపయోగంగా ఉన్న బ్యాంకు ఖాతాల వివరాలు అందించాలి**

**పాఠశాలల పర్యవేక్షణ, ప్రభుత్వ బ్యాంక్ ఖాతాల నిర్వహణ పై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), నవంబర్-15:- జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసే విధంగా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం





జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పాఠశాలల పర్యవేక్షణ, ప్రభుత్వ బ్యాంక్ ఖాతాల నిర్వహణ పై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ శాఖలలో వినియోగించని బ్యాంకు ఖాతాలలో జమ చేసి ఉన్న ఆర్.బి.ఐ నుంచి వెనక్కి తీసుకునేందుకు కే.వై.సి వివరాలు, రిక్వెస్ట్ లెటర్ సంబంధిత శాఖలు అందించాలని కలెక్టర్ సూచించారు. నవంబర్ 22 నాటికి పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ శాఖల పరిధిలో ఉపయోగించని బ్యాంకు ఖాతాల నుంచి ఆర్.బి.ఐ ఫ్రీజ్ చెసిన డబ్బులు వెనక్కి తీసుకునేందుకు కార్యచరణ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. డిసెంబర్ చివరి నాటికి పెద్దపెల్లి జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో అవసరమైన మౌలిక వసతుల పనులు పూర్తి చేసే దిశగా నిధులు మంజూరు చేయడం జరిగిందని, కలెక్టరేట్ నుంచి దాదాపు 30 కోట్ల నిధులు మంజూరు చేసి పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన పనులు చేపట్టామని అన్నారు.ప్రతి జిల్లా అధికారికి రెండు ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసి, అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించాలని, రాబోయే 5 సంవత్సరాలకు సంబంధించి పాఠశాలలో అవసరమైన మేర అభివృద్ధి పనులు జరిగేలా చూడాలని, పాఠశాల అవసరాలకు ఇంకా ఏమైనా పనులు చేపట్టాల్సి ఉంటే ప్రతిపాదనలు అందించాలని అవసరమైన నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు అందరూ పాల్గొన్నారు.

# ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు

**నివాళులు అర్పించిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ -15(ప్రజాజ్యోతి) గిరిజన హక్కుల కోసం పోరాడిన ఉద్యమ నాయకుడు బిర్సా ముండా జయంతి వేడుకలను గిరిజన సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం




వేడుకలు నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, బిర్సా ముండా చిత్రపటానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. గిరిజన హక్కుల కోసం పోరాడిన ఉద్యమ నాయకుడు బిర్సా ముండా అని కొనియాడారు. ఇక్కడ డీటీడబ్ల్యూఓ సంగీత, ఏఓ రాంరెడ్డి, డీఎం డబ్ల్యూఓ భారతి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, ఎల్డీఎం మల్లికార్జున రావు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లతో నెరవేరుతున్న సొంత ఇంటి కల

- **ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని ఇల్లు పూర్తి చేసుకోవాలి**
- **మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**
- **అనంతారంలో ఇందిరమ్మ ఇంటిలో గృహ ప్రవేశం**
- **హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
- **ఇల్లంతకుంట లో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ**

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ - 15 (ప్రజాజ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంతో సొంత ఇంటి కల నెరవేరుతున్నదని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.ఫిల్లర్ రూఫింగ్ తో ఖర్చు ఆదా ఈ సందర్భంగా ఇల్లంతకుంటలో ఉన్న 40, ఓబులాపూర్ లో 24 ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేసి, ప్రొసీడింగ్స్ ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ పంపిణీ చేశారు. హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన పేద ప్రజల స్వంత ఇంటి కల నెరవేరుతున్నదని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని వెల్లడించారు. నాలుగు విడతల్లో రూ. ఐదు లక్షల ఆర్థిక



ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ కలిసి ప్రారంభించారు. ఇంటిలో ఉష్ణోగ్రత కొన్ని డిగ్రీలు తగ్గించేందుకు, స్లాబ్ నిర్మాణ ఖర్చు తగ్గించేందుకు ఫిల్లర్ రూఫింగ్ విధానంలో పూర్తి చేయడాన్ని చూసి అభినందించారు.

అనంతారం గ్రామంలో గన్నెపల్లి అనూష అనే లబ్ధిదారు ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసుకోగా, నూతన గృహ ప్రవేశానికి ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ హాజరయ్యారు. గృహ ప్రవేశం చేసి, లబ్ధిదారుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడారు. ప్రజా ప్రభుత్వంలో సహాయం ప్రభుత్వం మంజూరు చేస్తుందని వెల్లడించారు. వివిధ దశల్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని పిలుపు ఇచ్చారు.అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు బాధ్యతలు నిర్వర్తిస్తున్న అధికారులు, సిబ్బందిని అభినందించారు. తుది దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేసి, గృహ ప్రవేశానికి ఆహ్వానించాలని పేర్కొన్నారు.

కార్యక్రమంలో తహసిల్దార్ ఫారూఖ్, ఎంపీడీఓ శశికళ, హౌసింగ్ డీఈ ఖాజా ముజఫర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోల్లలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి..

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్..**

జగిత్యాల ప్రతినిధి,నవంబర్15,ప్రజాజ్యోతి.. జగిత్యాల జిల్లా లోని పెగడపల్లి మండల కేంద్రంలో, కొండయ్యపల్లి గ్రామంలో, గొల్లపల్లి మండల కేంద్రంలో ,రాపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వరి ధాన్య బస్తాల బరువును స్వయంగా తనిఖీ చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా కొనుగోలు జరిగేలా



చూడాలని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు. కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని ఆలస్యం లేకుండా వెంటనే రైస్ మిల్లులకు తరలించే చర్యలుతీసుకోవాలని, వాహనాల రవాణా ప్రక్రియలో ఎలాంటి అంతరాయం లేకుండా అధికారులు , మిల్లర్లు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ప్రతి కేంద్రంలోఅవసరమైన సిబ్బంది, తూకం పరికరాలు, టైంలైన్స్ ఖచ్చితంగా పాటించాలని సూచించారు.వీరి వెంట జితేందర్ రెడ్డి, డి సి వో మనోజ్ కుమార్, మండల తహసీల్దార్లు, వ్యవసాయాధికారులు ,ఇతర సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# కుక్క కరిచిన కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 15 (ప్రజాజ్యోతి) కుక్క, కోతి కరిచిన వారికి చికిత్స పట్ల ప్రత్యేక పర్యవేక్షణ అవసరమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ శనివారం సందర్శించారు.

చికిత్స కోసం వచ్చిన పలువురు వృద్ధులతో మాట్లాడి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. బిపి, షుగర్ వంటి వ్యాధులకు కావలసిన మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా ఇస్తారని వారికి సూచించారు. వృద్ధురాలికి అవసరమైన మాత్రలను అందజేశారు. 40 సంవత్సరాలు దాటిన మహిళలకు విటమిన్, ఐరన్, కాల్షియం మాత్రలను పంపిణీ చేయాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు.

కుక్క, కోతి కరిచిన వారిపై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలని, క్రమం తప్పకుండా చికిత్స అందిస్తూ కోర్సు పూర్తయ్యే వరకు నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని ఆదేశించారు. చిన్నారుల నెలవారి టీకాలు, గర్భిణీల నాలుగు ఆరోగ్య పరీక్షలు 100 శాతం పూర్తి చేయాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలు, ఇతర వైద్య సేవలను సూచించే బోర్డులను ఏర్పాటు చేయాలని తెలిపారు.

విటమిన్ గార్డెన్ పై దృష్టి పెట్టాలి

ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విటమిన్ గార్డెన్లపై



బయోసైన్స్ ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు.

పాఠశాలల్లో విటమిన్ గార్డెన్లను ఆకర్షణీయంగా ఏర్పాటు చేయడమే కాకుండా పండిస్తున్న కూరగాయలు, ఆకుకూరల్లో ఏ రకమైన విటమిన్లు, మినరల్స్ ఉన్నాయో విద్యార్థులకు తెలిసేలా ప్రదర్శన బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. తీసుకునే ఆహార పదార్థాల ద్వారా శరీరానికి ఏ రకమైన విటమిన్లు అందుతాయో తెలియజేయడమే విటమిన్ గార్డెన్ ప్రధాన ఉద్దేశమని అన్నారు. ప్రతి పాఠశాలలో స్నేహిత బోర్డులు, విద్యార్థుల కెరియర్ చార్ట్ తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, విద్యాశాఖ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి ఉన్నారు.

# స్ఫూర్తి శిఖరం.. భగవాన్ బిర్సా ముండా...

జగిత్యాల ప్రతినిధి,నవంబర్15,ప్రజాజ్యోతి జిల్లా కలెక్టరేట్ లో బిర్సా ముండా 150 జయంతి సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ )బి.ఎస్ లత ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు 25 ఏళ్ల వయసులోనే బ్రిటిష్ సామ్రాజ్యవాదుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోధుడు బిర్సా ముండా అని,బ్రిటిష్ పాలకులు, స్థానిక భూస్వాములు గిరిజనుల భూములు ఆక్రమించి అనేక దురాగతాలకు పాల్పడుతున్న రోజుల్లో- భగవాన్ బిర్సా నాటి సామాజిక ఆర్థిక అన్యాయాన్ని ఎదిరించి నిలిచారని పేర్కొన్నారు. ధర్తీ ఆబా'(భూమికి తండ్రి)గా ప్రసిద్ధుడైన భగవాన్ బిర్సా 1890 దశకం చివరిలో 'ఉల్గులన్' పేరిట బ్రిటిష్ అరాచక శక్తులపై జరిగిన ఒక గొప్ప తిరుగుబాటుకు నాయకత్వం వహించారని స్మరించారు. భగవాన్ బిర్సా అడవిబిడ్డలు తమ భూమిని తామే సాగుచేసుకునే హక్కు కోసం, గిరిజన జాతుల ఆచారాలు, సాంఘిక విలువల గౌరవం తీసుకురావడం కోసం పోరాడినందుకు కేంద్ర ప్రభుత్వం అయన స్మారకంగా 2021 నవంబర్ 15 తారీఖు ను 'జన జాతీయ గౌరవ దివస్' భారత ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రాజీమార్గమే రాజమార్గము జడ్జి మారగాని శ్రీనివాస్

సత్తుపల్లి నవంబర్15(ప్రజా జ్యోతి)
రాజీ మార్గమే రాజమార్గము అని 6వ జిల్లా అదనపు జడ్జి మారగాని శ్రీనివాస రావు అన్నారు. శనివారం స్థానిక కోర్టు ప్రాంగణంలో ప్రత్యేక లోక్ అదాలత్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షణిక ఆవేశాలకు పోయి,కక్షలు పెంచుకునే దానికంటే ఒకరినొకరు రాజీ పడి కేసులను తగ్గించుకుంటే మంచిదని,దీని ద్వారా సమయము,వ్యయము ఆదా అవుతాయని



వివరించారు. రాజీ కాబడిన కేసులు ప్రతి ఒక్కరూ తెలుసుకొని రాజీ పడాలని కోరారు. అనంతరం న్యాయ విజ్ఞాన సదస్సుల గురించి, న్యాయం గురించి పూర్తిగా వివరించారు. పి ఎల్ సి కేసులు,న్యాయ విజ్ఞాన సదస్సులు ,పారా లీగల్ వాలంటీర్ల నియమించుట, ఉచిత న్యాయం సహాయం చేయుట, జైలు అదాలత్ నిర్వహించటం,లోక్ అదాలత్ నిర్వహించడం వంటి వాటిపై క్షుణ్ణంగా వివరించారు. రాజి కాపాడిన కేసులను కేసులను రాజీ చేసి ఇద్దరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్ కే మీరా కాసిం, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ బిఎస్ఎన్ సుమ బాల, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ లావణ్య, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గోపాల్ రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వ రరావు, బార్ లైబ్రరీ సెక్రెటరీ నల్లగట్ల విజయకుమార్, న్యాయవాదులు బొర్రా వెంకట్రావు,రామకృష్ణ, న్యాయవాదులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# గేటు కారేపల్లి లో బిర్సా ముండ జయంతి ఉత్సవ వేడుకలు.

కారేపల్లి, నవంబర్ 15, ప్రజా జ్యోతి:
సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామంలో శనివారం గిరిజన భగవానుడు బిర్సా ముండా 150 వ జయంతి వేడుకలను గ్రామపంచాయతీ కార్యదర్శి కె. అనూష ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ
గిరిజన విప్లవ శంఖం,రౌద్ర రూపమెత్తిన కొదమ సింహం !ఎరుపెక్కిన అరణ్య నేత్రం,మత మార్పిడి గ్యాంగుల కు వెన్నులో వణుకు పుట్టించిన ఆదివాసి సింహం,పార్లమెంట్ సెంట్రల్ హాల్లో చిత్ర పటానికి స్థానం





సంపాదించుకున్న జార్ఖండ్ విప్లవ కెరటం ముండా గిరిజన ఆరాధ్య దైవం. అక్రమ మతమార్పిడుల పై పోరాడి కారాగారంలోనే అసువులు బాసిన ఆదివాసి విప్లవ వీరుడికి ఘన నివాళులు, మతాలు వద్దు, ఆదివాసి లు పూజించేటటువంటి ప్రకృతి పంచభూతాలు ముద్దు అని గిరిజనులను చైతన్య పరిచిన మహాయేదుడని ఆమె పేర్కొన్నారు.
అప్పటి బ్రిటిష్ ప్రభుత్వంపై తన జాతి కొరకు బ్రిటిష్ వారి కి వ్యతిరేకంగా విరోచిత పోరాటాలు చేసిన మహాయోధుడు అని ఆమె అన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి ఉపాధ్యాయులు విజయ, నాగమణి, లక్ష్మి గ్రామ పెద్దలు సాయన్న తిరుపతయ్య, చెరుకూరి వెంకటేశ్వర్లు, చెరుకూరి రామారావు, జక్కుల మల్లయ్య గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల్లో పర్యవేక్షణ లోపాలు-సమయ పాలన లేని సిబ్బందిపై స్థానికుల ఆగ్రహం

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 15, ప్రజా జ్యోతి;
అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రం అంకమ్మగుడి సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో టీచర్, ఆయమ్మ సమయపాలన పాటించడం లేదని స్థానికులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సేవలు అందించాల్సి ఉన్నా, సిబ్బంది ఇష్టాను సారంగా వచ్చి వెళ్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.




శనివారం ఉదయం సుమారు 9:30 సమయంలో పత్రికా ప్రతినిధి సెంటర్‌కు వెళ్లి చూడగా, అంగన్వాడీ తాళం వేసి మూసి ఉండటం స్థానికుల్లో అసంతృప్తిని పెంచింది. చిన్నారుల పోషణ, గర్భిణీ–బాలింతల ఆరోగ్యం, కిశోర బాలబాలికల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన అంగన్వాడీ కేంద్రాలు అధికారుల పర్యవేక్షణ లోపంతో అస్తవ్యస్తంగా మారుతున్నాయని ప్రజల్లో అభిప్రాయాలు వినిపిస్తు న్నాయి. మండలవ్యాప్తంగా 42 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నప్పటికీ, పలుచోట్ల కార్యకర్తలతో పాటు ఆయాల పోస్టులు ఖాళీగా ఉండటం, ఉన్న సిబ్బంది సమయపాలన పాటించకపోవడం కేంద్రాల పనితీరును దెబ్బతీస్తోంది. సూపర్వైజర్లు కూడా పది రోజులకు ఒకసారి మాత్రమే పర్యవేక్షణకు వస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.
ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది:
చిన్నారుల్లో విద్యాభిలాష పెంపొందించడం, పౌష్టికాహారం అందించడం, బాలింతలు ఆరోగ్యంగా ఉండేలా చూడడమే అంగన్వాడీల అసలు ఉద్దేశ్యం. కానీ పనితీరు నిర్లక్ష్యం కారణంగా కొన్ని కేంద్రాల్లో సరుకులు సరిగ్గా పంపిణీ కాకపోవడం, మరికొన్ని చోట్ల సిబ్బంది హాజరు నమోదవకపోవడం వల్ల ప్రభుత్వ లక్ష్యం అసలు దిశకు చేరడం లేదని ప్రజలు వాపోతున్నారు.
సూపర్వైజర్ స్పందన:
అన్నపురెడ్డిపల్లి సెక్టార్ సూపర్వైజర్ మేడిది మహాలక్ష్మి ను ఫోన్ ద్వారా వివరణ కోరగా:
ప్రతి నెల సెక్టార్ మీటింగ్‌లో సమయపాలన, బాధ్యతల నిర్వహణపై టీచర్లకు ప్రత్యేకంగా సూచనలు అందించుతున్నామని తెలిపారు. అయినా మార్పు కనిపించని సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె వెల్లడించారు.

# జీవనశైలిలో స్వల్ప మార్పులతో మధుమేహం నియంత్రణ

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక మానవ జీవనశైలిలో స్వల్ప మార్పులతో మధుమేహం నియంత్రణ సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ లో ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా మధుమేహం – ఆరోగ్యకరమైన జీవన శైలిపై




నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మధుమేహం సైలెంట్ కిల్లర్ లాంటిదని, దీని నుంచి చిన్న, చిన్న జాగ్రత్తలు పాటించి మనల్ని, మన సన్నిహితులను కాపాడుకోవచ్చని అన్నారు. షుగర్ ను నిర్లక్ష్యం చేస్తే గుండె సంబంధిత వ్యాధులు, కిడ్నీ ఫెయిల్యూర్ వంటి తీవ్రమైన సమస్యలు వస్తాయని, షుగర్ శరీరంలో అన్ని అవయవాలను పాడు చేస్తుందని అన్నారు.ప్రతిరోజు కనీసం అరగంట సమయం నడకకు కేటాయించాలని కలెక్టర్ సూచించారు. షుగర్ నియంత్రణకు వైట్ రైస్ స్వీకరణ తగ్గించాలని, మన ఆహారంలో ఫ్రై ఐటెమ్స్ లేకుండా చూసుకోవాలని,మన పూర్వీకులు తినే రాగులు, జొన్నలు, చిరు ధాన్యాలు ఆహారంలో భాగం చేసుకోవాలని అన్నారు.చిన్నపిల్లల్లో కూడా మధుమేహం వస్తుందని, పిల్లలు ఎక్కువగా ఫోన్ వాడకుండా ఔట్ డోర్ గేమ్స్ ఎక్కువ ఆడాలని అన్నారు.దైనందిన జీవితలో మనం చేసే స్వల్ప మార్పులతో మన ఆరోగ్యం బాగు పడుతుందని, భవిష్యత్తులో డయాలసిస్, గుండె సంబంధిత చికిత్సలు చేసుకోవాల్సిన అవసరం ఉండదని అన్నారు. ప్రజలు రెగ్యులర్ గా షుగర్, బీపి చెక్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు మాట్లాడుతూ



మధుమేహం వ్యాధి నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు అవగాహన ర్యాలీ నిర్వహించామని అన్నారు. ఖమ్మం జిల్లాలో 55 వేల 829 మంది షుగర్ పేషెంట్ లను గుర్తించి మందులు ప్రతి నెలా పంపిణీ చేస్తున్నామని అన్నారు.డిప్యూటీ డీఎంహెచ్ఓ చందు నాయక్ మాట్లాడుతూ మధుమేహం వచ్చిన 100 మందిలో 50 మంది నిర్ధారణ కాకపోవడం, తగిన జాగ్రత్తలు మందులు వాడకపోవడం వల్ల తీవ్రంగా ఆరోగ్యం దెబ్బతింటున్నారని అన్నారు. మన ఆహార అలవాట్లు మార్చుకొని షుగర్ వ్యాధి నియంత్రించే అవకాశం ఉంటుందని అన్నారు.ప్రతి మండలంలో మధుమేహం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు.ప్రతి రోజు ఉదయం కనీసం అరగంట సమయం వాకింగ్ చేయాలని, అన్నం తగ్గించాలని, చిరు ధాన్యాలు, కూరగాయలు ఎక్కువగా స్వీకరించాలని అన్నారు.అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ లో జిల్లా కలెక్టర్ వైద్య పరీక్షలు చేయించుకొని మహిళా మార్ట్ ద్వారా కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆరోగ్యకరమైన సహజసిద్ధమైన ఉత్పత్తుల ప్రదర్శన స్టాల్ ను సందర్శించారు.అంతకుముందు ఎస్.ఆర్. గార్డెన్స్ నుండి కలెక్టరేట్ వరకు మధుమేహ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లు ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు.ఉదయం డయాబెటిస్ రోగులకు కలెక్టరేట్ లో వైద్య పరీక్షలు చేసి సంబంధిత డాక్టర్లచే మధుమేహం రాకుండా, వచ్చిన తర్వాత తీసుకోవాల్సిన నియంత్రణ జాగ్రత్తలపై పూర్తిగా అవగాహన కల్పించారు.సమాచార శాఖ సాంస్కృతిక సారధి కళాకారులచే మధుమేహం, ఆరోగ్యకరమైన జీవన శైలిపై ఆట, పాటల ద్వారా వివరిస్తూ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డి.సి.హెచ్.ఎస్. డాక్టర్ రాజశేఖర్, వైద్యాధికారులు డా.గణేష్,డా.సీతారాం,డా.వేణుగోపాల్, వైద్య కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, ఫ్యాకల్టీ, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా డెయిరీ లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ఇందిరా మహిళా డెయిరీ లబ్ధిదారుల ఎంపిక, నిర్వహణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక ఇందిరా మహిళా డెయిరీ నిర్వహణకు లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరా మహిళా డెయిరీ రెండవ విడత లబ్ధిదారుల ఎంపిక, నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మహిళా డెయిరీ మెరుగ్గా నిర్వహించేందుకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, మేనేజర్ లుగా ఎంబీఏ అభ్యర్థులను ఔట్ సోర్సింగ్ విధానంలో నియమించేందుకు వీలుగా అడ్మిన్ బడ్జెట్ ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు.భవిష్యత్తులో 5 వేల మంది లబ్ధిదారులకు 2 పశువుల చొప్పున 10 వేల పశువులు పంపిణీ చేసే నేపథ్యంలో దానికి అనుగుణంగా పాల కొనుగోలు, విక్రయం వంటి పనులను పర్యవేక్షించేందుకు కట్టుదిట్టమైన మేనేజ్మెంట్ సిద్ధం చేయాలని అన్నారు.లబ్ధిదారుల ఎంపికలో ఎంపీడీఓలు జాగ్రత్తలు పాటించాలని, మనం సబ్సిడీ క్రింద అందించే పశువుల యూనిట్లు, ఇతర పరికరాలు ఎట్టి పరిస్థితుల్లో అమ్ముకునేందుకు, దుర్వినియోగంకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో ఒత్తిడిలు పట్టించుకోవద్దని, నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని అన్నారు.ప్రస్తుతం పశువుల యూనిట్ల పంపిణీ ప్రతి మండల పరిధిలో 50 మంది లబ్ధిదారుల చొప్పున ముందుగా ఎంపిక చేయాలని, పాల వ్యాపారంలో అనుభవం ఉన్న వారిని ఎంపిక చేస్తే మెరుగైన ఫలితాలు వస్తాయని కలెక్టర్ తెలిపారు.పశువుల కొనుగోలులో ఎటువంటి తప్పులు జరిగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి క్లస్టర్ పరిధిలో అందించే వాహనాలు, సోలార్ షెడ్స్ పశువుల యూనిట్ లబ్ధిదారుల సంఖ్య సమానంగా ఉండేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు. లబ్ధిదారులకు శిక్షణ కార్యక్రమం సైతం క్లస్టర్ వారీగా నిర్వహించాలని అన్నారు.పారదర్శకంగా నాణ్యమైన పశువులను కొనుగోలు చేసి ప్రాజెక్టు సక్సెస్ చేసి రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. పైరవీలకు తావు లేకుండా ఆసక్తి, అనుభవం ఉన్న లబ్ధిదారులను ముందుగా ఎంపిక చేసి పశువులు అప్పగించాలని, ఎట్టి పరిస్థితుల్లో లబ్ధిదారులు పశువులు అమ్మడానికి వీలు లేదని అన్నారు.పాడి పశువుల కోసం పశువుల షెడ్డు నిర్మించేలా చూడాలని, పశువుల షెడ్డు మీద సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేయాలని, దీనికి పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం అనుసంధానం చేయాలని, దీనిపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని అన్నారు.పాడి పశువుల కొనుగోలులో లబ్ధిదారులు కూడా భాగస్వామ్యం కావాలని,అనుమతితోనే కొనుగోలు ఫైనల్ చేయాలని కలెక్టర్ తెలిపారు. పాడి పశువుల కొనుగోలు కు సంబంధించిన డాక్యుమెంటేషన్ పక్కాగా ఉండాలని, ప్రతి పశువుకు తప్పని సరిగా బీమా కల్పించాలని అన్నారు. పశువుల రవాణా నిబంధనల ప్రకారం జరగాలని అన్నారు.పాడి పశువుల ఆరోగ్య స్థితిగతులను వెటర్నరీ అధికారులు పక్కాగా పర్యవేక్షించాలని,పశువులకు అవసరమైన ఆహారం ముందుగానే సిద్ధం చేసుకోవాలని, ప్రతి పశువుకు ట్యాగ్ తప్పనిసరిగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో రీసైక్లింగ్ కు




ఆస్కారం ఉండవద్దని అన్నారు. పాడి పశువులు కొనుగోలు చేసే లబ్ధిదారులకు అందించిన తర్వాత జిల్లాలో ర్యాండంగా తనిఖీలు నిర్వహించి రిపోర్టు తెప్పించు కుంటానని, ఎటువంటి పొరపాట్లు జరిగిన చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రతి వారం ఎక్కడి నుండి పాడి పశువులు కొనుగోలు చేయాలి, ఏ లబ్ధిదారులకు అందించాలి పకడ్బందీ షెడ్యూల్ రూపొందించాలని అన్నారు. మనం కొనుగోలు చేసే ప్రతి పాడి పశువు ఆరోగ్య స్థితిగతులు ముందుగానే పరీక్షించాలని అదనపు కలెక్టర్ సూచించారు.పాడి పశువులకు అవసరమైన మేత కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, వీటి తయారీ కోసం నిరుపయోగంగా ఉన్న అసైన్డ్ ప్రభుత్వ భూములను గుర్తించి వాటిని పశువుల మేతకు అవసరమైన గడ్డి పెంపకానికి వినియోగించాలని అన్నారు. మన పరిసర ప్రాంతాలలో పాల డిమాండ్ ఎంత ఉంది, ఎక్కడ సరఫరా చేయొచ్చు వంటి అంశాలను పరిశీలించి మార్కెటింగ్ ప్రణాళిక తయారు చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి. ఓ. సన్యాసయ్య, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసరావు, ఈడి ఎస్సీ కార్పొరేషన్ నవీన్ బాబు, మధిర నియోజకవర్గం ఎంపీడీఓలు,ఏపీఎంలు,డీపీఎంలు, డెయిరీ ఏపీఓ.,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేను నడిచేందుకు నా ఫుట్ పాత్ నాకు కావాలి

- ఫుట్ పాత్ లను క్లియర్ చేయాలి.
- డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలి.
- అక్రమ నిర్మాణాలకు చేయూతనిస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలి.
- ఐటీడీఏ పీవో, కలెక్టర్ లు స్పందించాలి.

భద్రాచలం టౌన్, నవంబర్ 15(ప్రజాజ్యోతి)
భద్రాచలం పట్టణంలో విచ్చలవిడిగా ఫుట్ పాత్, డ్రైనేజీలను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు యదేచ్చగా నిర్మించారని, ప్రజలు నడిచేందుకు వీలుగా నిర్మించిన ఫుట్ పాత్ లను ఆక్రమించడం తీవ్రమైన చర్యగా పరిగణించాలని, నేను నడిచేందుకు మాకోసం ఏర్పరిచిన ఫుట్ పాత్ ను తక్షణమే ఏర్పాటు చేయాలని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్ డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణంలో అవినీతి సామ్రాజ్యం పెట్రేగుతూ విచ్చలవిడిగా అధికార యంత్రాంగాన్ని లోపరుచుకొని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాలిబాటను సైతం ఆక్రమించి అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టడం, దానికి సంబంధిత అధికారులు చేయూతనిచ్చే విధంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని ఆయన



విమర్శించారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ప్రజా ప్రతినిధులు కూడా స్పందించకపోవడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంత చట్టాలను పరిరక్షించాల్సిన అధికారులు ఈ మధ్యకాలంలో విచ్చలవిడిగా తమకున్న రాజకీయ పలుకుబడి, అండదండలతో తాము చెప్పిందే శాసనం అనే విధంగా ప్రవర్తిస్తున్నారని ఆయన మండిపడ్డారు. కంచె చేనును మేసే విధంగా తయారైందన్నారు. ఆదివాసీ సంఘాలు, ఆర్టిఐ కార్యకర్తలు అధికారులకు వినతి పత్రాలు అందించిన చట్ట ఉల్లంఘన చేస్తూ చోద్యం చూస్తున్నారని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలను పర్యవేక్షించి, గిరిజనుల అభివృద్ధి ధ్యేయంగా పనిచేసి, ఏజెన్సీ చట్టాలను కాపాడవలసిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సమంజసం కాదని, భద్రాచలంలో జరుగుతున్న అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలపై భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి, జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారులు స్పందించి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలా నిర్మిస్తున్న మాకేమి సంబంధం లేదన్నట్లు చోద్యం చూస్తున్న గ్రామపంచాయతీ అధికారులను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై త్వరలోనే కోర్టులో ఫిర్యాదు చేసి చట్టాలను పరిరక్షించుకునే విధంగా ప్రయత్నిస్తామన్నారు.†

# స్థానిక సమస్యలపై ప్రజా పోరాటాలు కొనసాగించాలి

- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ. జే. రమేష్

భద్రాచలం టౌన్, నవంబర్ 15(ప్రజాజ్యోతి)
సిపిఎం పార్టీ మాస్ లైన్ కార్యక్రమంలో భాగంగా గుర్తించిన స్థానిక సమస్యలపై ప్రజా పోరాటాలు కొనసాగించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ పిలుపునిచ్చారు. వై.వెంకట రామారావు అధ్యక్షతన జరిగిన పార్టీ పట్టణ కమిటీ, శాఖ కార్యదర్శుల సమావేశంలో ఆయన




మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలోని నివాస ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలు మాస్ లైన్ కార్యక్రమంలో భాగంగా పార్టీ నిర్వహించిన పాదయాత్ర,సమస్యలపై అధ్యయన యాత్ర ల సందర్భంగా పార్టీ దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలపై పోరాటాలు కొనసాగించాలని ఆయన అన్నారు. భద్రాచలం పట్టణంలోని అన్ని వార్డులలో స్థానిక సమస్యలు తీవ్రంగా ఉన్నాయని అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ పరిష్కరించడంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గుర్తించిన సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ప్రజలను సమీకరించి వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, ఎన్ నాగరాజు, జీవనజ్యోతి, సిహెచ్ మాధవరావు, కోరాడ శ్రీనివాసరావు, కనక శ్రీ, సంద్ర భూపేంద్ర, ఎస్ డి ఫిరోజ్, చాట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ వీరుడు బిర్సా ముండా 150వ జయంతి

## అన్నపరెడ్డి పల్లి మండలంలో ఘన నివాళులు

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 15, ప్రజా జ్యోతి;
ఆదివాసీ గిరిజన పోరాట యోధుడు, ప్రజా సేవకుడు భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జనజాతి గౌరవ దివస్ వేడుకలు అన్నపురెడ్డిపల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కావూరి సీత మహాలక్ష్మి ఆధ్వర్యంలో బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



ఈ సందర్భంగాఆమె మాట్లాడుత భూస్వామ్య దోపిడి, పెట్టుబడిదారీ శోషణకు వ్యతిరేకంగా అలుపెరగని పోరాటం చేసి ఆదివాసీ హక్కుల కోసం త్యాగం చేసిన బిర్సా ముండా, భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన నాయకుడని పేర్కొన్నారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు చేసిన ఆయన సేవలు అశాంతిలోనూ ప్రజలకు నిదర్శనమన్నారు.
అదే వేడుకల సందర్భంగా మర్రిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీ డి. బాలాజీ నేతృత్వంలో కూడా బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత దేశ స్వాతంత్ర్యం, ఆదివాసీల స్వయం పాలన కోసం నిరంతరం పోరాడుతూ బ్రిటిష్ నిర్బంధంలో కేవలం 24 ఏళ్ల వయసులో విషాహారం కారణంగా వీరమరణం పొందిన బిర్సా ముండా త్యాగాలు నేటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు.
కార్యక్రమాల్లో కుంజా వెంకటేశ్ దొర, స్కూల్ హెచ్ఎం కాక రమాదేవి, ఇనపనూరి రమాదేవి, మెచ్చు నరసమ్మ టీచర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు భద్రాచలం డివిజన్ కాపు సంఘం సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజన ఉత్సవం

భద్రాచలం టౌన్, నవంబర్ 15 (ప్రజాజ్యోతి)
భద్రాచలం పట్టణంలో ఆధ్వర్యంలో భద్రాచలం డివిజన్ కాపు సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన కార్యక్రమం చర్ల రోడ్ లోని డాక్టర్ పాల్ రాజ్ ఇంజనీరింగ్ కాలేజ్ క్రీడా ప్రాంగణంలో లో నిర్వహించనున్నట్లు భద్రాచలం డివిజన్ కాపు సంఘం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమాని ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ వన సమారాధనలో పూజా కార్యక్రమం, అల్పాహారం, సాంస్కృతిక, సన్మాన కార్యక్రమాలు, అతిథుల సందేశం, మధ్యాహ్న భోజనం, వినోద కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. కాపు సంఘం కార్తీక వన సమారాధనలో డివిజన్ లో ఉన్న కాపు సోదర, సోదరీమణులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## నాణ్యమైన చేప పిల్లలనే విత్తనాలుగా ఉపయోగించాలి

### ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి

ఎడపల్లి నవంబర్ 15 (ప్రజాజ్యోతి)

చెరువుల్లో చేప ఉత్పత్తి పెంచాలంటే తప్పనిసరిగా నాణ్యమైన చేప పిల్లలను మాత్రమే విత్తనాలుగా ఉపయోగించాలని ప్రభుత్వ ప్రధాన సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి సూచించారు. శనివారం జానకంపేటలోని అశోక్ సాగర్ చెరువులో చేప పిల్లలను విడిచే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ ప్రభుత్వం 100 శాతం రాయితీతో చేప పిల్లలను మత్స్యకార సంఘాలకు పంపిణీ చేస్తున్నట్లు గుర్తు చేశారు. పంపిణీ చేసే చేప పిల్లల నాణ్యతపై అధికారులు కఠినంగా పర్యవేక్షించాలని సూచించారు. నాణ్యత లోపిస్తే వాటిని వెంటనే తిరస్కరించి పంపించాలని ఆదేశించారు. నాసిరకపు విత్తనాల సరఫరాకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు దిశానిర్దేశం చేశారు. మండల స్థాయి అధికారులు తహసీల్దార్లు, ఎంపీడీవోలు తనిఖీలు జరిపి మత్స్యకారులకు నాణ్యమైన విత్తనాలు చేరేలా చూడాలని సూచించారు. మత్స్యకారులకు ప్రజలూ సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హుందాన్, మత్స్య సహకార శాఖ ఏడి ఆంజనేయస్వామి, ఎఫ్డిఓ నాయక్ మొయినుద్దీన్, మత్స్య సహకార సంఘ ప్రతినిధులు శ్రీనివాస్, హనుమంతు, బాలు, నాయకులు పులి శ్రీనివాస్, బిల్లా రామ్మోహన్, అమనుల్లా, కిషన్ గౌడ్, జయవర్ధన్ గౌడ్, బంజ శంకర్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక సత్యనారాయణ వ్రతాలు

భిక్కనూరు నవంబర్ 15 (ప్రజాజ్యోతి)

భిక్కనూరు పట్టణంలోని శ్రీ స్వయంభు సిద్ధ రామేశ్వర మహాక్షేత్రంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని శనివారం సామూహిక సత్యనారాయణ వ్రతాలను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. శివకేశవులకు ఇష్టమైన మాసం కావడంతో ఈ నెల అంతా కూడా ఆలయం భక్తులతో సందడిగా కనువిందు చేసింది.

## మెగా ఆరోగ్య శిబిరం

- ఇసనపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం
- 132 మందికి వైద్య పరీక్షల నిర్వహణ

భిక్కనూరు మండలం ఇస్సన్నపల్లి గ్రామంలో శనివారం రోజు గ్రామ పంచాయతీ ఆఫీస్ దగ్గర ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. అధికారులు డాక్టర్ శ్రావణి, రమణి, సత్యప్రియ



ఆధ్వర్యంలో... ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్ మరియు కంటి పరీక్షలతో పాటు చెవి,ముక్కు, గొంతు థైరాయిడ్ తో పాటు స్త్రీల వ్యాధులకు సంబంధించిన వైద్య పరీక్షల నిర్వహణ జరిగింది. చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్య ఉన్నవారికి మందుల పంపిణీ చేయడం జరిగింది. సుమారు 132 మందికి షుగర్,బీపీ టెస్ట్ లు చేయడం జరిగింది. ఆపరేషన్ అవసరం ఉన్న వాళ్లకు 32 మందిని మెడిసిటీ హాస్పిటల్ కు తరలించి ఉచిత ఆపరేషన్లు ఆరోగ్య పరీక్షలు చేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట కు చెందిన సామాజిక కార్యకర్త దామోదర్, జిల్లా బీసీ సంక్షేమ సంఘ ఉపాధ్యక్షుడు గుడిసె చిన్న యాదగిరి, రెడ్డి గారి స్వామి, కార్యదర్శి సుమిధ రెడ్డి, కారబర్ స్వామి తదితరులు పాల్గొన్నారు

## సింఎం రేవంత్ రెడ్డితో విన్ గ్రూప్ ఆసియా సీఈవో భేటీ

మొదటిపేజీ తరువాయి..

ఆసక్తి కనబరిచింది. ఈవీలు, బ్యాటరీ స్టోరేజీ యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు విన్ గ్రూప్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. డిసెంబరు



8, 9 తేదీల్లో జరిగే తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు హాజరుకావాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారిని ఆహ్వానించారు. ఇదిలా ఉండగా, అంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, టీపీసీసీ ఉపాధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌తో పాటు పలువురు నేతలు శనివారం ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కలిశారు.

## బీహార్ నేడు ప్రపంచవ్యాప్తంగా

# ప్రసిద్ధి



మొదటిపేజీ తరువాయి..

ముందుకు సాగుతున్నారు. దేశాభివృద్ధిలో వీలైనంత ఎక్కువగా పాల్గొంటున్నారు. గిరిజన సమాజం నుంచి అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు ఉద్భవించారు. వారు స్వేచ్ఛా జ్యోతిని ముందుకు తీసుకెళ్లారు. గిరిజన సమాజం స్వేచ్ఛ కోసం తన రక్తాన్ని చిందించింది. కానీ వారి సహకారాన్ని విస్మరించిన ఘనత కొన్ని కుటుంబాలకే దక్కుతుంది. ఈ వైఖరి కారణంగా, 2014 కి ముందు భగవాన్ బిర్సా ముండాను ఎవరూ గుర్తుంచుకోలేదు. స్వాతంత్ర్య ఉద్యమంలో గిరిజన సమాజాల సహకారాన్ని మనం మరచిపోలేం. గిరిజనల సంక్షేమానికి బీజేపీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. మౌలిక సదుపాయాలను కల్పిస్తోంది. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్ సీఎంలు సహా పలువురు కేంద్రమంత్రులు, గవర్నర్లు ఆదివాసీలే. ఇటీవల క్రికెట్ ప్రపంచ కప్ గెలిచిన మహిళా జట్టులో ఒక గిరిజన క్రీడాకారిణి ఉంది' అని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అంతకుముందు, ఆ తర్వాత దేశంలో నిర్మితమవుతున్న తొలి బుల్లెట్ రైల్వే కారిడార్ ప్రాజెక్టును ప్రధాని నరేంద్రమోదీ పరిశీలించారు. సూరత్‌లోని అంత్రోలి ప్రాంతం దగ్గర నిర్మాణంలో బుల్లెట్ రైల్వే ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించారు. 508కిలోమీటర్ల ఈ కారిడర్‌ను త్వరలో అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఇది అందుబాటులోకి వస్తే ముంబయి- అహ్మదాబాద్ మధ్య ప్రయాణాన్ని దాదాపు రెండు గంటల పాటు తగ్గించనుంది. అనంతరం ప్రధాని మోదీ నర్మదా జిల్లాలోని దేదియాపాడాలో పర్యటించారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బీర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. సగ్బరాలోని దేవ్‌మోగ్రా గ్రామంలో గిరిజనుల కుల దేవత పందోరి మాత ఆలయంలో మోదీ పూజలు నిర్వహించారు. అనంతరం రూ.9,700 కోట్ల వ్యయంతో కూడిన పలు మౌలిక సదుపాయాలు, అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేశారు.

## విజయం తలకెక్కి రెచ్చిపోతున్నారు

మొదటిపేజీ తరువాయి..

కేటీఆర్ కాంగ్రెస్ గూండాలకు వార్నింగ్ ఇచ్చారు. దాడికి గురయిన కార్యకర్త కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించారు. కాంగ్రెస్ చేస్తున్న రౌడీయిజాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ప్రకటించారు. గులాబీ కార్యకర్తపై జరిగిన దాడికి కాంగ్రెస్ బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త రాకేశ్‌పై కాంగ్రెస్ గూండాలు దాడి చేయడంతో శనివారం కార్యకర్తను పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌తో కలిసి మాజీ మంత్రి కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్



గూండాయిజంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యకర్తపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. దొంగ ఓట్లు, గూండా గిరి చేసి, డబ్బులు పంచి కాంగ్రెస్ గెలిచిందని కేటీఆర్ పునరుద్ఘాటించారు.తాను అహంకారం తగ్గించుకోవాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. 'ఎవరిదీ అహంకారమో ప్రజలు గమనిస్తున్నారు. విజయ గర్వంతో నిన్న ఊరేగింపు తీశారు. మేము ఎన్నో ఎన్నికలు గెలిచాము. పార్టీ గుర్తును గాడిదకి ఎక్కించి ఊరేగింపు చేశామా?' అని ప్రశ్నించారు. ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత మీడిసిపడితే.. గతంలో తాము ఎన్నో ఎన్నికలు గెలిచామని.. కానీ ఏనాడూ ఇలా వికృతంగా చేయలేదని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఓటమిపై మంగళవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని.. ఓటమిపై కారణాలు విశ్లేషిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ గుండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.తాను అహంకారం తగ్గించుకోవాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. 'ఎవరిదీ అహంకారమో ప్రజలు గమనిస్తున్నారు. విజయ గర్వంతో నిన్న ఊరేగింపు తీశారు. మేము ఎన్నో ఎన్నికలు గెలిచాము. పార్టీ గుర్తును గాడిదకి ఎక్కించి ఊరేగింపు చేశామా?' అని ప్రశ్నించారు. ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత మీడిసిపడితే.. గతంలో తాము ఎన్నో ఎన్నికలు గెలిచామని.. కానీ ఏనాడూ ఇలా వికృతంగా చేయలేదని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఓటమిపై మంగళవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని.. ఓటమిపై కారణాలు విశ్లేషిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ గుండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్


మొదటిపేజీ తరువాయి..

సైట్ వస్తోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్‌పై సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. తన పేరుతో నకిలీ ఫేస్ బుక్ ఖాతా సృష్టించారని, ఆపదలో ఉన్నానని డబ్బు పంపాలని మెసేజ్ లు పంపిస్తున్నారని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఇప్పటికే ఒక స్నేహితుడు రూ.20 వేలు పంపి మోసపోయారన్నారు. డబ్బు పంపాలన్న మెసేజ్‌లు ఎవరూ నమ్మవద్దని సూచించారు. అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు, వీడియో కాల్స్ బ్లాక్ చేయాలని కోరారు. ఆయా సైట్లు బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ మోసాలపై 1930 ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ సూచించారు. నా పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించారు. ఆపదలో ఉన్నానని, డబ్బు పంపాలని మెసేజ్‌లు పంపిస్తున్నారు. ఇప్పటికే ఒక స్నేహితుడు రూ.20 వేలు పంపి మోసపోయారు. డబ్బు పంపాలన్న మెసేజ్‌లు ఎవరూ నమ్మవద్దు. అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు, వీడియో కాల్స్ బ్లాక్ చేయాలి. ఆయా సైట్లు బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు.

## రాహుల్ గాంధీని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి బృందం

మొదటిపేజీ తరువాయి..

రాహుల్ గాంధీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నవీన్



యాదవ్‌కు రాహుల్ గాంధీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ , కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చకు వచ్చినట్లుగా తెలుస్తోంది.

## పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు

హైదరాబాద్,నవంబర్15(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో సుమారు రూ. 2.51 లక్షలు మేర లెక్కల్లో చూపని నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా, 289 రిజిస్ట్రేషన్ పత్రాలు ప్రజలకు చేరకుండా కార్యాలయాల్లోనే ఉండిపోయినట్లు గుర్తించారు. అధికారుల అనుమతి లేకుండానే 19 మంది ప్రైవేటు వ్యక్తులు, అలాగే 60 మంది డాక్యుమెంట్ రైటర్లు కార్యాలయాల్లో సంచరిస్తున్నట్లు గుర్తించారు.

## ఘనంగా గాంధారిలో శ్రీ కోదండరామ స్వామి విగ్రహాల ర్యాలీ

గాంధారి నవంబర్ 15(ప్రజాజ్యోతి)

గాంధారి మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ కోదండరామ రామచంద్రస్వామి ఆలయ నిర్మాణ పనులు పూర్తయిన సందర్భంగా శనివారం రోజు నిర్వహించిన విగ్రహాల ర్యాలీ జైశ్రీరామ్ నినాదాలతో గాంధారి వీధులు మారుమ్రోగించింది. ఈ ఆలయానికి 2019 సంవత్సరంలో





త్రిదండి శ్రీమన్నారాయణ చినజీయర్ స్వామి శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. అదే అనుబంధంతో, మండల కేంద్రం సహకారం మరియు శ్రీరామ భక్తుల ఆర్థిక తోడ్పాటుతో సుమారు ఐదు కోట్ల రూపాయల వ్యయంతో ఆలయ నిర్మాణం పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. విగ్రహాల ప్రతిష్టాపన తేదీని త్వరలో త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి ప్రకటించనున్నారని కమిటీ పేర్కొంది. ఆదేశాల మేరకు శనివారం రోజు విగ్రహాలను తిప్పారం తాండాకు తీసుకెళ్లి గ్రామంలో చేరవేయడం జరిగింది. ఈ ప్రక్రియలో మండల ప్రజలు మరియు తిప్పారం తాండా లాభానా లంబాడీలు అందించిన సహకారం మరువలేనిదిగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గాంధారి ఎస్ఐ ఆంజనేయులు, ఆలయ కమిటీ డైరెక్టర్ బాపురావు స్వామీజీ, తాన్ సింగ్, బిషన్ లాల్, గంగారాం, పెంటయ్యతో పాటు గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## పౌరులకు బలమైన ఈసీ అవసరం

మొదటిపేజీ తరువాయి..

నేపథ్యంలో.. తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎం.కె.స్టాలిన్ తన ప్రత్యేక విశ్లేషణను ట్విట్టర్ ద్వారా పంచుకున్నారు. ఈ ప్రకటనలో ఆయన విజయం సాధించిన నితీష్ కుమార్‌కు అభినందనలు తెలుపుతూనే.. ఎన్నికల్లో గెలిచేందుకు తీవ్రంగా కష్టపడిన తేజస్వీ యాదవ్‌పై ప్రశంసలు కురిపించారు. మరోవైపు భారత ఎన్నికల సంఘం పని తీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. దీంతో ఈ విషయం కాస్తా జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. "బీహార్ ఎన్నికల్లో నిర్ణయాత్మక విజయం సాధించిన సీనియర్ నాయకులు నితీష్ కుమార్ గారికి నా అభినందనలు. బీహార్ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని ఆకాంక్షిస్తున్నాను. అదే విధంగా అలసిపోకుండా ప్రచారం చేసిన యువ నాయకులు తేజస్వి యాదవ్‌ను కూడా అభినందిస్తున్నాను" అని స్టాలిన్ మొదట పేర్కొన్నారు. ఆ తర్వాత ఫలితాలు ఈసీఐ దుశ్చర్యలను కడిగిపారేయవని చెప్పారు. ఈసీఐ ప్రతిష్ట ప్రస్తుతం పాతాళానికి చేరిందని చెప్పారు. ఈ దేశ పౌరులు ఒక బలమైన, నిష్పక్షపాతమైన ఎన్నికల సంఘాన్ని కోరుకుంటున్నారని వివరించారు. ఓడిపోయిన వారిలో కూడా విశ్వాసాన్ని నింపే విధంగా ఎన్నికల నిర్వహణ ఉండాలని స్టాలిన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. బీహార్ ఎన్నికల ఫలితాల ద్వారా అందరూ నేర్చుకోవాల్సిన కొన్ని ముఖ్యమైన పాఠాలు ఉన్నాయని చెప్పిన సీఎం స్టాలిన్.. వాటిని విశ్లేషించారు. ఎన్నికల ఫలితాలు నాలుగు ప్రధాన అంశాలను ప్రతిబింబిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. అందులో ఒకటి సంక్షేమ పథకాల అమలని, రెండోది సామాజిక, సైద్ధాంతిక కూటములని తెలిపారు. ఇక మూడోది స్పష్టమైన రాజకీయ సందేశమని, నాలుగోది చివరి ఓటు పడే వరకు అంకిత భావంతో కూడిన నిర్వహణ ఉండాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ఫలితాల నుంచి నేర్చుకోవాల్సిన పాఠాలను ఇండియా కూటమి నాయకులు అర్థం చేసుకోగల సమర్థులు అని.. రాబోయే సవాళ్లను ఎదుర్కోవడానికి వ్యూహాత్మకంగా ప్రణాళికలు రూపొందించగలరని స్టాలిన్ విశ్వాసం వ్యక్తం చేశారు.ఒకవైపు విజేతను అభినందిస్తూనే.. మరోవైపు ఎన్నికల ప్రక్రియ యొక్క అత్యున్నత సంస్థ పని తీరుపై ఇంత తీవ్రంగా వ్యాఖ్యానించడం ద్వారా స్టాలిన్ దేశంలో ఎన్నికల సంస్కరణల ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ఈ వ్యాఖ్యలు రాబోయే ఎన్నికల్లో విపక్షాల ఉమ్మడి వ్యూహం, ఈసీఐ పారదర్శకతపై దృష్టి పెట్టే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## అనుమతి ఉన్న బెట్టింగ్ యాప్ అని ప్రచారం చేశాను

మొదటిపేజీ తరువాయి..

హాజరయ్యారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ చేసింది. ఇవాళ సీఐడీ సిట్ విచారణకు యాంకర్ విష్ణుప్రియ సైతం వచ్చారు. బెట్టింగ్ యాప్ ప్రచారానికి సంబంధించి విష్ణుప్రియను సిట్ అధికారులు ప్రశ్నించారు.బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం కేసులో రానాను దాదాపు గంటన్నర పాటు సీఐడీ అధికారులు పలు కోణాల్లో ప్రశ్నించినట్లు ప్రశ్నించారు. అనుమతి ఉన్న యాప్ అని తెలిశాకే ప్రచారం చేశానట్లు రానా అధికారులకు చెప్పినట్లు తెలిపారు. ఆ యాప్ గురించి తన న్యాయ బృందం విచారణ చేసిందని వెల్లడించారు. దీనిపై సీఐడీ అధికారులకు పూర్తిగా వివరించినట్లు పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రముఖ సినీతారలు, సెలబ్రిటీలు పెద్ద ఎత్తున ప్రచారం కల్పించడంతో పలువురు యువకులు వాటికి బానిసలై ప్రాణాలు పోగొట్టుకున్నారంటూ పలు పోలీస్‌స్టేషన్‌లలో కేసులు నమోదయ్యాయి. దీంతో వాటి విచారణకు తెలంగాణ సీఐడీ అదనపు డీజీపీ నేతృత్వంలో ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆయా కేసుల్లో విజయ్ దేవరకొండతో పాటు సినీ నటులు రానా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి, విష్ణుప్రియ, సిరి హనుమంత్ సహా మొత్తం 29 మంది నిందితులుగా ఉన్నారు. ఇప్పటికే పలువురు సెలబ్రెటీలను సిట్ అధికారులు విచారణ చేశారు. అందులో విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్‌ను సిట్ ప్రశ్నించిన సంగతి తెలిసిందే.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967

## తాజా మాజీ కడం మండల వైస్ ఎంపీపీ బిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్

### మండల పార్టీ అధ్యక్షులు జీవన్ రెడ్డి వెల్లడి

ఖానాపూర్ నవంబర్ 15 (ప్రజాజ్యోతి)
బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భుక్యా జాన్సన్ నాయక్ ఆదేశాల మేరకు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన తాజా మాజీ కడం మండల వైస్ ఎంపీపీ కట్ట శ్యాం సుందర్ ను శనివారం బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్టు బీఆర్ఎస్ పార్టీ కడం మండల అధ్యక్షులు నల్ల జీవన్ రెడ్డి, పత్రిక ప్రకటనలో తెలిపారు బీఆర్ఎస్ పార్టీ తో కట్ట శ్యాం సుందర్ కు ఎటువంటి సంబంధం లేదని ప్రకటనలో అన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

బోథ్, నవంబర్ 15 (ప్రజా జ్యోతి)
బోథ్ మండలం కౌట బి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం బాల్య వివాహ ముక్త్ భారత్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైల్డ్ హెల్ప్ లైన్ డిస్టిక్ కోఆర్డినేటర్ సతీష్ మాట్లాడుతూ పిల్లలకు బాల్య వివాహాల వలన కలిగే అన్ని రకాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించి ఒకవేళ మన చుట్టుపక్కల బాల్య వివాహాలు జరిగితే వాటి గురించి సమాచారం చైల్డ్







హెల్ప్ లైన్ 1098 కి అందించాలని చెప్పడం జరిగింది అదేవిధంగా బాలలందరూ వారికి రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులు వినియోగించుకుంటూ హక్కులకు ఎటువంటి భంగం కలిగిన వెంటనే నెంబర్ కి కాల్ చేసి సమస్యను చెప్పాలని సూచించారు. అనంతరం డిహెచ్ఈడబ్ల్యూ జిల్లా ఆర్థిక నిపుణుడు నిఖిలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలందరూ క్రమశిక్షణతో మెలిగి వారి జీవితంలో అభివృద్ధి చెంది తద్వారా సమాజానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బిర్సా ముండా జయంతి వేడుకలు

### నివాళులర్పించిన బీజేపీ నాయకులు

నిర్మల్, నవంబర్ 15 (ప్రజాజ్యోతి)
నిర్మల్ కేంద్రంలో ఈరోజు గిరిజన నాయకులు, స్వాతంత్ర్య సమరయోధులు బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీజేపీ నాయకులు వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ



నాయకులు మాట్లాడుతూ గిరిజనుల హక్కుల కోసం, బ్రిటిషర్లను ఎదిరించిన గొప్ప మహనీయుడు బిర్సా ముండా అని కొనియాడారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎందరో నిజమైన స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను బయటికి రాకుండా చేసిందని అన్నారు. నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతి చరిత్రకారునికి, స్వాతంత్ర్య సమర యోధులకు గుర్తు చేసుకుని ఘనంగా నివాళులర్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మెడిసిమ్మ రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శిలు కరిపే విలాస్, చిన్నా రెడ్డి,జిల్లా కార్యదర్శి, పుస్పూర్ నర్సారెడ్డి, పట్టణాధ్యక్షులు ఆకుల కార్తీక్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఒడిసెల అర్జున్,పట్టణ ప్రధాన కార్యదర్శి కొండాజి,శ్రావణ్, కార్యదర్శి గంజి రాజు, ఉపాధ్యక్షుడు, జాప,ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు

## రైతులకు న్యాయం జరిగే వర కూ పోరాటం

### 21 న జాతీయ రహదారి దిగ్బంధం

### మాజీ మంత్రి జోగురామన్న

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 15, (ప్రజా జ్యోతి)
అన్నదాతలకు అండగా వారికి న్యాయం జరిగేంత వరకు పో రాటాలు చేపట్టనున్నట్లు మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జోగురామన్న అ న్నారు. ఇందులో భాగంగానే ఈనెల 21 న భోరజ్ వద్ద ఉన్న రిలయన్స్ పెట్రోల్ పంప్ వద్ద జాతీయ రహదారి దిగ్బంధం చేసి రైతులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించనున్నా మని తెలిపారు. ఈ నేపథ్యం లో శనివారం స్థానిక పార్టీ కా ర్యాలయంలో అఖిల పక్ష రాజ కీయ పార్టీలు, రైతు సంఘం నే తలతో కలిసి హలో రైతన్న చ లో భోరజ్ ధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. రైతుల సంక్షే మంపై ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నాయని మాజీ మంత్రి



జోగురామన్న అన్నారు. ఎటువంటి తేమ శాతం నిబం ధనలు లేకుండా మద్దతు ధర తో కొనుగోలు చేయాలనీ, కపా స్ కిసాన్ యాప్ ను రద్దు చే యాలన్నారు. ఎకరానికి ఏడూ క్వింటల్ల పరిమితి కాకుండా పా త పద్ధతిలో పదమూడు క్విం టాల్లు కొనుగోలు చేయాలన్నా రు. సోయా బీన్ కొనుగోళ్ళలో ఫింగర్ ప్రింట్ విధానాన్ని రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారమే లక్ష్యం గా చేపట్టనున్న ధర్నాకు రైతు లు పెద్ద సంఖ్యలో హాజరై విజ యవంతం చేయాలనీ పిలుపు నిచ్చారు. పట్టణ అధ్యక్షులు అజేయ్,నారాయణ, యాసం నర్సింగ్,బండి దత్తాత్రి, కొండ రమేష్, సిర్రా దేవేందర్, లోకారి పోశెట్టి, చిలుక దేవిధస్, యూనిస్ అక్బానీ, గంద్రత్ రమేష్, అప్కామ్ గంగయ్యా, సాజిద్ ఉద్దీన్, దాసరి రమేష్, తదిత రులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధి లక్ష్యంగా ముం దుకు

### ఎమ్మెల్యే పవార్ రామారావ్ ప టేల్



బైంసా, నవంబర్ 15, (ప్రజా జ్యోతి)
విద్యాభివృద్దే లక్ష్యంగా ముం దుకు సాగనున్నట్లు ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ వెల్లడించారు. బైంసా మండలంలోని వానల పాడ్ గ్రామంలో జడ్పీ హైస్కూల్లో ఉ పాధి



హామీ నిధులు 12 లక్షల రూపాయలతో ప్రహరీ గోడ ని ర్మాణానికి భూమి పూజ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడా రు. గ్రామాల్లో ప్రభుత్వ పాఠశా లల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు గ్రామస్తులు సహ కరించాలన్నారు. పాఠశాలల అదనపు గదుల నిర్మాణానికి తాను నిధులు ఇవ్వడానికి సి ద్ధమేనని, సంఖ్యను పెంచాల్సి న బాధ్యత గ్రామస్తులపై ఉంద న్నారు. విద్యతోనే సర్వతోము ఖాభివృద్ధి సాధించగలుగుతా మని, మరింత మెరుగైన విద్య ను అందించేందుకు ఉపాధ్యా యులు కృషి చేయాలని సూ చించారు. తాను ఒక రైతు బి డ్డ నేనని, ఈ స్థాయికి రావడా నికి విద్యనేనని, తల్లిదండ్రుల ను, గురువులను ఎప్పటికీ మ ర్చిపోవద్దని అన్నారు. ఈ సంద ర్భంగా వానల్ పాడ్ గ్రామస్తు లు పలు సమస్యలను విన్న వించగా, దశలవారీగా సమస్య ల పరిష్కారానికి కృషి చేస్తాన ని చెప్పారు. కార్యక్రమంలోమా ర్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరా వ్ పటేల్, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో నీరజ్, ఎం పీఓ జాదవ్ ప్రదీప్, సీనియర్ నాయకులు సోలంకి భీమ్రావు, గౌర శ్రీనివాస్, గణేష్ పటేల్, బైంసా మండల బిజెపి అధ్య క్షురాలు సిరం సుష్మా రెడ్డి, స్థా నిక నాయకులు చందర్ పటే ల్, సాయ రెడ్డి, సీనియర్ అ డ్వకేట్ గంగాధర్, మాజీ సర్పం చులు రాము, ముత్యం రెడ్డి, ఆయా గ్రామాల బిజెపి నాయ కులు, మాజీ ప్రజా ప్రతినిధు లు, పాఠశాల ఉపాధ్యాయు లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏపీ ఇంధన రంగంలో కొత్త శకం

- ఇంధన రంగానికి సైబర్ కవచం
- విద్యుత్ వ్యవస్థల రక్షణకు ముందుకు
- సెంటర్ ఫర్ ఎనర్జీ సైబర్ రెజిలియన్స్ సెంటర్ ఏర్పాటు
- వరల్డ్ ఎకనమిక్ ఫోరంతో ఏపీ కీలక ఒప్పందం

విశాఖపట్టణం,నవంబర్15:
ఇంధన భద్రత, సైబర్ రక్షణ రంగాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చారిత్రాత్మక ముందడుగు వేసిం. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యుత్ వ్యవస్థలను పటిష్ఠం చేయడంతో పాటు, వాటికి సైబర్ దాడుల నుంచి రక్షణ కల్పించడమే లక్ష్యంగా 'సెంటర్ ఫర్ ఎనర్జీ సైబర్ రెజిలియన్స్ సెంటర్' (%జజుజ=జ%) ఏర్పాటుకు శ్రీకారం చుట్టిం. విశాఖపట్నంలో శనివారం జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో భాగంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం, వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ (డబ్ల్యూఈఎఫ్) మధ్య ఈ కీలక ఒప్పందం కురిం. ఈ కేంద్రం ఏర్పాటు ద్వారా ఇంధన రంగంలో సాంకేతికతను అందిపుచ్చుకుంటూనే, సైబర్ భద్రతా ప్రమాణాలను పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుం. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, ఇంధన రంగంలో సాంకేతికత వినియోగం ఎంత ముఖ్యమో, సైబర్ రక్షణ కూడా అంతే కీలకమని ఉద్ఘాటించారు. "ప్రపంచమంతా ఇప్పుడు గ్రీన్ ఎనర్జీ వైపు చూస్తోం. ఆంధ్రప్రదేశ్‌లో 160 గిగావాట్ల హరిత విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని మేం లక్ష్యంగా పెట్టుకున్నాం. అయితే, విద్యుత్‌ను ఉత్పత్తి చేయడమే కాదు, దానిని ప్రజలకు అతి తక్కువ వ్యయంతో, సురక్షితంగా అంచడం కూడా ప్రభుత్వ బాధ్యత. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక టెక్నాలజీలను ఉ పయోగించి విద్యుత్ పంపిణీ, సరఫరా నష్టాలను గణనీయంగా తగ్గించాలి. అప్పుడే ఈ రంగంలో సుస్థిరత సాధ్యమవుతుం" అని ఆయన వివరించారు. వ్యవసాయం నుంచి పరిశ్రమల వరకు ప్రతి రంగానికి విద్యుత్ అత్యవసరమని, పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా వికేంద్రీకృత ఉత్పత్తి విధానాలపై దృష్టి సారించామని చంద్రబాబు తెలిపారు. "ఎక్కడికక్కడే విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకునేలా ప్రణాళికలు రచిస్తున్నాం. తద్వారా ట్రాన్స్‌మిషన్




నష్టాలను తగ్గించి, ప్రజలకు మరింత ప్రయోజనం చేకూర్చవచ్చు. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన కింద రాష్ట్రంలో సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టులను వేగవంతం చేశాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చి వినియోగాన్ని పెంచిన అనుభవం మాకుం. ఇప్పుడు అదే స్ఫూర్తితో, భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా ఇంధన వ్యవస్థలను తీర్చిదిద్దుతున్నాం" అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు డబ్ల్యూఈఎఫ్ ముందుకు రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతతో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళుతోందన్నారు. "విశాఖకు 6 గిగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్‌ను తీసుకురావాలన్న మా కల సాకారమైం. అయితే, ఇలాంటి డేటా సెంటర్లకు నిరంతరాయంగా, తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యుత్ అంచడం ఒక పెద్ద సవాలు. అధిక ధరలకు విద్యుత్‌ను అంస్తే పెట్టుబడులపై ప్రభావం పడుతుం. అందుకే సీఎం చంద్రబాబు ఆధునిక టెక్నాలజీతో తక్కువ వ్యయంతో విద్యుత్ ఉ త్పత్తిపై దృష్టి సారించారు. ఈ రోజు ఏర్పాటు చేస్తున్న సైబర్ రెజిలియన్స్ సెంటర్, మన విద్యుత్ వ్యవస్థలకు ఒక రక్షణ కవచంలా పనిచేస్తుం" అని లోకేశ్ పేర్కొన్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ, "రాష్ట్రంలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉ త్పత్తి లక్ష్యంతో భారీగా పెట్టుబడులు వస్తున్నాయి. ఈ తరుణంలో మన విద్యుత్ గ్రిడ్లు, వ్యవస్థల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఉం. అందుకే ఈ సైబర్ రెజిలియన్స్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం" అని తెలిపారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం మేనేజింగ్ డైరెక్టర్ జెరెమీ జుర్గెన్స్ మాట్లాడుతూ, ఏపీ ప్రభుత్వ ముందుచూపును ప్రశంసించారు. "ఏఐ వంటి సాంకేతిక విప్లవం చోటుచేసుకుంటున్న ఈ సమయంలో ఇంధన వ్యవస్థల భద్రత అనేది అత్యంత కీలకమైన అంశం. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చొరవ తీసుకోవడం అభినందనీయం. భారత్‌లో ఇంధన రంగంలో వేగంగా నిర్ణయాలు జరుగుతున్నాయి. సామాజికంగా, ఆర్థికంగా స్వావలంబన సాధించాలంటే ఇలాంటి భద్రతా కేంద్రాలు ఎంతో అవసరం" అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# '5 బియన్ డాలర్లు చ్లెంచాల్సిందే

### లేకుంటే పరువు నష్టం దావా వేస్తా'

### బీబీసీకి డొనాల్డ్ ట్రంప్ అల్టిమేటం

న్యూఢిల్లీ, నవంబర్15 : ప్రముఖ అంతర్జాతీయ వార్తా ప్రసార సంస్థ బీబీసీ తనకు క్షమాపణలు చెప్పినా ఆ సంస్థపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధమైనట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. బీబీసీపై యన్ నుంచి 5 బిలియన్ల డాలర్ల వరకు పరువు నష్టం దావా వేయనున్నట్లు ట్రంప్ వెల్లడించారు. వచ్చే వారం కేసు వేయనున్నట్లు చెప్పారు. డొనాల్డ్ ట్రంప్ ఎయిర్ ఫోర్స్ వన్‌లో మాట్లాడుతూ, బీబీసీ ఇప్పటికే తనకు క్షమాపణ చెప్పింది కానీ పరిహారం చ్లెంచడానికి నిరాకరించిందన్నారు. అందుకే వచ్చే వారం పరువు నష్టం దావా వేయాలని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.మేము బీబీసీ మీద దావా వేస్తాం. మేము వారిపై 1–5 బియన్ డాలర్ల మేర దావా వేస్తాం. బహుశా వచ్చే వారం ఎప్పుడైనా ఈ దావా వేస్తాం. మనం అలానే చేయా. ఎందుకంటే వారు మోసం చేశారు. నా నోటి నుంచి వచ్చిన పదాలను మార్చారు. తప్పుడు అర్థం వచ్చేలా దాన్ని ప్లష్ చేశారు. చివరకు అది ఎడిటింగ్ లోపం చెప్పి క్షమాపణలు అడిగారు. కానీ నాకు జరిగిన నష్టానికి పరిహారం చెల్లించడానికి నిరాకరించారు. అందుకే వారిపై దావా వేయాలని ఆలోచిస్తున్నా. ఈ విషయంపై త్వరలోనే బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌తో మాట్లాడుతానని అన్నారు. బీబీసీ తప్పుగా ఎడిట్ చేసిన క్లిప్‌ను ఉపసంహరించుకుని, క్షమాపణ చెప్పి, పరిహారం చెల్లించాలని, లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, గతంలోనే ట్రంప్ న్యాయవాదులు హెచ్చరించారు. ఇందుకోసం శుక్రవారం రాత్రి 10 గంటల వరకు గడువు ఇచ్చారు.ట్రంప్ 2021 జనవరి 6న ఓ ప్రసంగం చేశారు. అందులో అమెరికాలోని క్యాపిటల్ హిల్‌పై దాడి సందర్భంగా తన మద్దతుదారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ 'ఫైట్ లైక్ హెల్' అని చెప్పారు. కానీ బీబీసీ ఆ మాటలను తప్పు అర్థం వచ్చేలా మార్చిం. డొనాల్డ్ ట్రంప్ హింసాత్మక చర్యలకు ప్రత్యక్షంగా పిలుపునిచ్చారు అనే తప్పుడు అభిప్రాయం కలిగేలా చేసిం. దీనితో వివాదం చెలరేగిం.చివరకు బీబీసీ తన తప్పును ఒప్పుకుం. ఆ తప్పుడు ఎపిసోడ్‌ను ఉపసంహరించుకున్నట్లు బీబీసీ తెలిపిం. ఆ తరువాత బీబీసీ డైరెక్టర్ జనరల్ టిమ్ డేవి, న్యూస్ చీఫ్ డెబోరా టర్నెస్ రాజీనామాలు చేయాల్సి వచ్చిం. చివరికి బీబీసీ ఛైర్మన్ సమీర్ షా క్షమాపణలు చెబుతూ వైట్‌హౌస్‌కు వ్యక్తిగతంగా లేఖ పంపారు. బీబీసీ న్యాయవాదులు ట్రంప్ న్యాయబృందాన్ని కూడా సంప్రదించారు. అయితే తప్పు చేసినందుకు క్షమాపణలు చెప్పిన బీబీసీ, పరువు నష్టం దావాకు ఆస్కారం లేదని తేల్చిచెప్పిం. దీనితో ట్రంప్‌నకు చిర్రెత్తుకు వచ్చిం. 'బీబీసీ ప్రజలను మోసం చేసిందంటూ' ధ్వజమెత్తారు. పరువు నష్టం దావా వేయకపోతే, ఇతరుల విషయంలోనూ వార్తా సంస్థలు ఇలానే ప్రవర్తించే ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు.ట్రంప్ దావా వేస్తామని చెప్పినప్పటికీ కొన్ని చట్టపరమైన అడ్డంకులు ఉ న్నాయని నిపుణులు చెబుతున్నారు. యూకేలో పరువు నష్టం కేసు దాఖలు చేయడానికి ఇప్పటికే గడువు ముగిసిం. ఎందుకంటే సదరు డాక్యుమెంటరీ ప్రసారం అయ్యి ఒక ఏడా గడిచిపోయిం. పైగా యూకేలో పెద్ద మొత్తంలో (1–5 బిలియన్ డాలర్లు) పరిహారం అంచడం చాలా అరుదు. పైగా బీబీసీ ప్రసారం చేసిన డాక్యుమెంటరీ వల్ల తన పరువుకు నష్టం కలిగిందని నిర్ధరించడం చాలా కష్టం అని నిపుణులు చెబుతున్నారు.

## వైభవంగా అఖండ దీప శోభాయాత్ర

బోథ్, నవంబర్ 15 (ప్రజా జ్యోతి)
బోథ్ మండల కేంద్రంలోని స్థానిక శివ భక్త మార్కండే ఆలయంలో కార్తీక మాసం పురస్కరించుకొని భక్తులు శనివారం అఖండ దీప శోభాయాత్ర ను నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు తెలుపుతూ అఖండ





దీపం వెలిగించి నేటికి 41 రోజులు కాబోతున్నట్లుగా తెలిపారు.దీంతో అఖండ దీపాన్ని మంగళ హారతులు సన్నాయి మేళ తాళాలతో బోథ్ లోని పురవీధుల గుండా పల్లకి శోభాయాత్ర నిర్వహించారు. ఈ క్రమంలోనే బోథ్ కి చెందిన సేరే లక్ష్మి గొప్ప సంకల్పం తో ఈ అఖండ దీపం వెలిగించి భజన బృంద సభ్యులు ఆలయం కి వచ్చే నిత్య భక్తులు తో నిత్య అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం లో శివ భక్త మార్కండేయ ఆలయ కమిటి సభ్యులు,నిత్య భజన బృందం,భక్తులు పాల్గొన్నారు

## జెరెమీ జుర్గెన్స్‌తో మంత్రి లోకేశ్ భేటీ

విశాఖప ట్టణం,నవంబర్15:
ంధ్ర ప్ర దేశ్‌ను గ్రీన్ ఎనర్జీ, సైబర్‌సెక్యూరిటీ రంగాల్లో గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతున్నామని, ఈ లక్ష్య సాధనలో ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనమిక్ ఫోరం – డబ్ల్యూఈఎఫ్) సహకారం అంచాలని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ కోరారు. విశాఖపట్నంలో వరల్డ్ ఎకనమిక్ ఫోరం సెంటర్ ఫర్ ఫ్రాంటియర్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ జెరెమీ జుర్గెన్స్‌తో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాలను, భవిష్యత్ ప్రణాళికలను ఆయన వివరించారు. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "2070 నాటికి కర్బన ఉద్గార రహిత దేశంగా మారాలన్న భారత ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ చిత్తశుద్ధితో పనిచేస్తోం. 2040 నాటికి దేశంలో విద్యుత్ అవసరాలు రెట్టింపు కానున్న నేపథ్యంలో, పునరుత్పాదక ఇంధన వనరులపై ఆధారపడటం అత్యవసరం. మేము మార్పు కోసం వేచి చూడటం లేదు, మార్పును ముందుండి నడిపిస్తున్నాం. రాష్ట్రాన్ని ప్రపంచ గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మార్చాలన్నదే మా సంకల్పం" అని స్పష్టం చేశారు. ఈ క్రమంలో పునరుత్పాదక ఇంధన రంగంలో 115 బియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, దేశ గ్రీన్ హైడ్రోజన్ లక్ష్యంలో 30 శాతం వాటాను ఏపీ నుంచే అంచాలని ధ్యేయంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇవి కేవలం గణాంకాలు కావని, రాష్ట్ర విద్యుత్ భద్రతకు, ఆర్థిక ప్రగతికి, పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ఆయన వివరించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్‌సెక్యూరిటీ జాతీయ భద్రతలో కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి లోకేశ్ అన్నారు. "అక్టోబర్ 2023 నుంచి సెప్టెంబర్ 2024 మధ్య కాలంలోనే భారతదేశంలో 369 మిలియన్లకు పైగా సైబర్ దాడులు నమోదయ్యాయి. 2033 నాటికి ప్రపంచవ్యాప్తంగా సైబర్ దాడుల వల్ల కలిగే నష్టం 1 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా. ఇ అత్యంత ఆందోళనకరమైన విషయం. ఈ దాడులు కీలక మౌక సదుపాయాలకు, ఆర్థిక వ్యవస్థకు పెను ముప్పుగా మారతాయి" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ వేగంగా ఐటీ హబ్‌గా అభివృద్ధి చెందుతున్న తరుణంలో పరిశ్రమలు, రవాణా, విద్యుత్ వంటి కీలక రంగాలకు పటిష్టమైన సైబర్ భద్రత కల్పించడం అత్యంత ప్రాధాన్యతాంశమని లోకేశ్ పేర్కొన్నారు. "ఈ సవాలును అధిగమించడానికి మాకు ఒక గొప్ప అవకాశం ఉం. రాష్ట్రంలోని విద్యార్థుల్లో 70 శాతం మం



సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్ (%ూజువీ%) కోర్సుల్లోనే ఉన్నారు. ఈ మానవ వనరులను సద్వినియోగం చేసుకొని, స్వదేశీ సైబర్‌సెక్యూరిటీ నిపుణులను తయారుచేస్తాం. తద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న 40 లక్షల సైబర్ నిపుణుల కొరతను తీర్చడంలో మా వంతు పాత్ర పోషిస్తాం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. చమురు, విద్యుత్, సప్లయ్ చెయిన్ వంటి కీలక రంగాల్లో సైబర్‌సెక్యూరిటీ మూల్యాంకన నమూనాలను అమలు చేయడంలో సహకరించాలని, ముఖ్యంగా డబ్ల్యూఈఎఫ్ అభివృద్ధి చేసిన 'స్ట్రాటజిక్ సైబర్‌సెక్యూరిటీ టాలెంట్ ఫ్రేమ్‌వర్క్'ను ప్రయోగాత్మకంగా అమలు చేసి, నిపుణులైన మానవ వనరులను ప్రోత్సహించాలని కోరారు. సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవిల్యూషన్ ఏర్పాటులో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషిస్తోందని, దీని విజయానికి భాగస్వాముల సహకారం అత్యంత కీలకమని లోకేశ్ అన్నారు. ఈ ప్రయాణంలో కేవలం ఆర్థికంగానే కాకుండా, మేధోపరంగా, కార్యనిర్వహణ పరంగా కూడా సంస్థాపక భాగస్వాములుగా చేరాలని జెరెమీని ఆహ్వానించారు. మంత్రి లోకేశ్ విజ్ఞప్తిపై జెరెమీ జుర్గెన్స్ సానుకూలంగా స్పందించారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో క్లీన్ ఎనర్జీ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు తమ 'మొబిలైజింగ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫర్ క్లిన్ ఎనర్జి ఇన్ ఇమర్జింగ్ ఎకానమీస్ ' కార్యక్రమం ద్వారా తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, 'ఎనర్జీ లెర్నింగ్ ప్రోగ్రాం' ద్వారా యువతలో నైపుణ్యాలను పెంచుతామని తెలిపారు. సైబర్‌సెక్యూరిటీపై తమ సెంటర్ ప్రత్యేకంగా దృష్టి సారిస్తుందని, ఏపీ ప్రభుత్వానికి అవసరమైన సహకారం అందిస్తామని ఆయన భరోసా ఇచ్చారు.